
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:180 హైదరాబాద్, శుక్రవారం, 17 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## దిల్లీ ఎన్నికలు.. కీలక హామీల పోస్టర్లు విడుదల చేసిన రేవంత్‌రెడ్డి

దిల్లీ: దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ( నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలకు సంబంధించి పోస్టర్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. దిల్లీలో 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను తాము నెరవేర్చుతున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు.

“తెలంగాణలో మేము ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నాం. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. విజయవంతంగా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో 55 వేల ఉద్యోగాలు కల్పించాం. తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. దిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వాలి” అని రేవంత్‌రెడ్డి కోరారు.

కాంగ్రెస్ ఎన్నికల హామీలు..

రూ.500లకే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్

300 యూనిట్ల ఉచిత కరెంట్

ఉచిత రేషన్ కిట్లు

యువ ఉడాన్ యోజన: ఏడాదిపాటు నిరుద్యోగ యువతకు



ప్రతి నెలా రూ.8,500

ప్యారీ దీదీ యోజన: మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం

జీవన్ రక్ష యోజన: రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా

70 శాసనసభ స్థానాలు ఉన్న దిల్లీ కి ఒకేవిడతలో ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టులు మృతి



రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని దట్టమైన అడవుల్లో మరోసారి తుపాకులు గర్జించాయి. బుల్లెట్ల వర్షం కురిసింది. బీజాపూర్ జిల్లాలోని ఊసూరు పోలీసు స్టేషన్ పరిధిలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. పామేడు %-% మద్దేడు అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మావోయిస్టుల మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఈ ఎదురుకాల్పుల్లో భద్రతా బలగాలకు ఎలాంటి గాయాలు కాలేదని సమాచారం. ఈ ఎదురుకాల్పులకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



## పార్టీ మారిన 10మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు భారాస

హైదరాబాద్: కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది.

హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని, కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. గతంలో కేశం మేఘచంద్ర కేసులో ఇచ్చిన తీర్పు అమలు చేయాలని భారాస కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ 3నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును భారాస ప్రస్తావించింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

## ఫార్ములా ఈ కార్ రేసు.. ముగిసిన కేటీఆర్ ఈడీ విచారణ

హైదరాబాద్ : ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ విచారణ ముగిసింది. ఉదయం 10.40 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు కేటీఆర్‌ను విచారించారు. దాదాపు 7 గంటల పాటు కేటీఆర్‌ను పలు అంశాలపై విచారించారు ఈడీ అధికారులు. ఇక కేటీఆర్ ఈడీ విచారణ నేపథ్యంలో బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్దకు బీఆర్ఎస్ నేతలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేసి.. వివిధ పోలీసు స్టేషన్‌లకు తరలించారు. దీంతో పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇవాళ ఉదయం ఈడీ విచారణకు హాజరయ్యే ముందు.. కేటీఆర్ ట్వీట్ చేశారు. ఫార్ములా-ఈ కార్ రేస్‌ను తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచపటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ‘ఫార్ములా రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ-మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా నేను భావిస్తాను. ఫార్ములా-ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపింది. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే




అమితమైన ప్రేమ ఉండాలి. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం పంపిన రూ.46 కోట్లు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగింది. కేవలం బ్యాంకు లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉంది. ఒక్క రూపాయి కూడా వృధా కాలేదు. ప్రతి నయా పైసాకూ లెక్క ఉంది. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉంది?. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లింది. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు కేసుల విచారణ పేరుతో ఈ అంశాన్ని లాగుతున్నది. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుంది. ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయి. అప్పటిదాకా న్యాయం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.’ అని కేటీఆర్ అన్నారు.

## శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్ నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ: భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం దక్కినట్లు మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.



ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌళిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం..

### యాదాద్రి జిల్లా వాసులు నలుగురు మృతి

మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం.. అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడడంతో, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొండగడప గ్రామానికి చెందిన వారు. షిరిడి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇక నలుగురు మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసుల విచారణలో తేలింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## భాగవత్ దేశ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు: మమతా బెనర్జీ

కోల్‌కతా: అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. ఇది దేశ చరిత్రను వక్రీకరించడానికి ఆర్ఎస్ఎస్ పన్నుతున్న పథకమని విమర్శించారు.

“భాగవత్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. అవి భారతదేశ చరిత్రకు వ్యతిరేకమైనవి. ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక, అసంబద్ధమైన వ్యాఖ్యలతో దేశ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. దేశాన్ని మతం ఆధారంగా విభజించాలని చూస్తే వేము ఊరుకోము. దేశం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం” అని మమతా బెనర్జీ అన్నారు.

ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ మాట్లాడుతూ భాగవత్ తన వ్యాఖ్యల ద్వారా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి.. అసంఖ్యాక త్యాగాలు చేసిన వారిని అవమానించారని దుయ్యబట్టారు. ఆయన ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భాజపా తప్పుగా వక్రీకరించి ప్రచారం చేస్తోందని విమర్శించారు.



దేశానికి నిజమైన స్వాతంత్ర్యం రామమందిర ప్రతిష్ఠాపన రోజునే వచ్చిందని ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు.

## కనీసం నోటీసు కూడా ఇవ్వలేదు.. సుప్రీంను ఆశ్రయించిన బీఆర్ఎస్..

ఢిల్లీ: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ లకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ %బూూ% దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలు పూర్తి అయినా.. ఇప్పటికీ స్పీకర్ ఎలాంటి చర్యలకు ఉపక్రమించ లేదని సర్వోన్నత నాయ్యస్థానం దృష్టికి తీసుకెళ్లింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని బీఆర్ఎస్ కోరింది. ఎమ్మెల్యేలపై ఆయా పార్టీలు ఇచ్చే పిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం ప్రకటించాలని కేశం మేఘా చంద్ర కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని బీఆర్ఎస్ తెలిపింది.

భారతశక్తి
VOICE OF INDIAN

# ఆధ్యాత్మిక వేడుకలో రికార్డులు

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా సంరంభం మొదలైంది. జనవరి 13న పౌర్ణమినాడు మొదలైన కుంభమేళా ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగుస్తుంది. 45 రోజుల పాటు మినీ భారతాన్ని తలపించే విధంగా సాగే ఈ మహా కుంభమేళా కోసం పవిత్ర త్రివేణీ సంగమమైన ప్రయాగ్‌రాజ్ భక్త జన సందోహంతో కిటకిటలాడనుంది. దాదాపు 40 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి తరిస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. దేశ జనాభాలో ప్రతి నలుగురిలో ఒకరు వస్తారన్న మాట. వీరే కాకుండా విదేశాలలోని ప్రవాస భారతీయులు, విదేశీయులు కూడా పెద్దసంఖ్యలో ఇప్పటికే ప్రయాగ్ రాజ్‌కు చేరుకున్నారు. ఈ మహా ఉత్సవం కోసం ఏడాది ముందునుంచే ఏర్పాట్లు మొదలయ్యాయి. రూ.12,700 కోట్ల బడ్జెట్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఏర్పాట్లు చేశాయి. పవిత్ర స్నానాలు ఆచరించడం కోసం వచ్చే లక్షలాది భక్తుల కోసం త్రివేణీ సంగమం వద్ద ఓ తాత్కాలిక మహా నగరమే ఏర్పాటయిందని చెప్పవచ్చు.దాదాపు పదివేల ఎకరాల్లో లక్షన్నర రెస్ట్ రూమ్‌లు, వేలాది వాష్‌రూమ్‌లు, అంబులెన్స్‌లు, వందలాది పడకలతో తాత్కాలిక ఆస్పత్రులు ఏర్పాటు చేశారు. లక్షల సంఖ్యలో ప్రత్యేక బస్సులు, వేలాది ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. ఒక్క రైళ్ల ద్వారానే దాదాపు రెండు కోట్ల మంది వస్తారని రైల్వే శాఖ అంచనా. ఇక ప్రైవేటు వాహనాల్లో వచ్చే వారి కోసం 5 లక్షల కార్ల పార్కింగ్‌కు సౌకర్యాలు కల్పించారు.కాలుష్య నివారణ కోసం పెద్ద సంఖ్యలో విద్యుత్ వాహనాల వినియోగం, అతిపెద్ద నదీ శుద్ధి కార్యక్రమం, వేల సంఖ్యలో పారిశుద్ధి కార్మికులు.. ఇలా ఎన్నెన్నో సదుపాయాలను కల్పించారు. మిగతా కుంభమేళాలకు భిన్నంగా 144 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ మహా కుంభమేళాకు ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఆధ్యాత్మికతతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మిళితం చేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం విశేషం.వేల సంఖ్యలో సీసీ కెమెరాలు, నీటి అడుగునుంచే పర్యవేక్షించే నిఘా కెమెరాలు, పడవలపైనుంచి నిఘా లాంటి ఎన్నెన్నో ఆధునిక సాంకేతికతో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర పోలీసులతో పాటుగా వేల సంఖ్యలో పారా మిలిటరీ బలగాల సేవలను ఉపయోగించుకోనున్నారు. అందుబాటులో ఉన్న అన్ని సేవలను ఉపయోగించుకోవడం ద్వారా భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి.కుంభమేళాకు ప్రత్యేక ఆకర్షణ లక్షల సంఖ్యలో తరలివచ్చే సాధువులేనని చెప్పవచ్చు. హిమాలయాల్లో ఉండే నాగసాధువులతో పాటు వివిధ అఖారాలనుంచి లక్షల సంఖ్యలో సాధువులు ఈ మహా కుంభమేళాకు తరలి రానున్నారు. నాగసాధువులను దర్శించుకొని వారి ఆశీర్వాదాలు తీసుకోవడానికి భక్తులు ఎగబడతారు. మరోవైపు ఇన్ని కోట్లమంది భక్తులకు ఆహార, వసతుల కోసం వివిధ మఠాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా తమ శక్తివంచన లేకుండా ఏర్పాట్లు చేశాయి.అవసరమైన సమాచారాన్ని అందించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటుగా వందల సంఖ్యలో సమాచార కేంద్రాలు సిద్ధం చేసింది. రోజుకు కోటిమంది భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూడడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవాల ప్రారంభం సందర్భంగా యూపీ సీఎం యోగిఆదిత్యనాథ్ చెప్పడం గమనార్హం. ఇక తొలి రోజే కోటికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు చెప్తున్నారు.మకర సంక్రాంతినాడు తొలి రాజస్నానం మొదలు కాగా , మహా శివరాత్రినాటి రాజస్నానంతో మేళా ముగుస్తుంది. మహా కుంభం మొదటి రెండు రోజుల్లో 5.15 కోట్లమంది స్నానాలు చేయడం కూడా ఒక రికార్డేనట.తొలిరోజు మహాకుంభంలో 1.65 కోట్ల మంది స్నానాలు చేయగా,మకర సంక్రాంతి రోజున 3.50 కోట్ల మంది స్నానాలు చేశారట.హింస జరగలేదు... కులం, మతం, పౌరసత్వం గురించి ఎవరినీ అడగలేదు...ఎవరినీ కించపరచలేదు.. మరే ఇతర మతాన్ని కూడా చిన్నచూపు చూడలేదు.ప్రపంచం నలుమూలల నుంచి ఎందరో ధనవంతులు,స్వదేశీ, విదేశాల నుంచి అన్ని రకాల భక్తులు...ఎంతో భక్తిపూర్వంగా వచ్చి.. తమ తమ భక్తి శ్రద్ధలను ఆచరించితరించి పరమానంద భరితులయ్యారో.ఇన్ని కోట్ల మందికి ఆహారం, నీరు తదితరాల ఏర్పాటు ఉంది...ప్రయాగ్‌రాజ్‌లో వసతి కూడా ఉంది... భక్తులకు ఇది పూర్తిగా ఉచితం...ఇలాంటి ఉదాహరణ ప్రపంచంలో ఎక్కడామనకూ కనిపించదు...ఈ ప్రయాగ్‌రాజ్ మహాకుంభం అతీంద్రియమైనది...మరపురానిది... ఊహకందనిది....ఇది కేవలం భారత్ లో మాత్రమే సాధ్యమవుతున్నది...ఇంత చిన్న నగరంలో ఇందరు భక్తులు రాక పోకలు సాగించడమా?ఇది కలయా నిజమా? అన్న మీమాంశను వదిలిప్రయాగ్ రాజ్ వెళ్లండి.. 144 ఏళ్ల తర్వాత జరుగుతోన్న మహాకుంభమేళానుఆస్వాదించి.. ఆ గంగామాయి ఆశీస్సులు పొందండి..ముక్కోటి దేవతల ఆశీర్వచనాలు అందుకోండంటూపిలుస్తోంది ఉత్తర ప్రదేశ్!!!మహాకుంభమేళా సందర్భంగా దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని అంచనా. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన ఆధ్యాత్మిక పండుగగా భావించే ఈ మహాకుంభమేళాలో స్నానమాచరిస్తే ఆత్మశుద్ధిని పొందడమే కాకుండా భగవంతుడికి చేరువవుతారన్నది హిందువుల బలమైన విశ్వాసం. అందుకే ఈ ఆధ్యాత్మిక జనసంద్రం

# టీడీపీ- జనసేన మధ్య విభేదాలు ఉన్నాయా

విజయవాడ, జనవరి 16 దేశంలో వన్ నేషన్ – వన్ ఎలక్షన్ గురించి చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రా రాజకీయాలు ఊహించని టర్న్ తీసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇంకా ఏడాది కూడా కాలేదు. అప్పుడే చీలిక వచ్చే ప్రమాదం ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అందుకు కారణం గతంలో, తాజాగా పరిణామాలపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలేననే చర్చ జరుగుతోంది.

1.ఈనెల 8న తిరుపతిలో తొక్కిసలాట జరిగింది. ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈఘటనపై టీడీపీ చీఫ్, ముఖ్యమంత్రి చంద్రబాబు దూకుడు వైఖరిని ప్రదర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం టోకెన్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని ఆరోపించారు. తొక్కిసలాట జరగడానికి కారణం ఇదేనని వ్యాఖ్యానించారు. కానీ.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇందుకు విరుద్ధంగా స్పందించారు. ఈ విషాదానికి కారణమైన వారు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

2.ఈ ఘటనపై ఆరాతీసిన ప్రభుత్వం.. అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఘటన జరిగినప్పుడు పర్యవేక్షించిన డీఎస్పీ రమణ కుమార్, టీటీడీ శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణశాల డైరెక్టర్ కె.హరనాథ్ రెడ్డి ఇద్దరినీ సస్పెండ్ చేసింది. ఆ తర్వాత కూడా మరికొందరు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఇక్కడితో వివాదం ముగిసిందని అంతా అనుకున్నారు.

3.గతేడాది సెప్టెంబర్‌లో తిరుపతి లడ్డూ వివాదం జరిగింది, ఈ వివాదంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును 'స్వచ్ఛమైన' నెయ్యితో కలపడానికి అనుమతించారని టీడీపీ, జనసేన ఆరోపించాయి. కచ్చితమైన ఆధారాలు లేనప్పటికీ.. పవన్ కళ్యాణ్ కాషాయ వస్త్రాలు ధరించి 11 రోజుల దీక్ష చేశారు. సనాతన ధర్మాన్ని అణగదొక్కడానికి జగన్, నకిలీ లౌకిక శక్తులు కుట్ర పన్నాయని ఆరోపించారు.

4. తాజాగా తన సొంత నియోజకవర్గం పిఠాపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో కళ్యాణ్ మాట్లాడుతూ.. తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే.. దేవాదాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి సహా వేరే ఇతర టీడీపీ నాయకుల నుండి ఇలాంటి డిమాండ్లు రాలేదు.

5.కళ్యాణ్ డిమాండ్ గురించి అడిగినప్పుడు.. టీటీడీ ఛైర్మన్.. క్షమాపణ చెప్పడం వల్ల చనిపోయినవారు తిరిగి రారు. తాము బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాము.. ఎవరో క్షమాపణ కోరారని తాను క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అసలు వివాదం ఇక్కడే మొదలైంది.

6.బీఆర్ నాయుడు క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో.. జనసేన, బీజేపీ, సంఘ్ పరివార్ – టీడీపీ మద్దతుదారుల మధ్య సోషల్ మీడియా యుద్ధం మొదలైంది. ఇది పెద్ద వివాదంగా మారకముందే.. టీడీపీ జాగ్రత్త పడింది. పవన్ డిమాండ్ చేసిన రెండు రోజుల తర్వాత.. బీఆర్ నాయుడు క్షమాపణలు చెప్పారు. ఆయన గతంలో ధిక్కార వైఖరిని ప్రదర్శించినప్పటికీ.. ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు రావడంతో క్షమాపణలు చెప్పారని ప్రచారం జరుగుతోంది.

7.ఈ మొత్తం ఎపిసోడ్‌లో పవన్ కళ్యాణ్ రాజకీయ విజేత అనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనకు సంబంధించి నిందను పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీపై విజయవంతంగా మోపారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

8.పవన్ కళ్యాణ్ ఇలాంటి వ్యూహాన్ని అనుసరించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో మహిళలపై పెరుగుతున్న నేరాలపై స్పందిస్తూ.. డీజీపీ, హోంమంత్రిని విమర్శించారు. బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత హోంమంత్రి తన విధులను సమర్థవంతంగా నిర్వహించలేకపోతే.. తాను హోం మంత్రిత్వ శాఖను చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

9.సానుకూల పరిణామాలను పవన్ తన ఖాతాలో వేసుకుంటూ.. లోపాలను సమర్థవంతంగా టీడీపీ ఖాతాలోకి నెట్టేస్తున్నారనే రాజకీయ అభిప్రాయాయలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో.. సనాతన ధర్మ రక్షకుడిగా పవన్ తనకు తాను ప్రొజెక్ట్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అటు బీజేపీ, ఇటు సంఘ్ పరివార్ పవన్‌కు సపోర్ట్‌గా నిలుస్తున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి.

10.తాజా పరిణామాలతో తెలుగుదేశం పార్టీలో ఆందోళన మొదలైందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో హిందూ ఓట్ల ఏకీకరకణ, పవన్ కళ్యాణ్, బీజేపీ ప్రభావం పెరగడం ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో లోకేష్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఓ ప్రముఖ మీడియాలో 'ఉప ముఖ్యమంత్రి' సాంకేతికంగా రాజ్యాంగబద్ధమైన పదవి కాదని, కళ్యాణ్ మంత్రివర్గంలోని ఇతర మంత్రుల మాదిరిగానే ఉంటారనే కథనం వచ్చింది. దీనిపైనా జనసైనికులు గుర్రుగా ఉన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో జనసేన వర్సెస్ టీడీపీ ఫైట్ జరుగుతుంటే.. జనసేనకు బీజేపీ, సంఘ్ పరివార్ మద్దతు ఇస్తున్నాయి. ఇందుకే కూటమిలో చీలిక వచ్చిందనే ప్రచారం జరుగుతోంది.

# ఐదు నెలల నుంచి జీతాల్లేవ్

విశాఖపట్టణం, జనవరి 16, ప్రతిష్ఠాత్మక వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు.. పండగ పూట కూడా పస్తులే ఉంటున్నారు. ఐదు నెలలుగా స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వటం లేదు. దీంతో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. జీతాలు లేకపోతే పండగ ఎలా చేసుకోవాలంటూ.. కార్మికులు ప్రశ్నిస్తున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో 9,460 మంది శాశ్వత అధికారులు, ఉద్యోగులు, 12 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల? ఉన్నారు. వీరికి గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వటం లేదు. సెప్టెంబర్‌లో 50 శాతం, అక్టోబర్ 25 శాతం, నవంబర్‌లో 25 శాతం, డిసెంబర్‌లో 35 శాతం మాత్రమే ఇచ్చారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు నాలుగైదు నెలల నుంచి పూర్తిస్థాయి జీతాలు ఇవ్వటం లేదు. హెఆర్ఏ, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, దసరా, దీపావళి బోనస్‌ను పూర్తిగా ఆపేశారు. వేతన సవరణ జరగలేదు.కార్మికులను సాగనంపేందుకు యాజమాన్యం కుట్రకు తెరతీసింది. కార్మికులను సాగనంపేందుకు సిద్ధమైంది. వీఆర్ఎస్ పథకం అమలుకు ఆర్ఐఎన్ఎల్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ నోటిఫికేషన్‌లో 45 ఏళ్ల వయసు, 15 ఏళ్ల సర్వీస్ పూర్తి అయిన వారు వీఆర్ఎస్ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. తద్వారా 2025 మార్చిలోపు వెయ్యి మందిని బయటకు పంపేందుకు యాజమాన్యం సిద్ధమైంది. గత ఐదేళ్ల నుంచి ప్రతి ఏడాది 1000 నుంచి 1,100 మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు. వారిస్థానంలో నియామకాలు జరగటం లేదని సీఐటీయూ నేత కేఎం శ్రీనివాస్ వివరించారు. జీతాల కోత విధింపు, ఉద్యోగులకు జీతాల కోత వంటి చర్యలతో కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.మరోవైపు బలవంతగా వీఆర్ఎస్‌కు పంపిస్తున్నారు. ఇప్పటికి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. పెండింగ్ జీతాలు చెల్లించాలని విశాఖ ఉక్కు కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. జీతాలు లేకపోతే పండగ ఎలా చేసుకోవాలంటూ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఈ దౌర్భాగ్య పరిస్థితికి కేంద్రంలోని ఎన్‌డీఏ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలే కారణమని ఆరోపిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్–ఆర్ఐఎన్ఎల్)ను ప్రైవేటీకరణ చేసేందుకు మొగ్గు చూపుతోంది. ఇప్పటికే కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడంతో చర్యలకు పూనుకుంటుంది. అందులో భాగంగానే స్టీల్‌ప్లాంట్‌లోని ఒక్కో భాగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి ప్రకటన వెలువడిన తరువాత ఒక్కొక్క చర్యలు చేపట్టిందిఇప్పటికే దాదాపు 2,000 మంది ఉద్యోగులను ఛత్తీస్‌గఢ్‌లోని నాగర్‌నర్ స్టీల్‌ప్లాంట్‌కు పంపడానికి సిద్ధపడింది. అలాగే 4,200 మంది స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్‌ను తొలగించేందుకు వారికి ఎంట్రీ, ఎగ్జిట్ పాస్‌లను ఇవ్వకుండా కుట్రలు చేసింది. కార్మికులు పోరాటంతో యాజమాన్యం వెనక్కి తగ్గింది. అలాగే బ్లాస్ ఫర్నేస్‌ను నిలిపివేసింది. ఆక్సిజన్ ప్లాంట్‌ను నిలిపివేసింది. మళ్లీ కార్మికుల ఆందోళనతో వెనక్కి తగ్గింది. ఇలాంటి కుట్రలతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిపై ప్రభావం చూపే విధంగా యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వం చర్యలకు పూనుకున్నాయి.తాజాగా స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఒక యూనిట్‌ను ప్రైవేట్ పరం చేసేందుకు రంగం సిద్ధం అయ్యింది. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఫైర్ స్టేషన్ నడిపే బాధ్యతను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబందించి వైజాగ్ స్టీల్ యాజమాన్యం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ (ఈవోఐ)కు దరఖాస్తులు ఆహ్వానించింది. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఆర్ఎంహెచ్‌పీ, సింటర్ ప్లాంట్, కోక్ ఓవెన్స్, స్టీల్‌మెల్ట్ షాప్, బ్లాస్ట్‌ఫర్నేస్, రోలింగ్ మిల్స్, ఎయిర్ సెపరేషన్ ప్లాంట్, సీఆర్ఎంపీ, థర్మల్ పవర్ ప్లాంట్, ఎల్‌పీజీ స్టోరేజ్ ట్యాంక్‌లు, వాటర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, గ్యాస్ హోల్డర్లు, ఎనర్జీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, స్టీల్‌ప్లాంట్‌లోని ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ తదితర కీలకమైన విభాగాల్లో ఫైర్ స్టేషన్ సేవలు అందిస్తుంది.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కానివ్వబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేశారు. కానీ ఇప్పుడు ఒక్కొక్కటి ప్రైవేట్ పరం అవుతుంటే కనీసం స్పందించడం లేదు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కానీ ఆయన కూడా మౌనం దాల్చడంపై స్టీల్‌ప్లాంట్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎంపీ భరత్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై స్పందించడం లేదు. అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు కోరిన రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి అయిన తరువాత.. స్టీల్‌ప్లాంట్ గురించి కనీసం పట్టించుకోవడం లేదని కార్మికులు విమర్శిస్తున్నారు.

# టిఫిన్ సెంటర్ లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్

కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్జున్ థియేటర్ దగ్గరలో ఉన్న కంచుకోట టిఫిన్ సెంటర్లో అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వాళ్లోచ్చి మంటలు ఆర్పి వేసారు. హోటల్ సిబ్బంది ఈ సమయంలో ఇదే హోటల్లో నిద్రిస్తున్నారు. అయితే ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ ఘటనలో హోటల్లోని ఫర్నిచర్ రెండు ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిపోయాయి.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

## కువైట్ లో చిక్కుకున్న మహిళకు సాయం క్షేమంగా స్వస్థలానికి చేరిన వరగంటి సుగుణ

అమరావతి:

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు ఏజెంట్ చేతిలో మోసపోయి కువైట్ లో చిక్కుకున్న మహిళను రక్షించి క్షేమంగా స్వస్థలానికి చేర్చారు. జీవనోపాధి కోసం తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం గ్రామానికి చెందిన వరగంటి సుగుణ కువైట్ వెళ్లారు. అయితే అక్కడకు వెళ్లిన తర్వాత అనేక ఇబ్బందులు పడుతున్నానని, ఏజెంట్ మోసం చేశారని ఎక్స్ వేదికగా ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర అనారోగ్యం బారినపడిన తాను తిండిలేక అల్లాడుతున్నానని, ఎలాగైనా రక్షించి స్వస్థలానికి చేర్చాలని వీడియో ద్వారా మంత్రి నారా లోకేష్ ను విజ్ఞప్తి చేశారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి లోకేష్.. తన టీం ద్వారా వరగంటి సుగుణను క్షేమంగా రాష్ట్రానికి తీసుకువచ్చి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. సాయం అడిగిన వెంటనే స్పందించి అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్ కు సుగుణ, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# చిరంజీవిపై కమలం గురి...

విజయవాడ, జనవరి 16, మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యంపార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసిన తర్వాత ఆ పార్టీ నాయకుడిగా మారారు. కానీ చివరికి రాజకీయాలపై అసంతృప్తితో వైదొలిగారు . తన రాజ్యసభ సభ్యత్వం ఇంకా రెండేళ్లు ఉన్నప్పటికీ ఆయన సభాసమావేశాలకు కూడా హాజరు కాలేదు. తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరమని ప్రకటించారు. సోదరుడు పవన్ కళ్యాణ్‌కు మద్దతు పలికారు.అయితే చిరంజీవిపై బీజేపీ ప్రత్యేకమైన ఆసక్తిని చూపిస్తోంది. ప్రత్యేక ప్రాధాన్యత ను ఇచ్చి ఆయనను రాజకీయాల్లోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది.గతంలో పలు




మార్లు ప్రధాని మోదీ పాల్గొనే పర్యటనల్లో ఆయనకు అవకాశం కల్పించారు. అదే సమయంలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ .. చిరంజీవితో ప్రత్యేక అనుబంధం కొనసాగిస్తున్నారు. గోవాలో ఓ సారి అవార్డు ప్రకటన సందర్భంగా.. మళ్లీ రాజకీయాల్లోకి వస్తారా అని అనురాగ్ ఠాకూర్ అడిగారు కూడా . అయితే చిరంజీవి మాత్రం నిర్మోహమాటంగా...తాను మళ్లీ ప్రత్యక్షరాజకీయాల్లోకి వచ్చేది లేదని స్పష్టం చేశారు. మధ్యలో వైసీపీ కూడా కూడా ఆయనకు రాజ్యసభ సీటు ఆఫర్ చేసిందని ప్రచారం జరిగింది.దాన్ని చిరంజీవి కూడా ఖండించారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానని చెప్పారు. అయినా బీజేపీ మాత్రం ఆయనను ఆకర్షించడానికి అదే ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీ నివాసంలో జరిగిన సంక్రాంతి సంబరాలకు.. చిరంజీవిని అతిథిగా ఆహ్వానించారు. ప్రత్యేకంగా ఆయననే ఆహ్వానించడం వెనుక ప్రత్యేకమైన సమీకరణాలు లేవని అనుకోలేమని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. ఎందుకంటే బీజేపీ ఎం చేసినా పూర్తి స్థాయిలో రాజకీయ కోణంలోనే చేస్తుంది.ఇటీవల చిరంజీవికి రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ సీటు వస్తుందన్న ప్రచారం జరిగింది. రాష్ట్రపతి కోటాలో ఆయనకు రాజ్యసభ సీటు ఇవ్వడానికి.. రాజకీయ పార్టీల్లో చేరాల్సిన అవసరం లేదు. బీజేపీలో చేరాల్సిన అవసరం లేదు. రాష్ట్రపతి వివిధ రంగాల్లోని నిపుణులను రాజ్యసభకు నామినేట్ చేసే కోటా అది. అయితే కేంద్రం సిఫారసు మేరకే నామినేట్ చేస్తారు. గతంలో కాంగ్రెస్ తరపున రాజ్యసభకు ఎన్నికైనప్పటికీ చిరంజీవిపై బీజేపీ ప్రత్యేక అభిమానం చూపిస్తున్నందున కళాకారుని కోటాలో ఆయనకు చాన్స్ ఇవ్వొచ్చని చెబుతున్నారు. అయితే దీనికి చిరంజీవి అంగీకరిస్తారా లేదా అన్నది కూడా కీలకమే. రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ తీసుకుంటే.. ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నట్లుగా కాదు. బీజేపీకి అనుకూలంగా మాట్లాడాల్సిన పని లేదు.కానీ.. బీజేపీ సానుభూతిపరుడిగానే అందరూ చూస్తారు. పవన్ కళ్యాణ్ ఇప్పటికే బీజేపీతో పొత్తులో ఉన్నందున అలా చూడటం పెద్ద విషయం కాదు. ఇప్పటికే ఆయనను బీజేపీకి దగ్గరగానే చాలా మంది భావిస్తున్నారు. అందుకే రాష్ట్రపతి కోటాలో బీజేపీ పదవి ఇస్తే తీసుకోవడంలో తప్పు లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు.

# కనిపించని ప్రతిపక్షం

గుంటూరు, జనవరి 16, ఏ అవకాశం వచ్చినా అంది పుచ్చుకోవాలి. అదే రాజకీయం. చంద్రబాబు ను చూసైనా నేర్చుకుంటారా? అంటే అదీ లేదు. ఎందుకంటే నాలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నుంచి నేటి తరం రాజకీయ నేతలు, పార్టీ అగ్రనేతలు ఎన్నో నేర్చుకోవాలి. చంద్రబాబు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. దేనినీ వదలిపెట్టరు. ఎటూ ఆయనకు మీడియా మద్దతు ఉంది కాబట్టి ఇక తాను అనుకున్నది చేసుకుని ముందుకు వెళతారు. ప్రజల్లో ఒకరకమైన వ్యతిరేకతను ప్రభుత్వంపై తేవడంలో చంద్రబాబును మించిన వారు మరొకరు లేరు. గతంలో ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు చేసిన సమరాన్ని చూసి కూడా నేడు వైసీపీ నేతలు నేర్చుకోలేకపోతున్నారు. చంద్రబాబు నాయుడు వచ్చిన ఏ అవకాశాన్ని జారవిడుచుకోరు. గతంలో సంక్రాంతి వచ్చిందటే చాలు.. భోగి నాడు నాటి ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ పండగ చేసుకునే వారు. ప్రభుత్వ ఉత్తర్వులను అందులో దహనం చేసేవారు. ఒక ఏడాది మూడు రాజధానుల ఉత్తర్వులు.. మరొక ఏడాది చెత్త పన్ను ఉత్తర్వులు.. ఇంకొక ఏడాది విద్యుత్తు బిల్లులు.. మరో ఏడాది నాసిరకం మద్యం ఇలా ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ వెళ్లేవారు. ఇక చివర ఏడాది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కు సంబంధించిన ఉత్తర్వులను కూడా భోగిమంటల్లో వేసి దగ్ధం చేసి మరీ ప్రజలకు చేరువయ్యారు. అందుకే ఆయనను ప్రజలు ఆదరించారు. సంక్రాంతి నాడు సెంటిమెంట్ ను పట్టించుకోకుండా కేవలం పొలిటికల్ ఆయింట్ మెంట్ ను పూసి మరీ ఆయన జనంలోకి చొచ్చుకెళ్లారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. వైసీపీ ప్రతిపక్షంలో ఉంది. కానీ సంక్రాంతి నాడు చేసింది శూన్యం. ఎవరింట్లో వారు నేతలు పండగ చేసుకున్నారు తప్పించి జనంలోకి వచ్చి సమస్యలను ప్రస్తావన తేలేకపోయారు. ఇది పూర్తిగా జగన్ వైఫల్యంగానే చూడాలి. ఎందుకంటే కనీసం గతంలో చంద్రబాబును చూసైనా జగన్ నేర్చుకోలేదనిపిస్తుంది. అలాగే జగన్ కు చెప్పేవారు కూడా ఎవరూ లేరనే అనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేదు. అలాగే విద్యుత్తు బిల్లులను పెంచారు. కానీ జగన్ పార్టీ మాత్రం భోగి మంటలు చేసుకుంది. కానీ పిడకలు వేసి కానిచ్చేసింది. ఇలా ఉంటే ఇక జనంలోకి ఎలా వెళతారు సామీ అని సొంత పార్టీ క్యాడర్ ప్రశ్నిస్తుంది. అంది వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవడంలో జగన్ కు మించిన వారు మరొకరు లేరంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## మునిగిపోతున్న వ్యక్తిని కాపాడిన హోం గార్డ్

కాకినాడ జనవరి 16,

సరదాగా సముద్ర స్నానం చేస్తోండగా కెరటాల ఉధృతికి కొట్టుకుపోతున్న వ్యక్తిని కాకినాడ మెరైన్ పోలీస్ స్టేషన్కు చెందిన హోంగార్డు ప్రాణాలకు తెగించి కాపాడాడు. జీవనోపాధి కోసం ఉత్తరప్రదేశ్ నుంచి కాకినాడలో ఉంటున్న వికాస్ పాండే అనే వ్యక్తి సంక్రాంతి సందర్భంగా సరదాగా గడిపేందుకు స్నేహితులతో కలసి బుధవారం సాయంత్రం కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్ కు వచ్చాడు. సముద్రంలో స్నానం చేస్తుండగా కెరటాల ఉధృతికి కొట్టుకుపోవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న హోంగార్డు అతని ప్రాణాలు కాపాడాడు...హోంగార్డును పలువురు సందర్శకులు,పోలీసులు అభినందించారు...

## నలుగురు పాత దొంగలు అరెస్టు

కుత్బుల్లాపూర్ జనవరి 16

జీడిమెట్ల పియస్ పరిధి తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తులు నలుగురిని పోలీసులు అరెస్టు చేసారు. మరోకరు పరారీ వున్నాడు. ఈ ముఠా షాపూర్ నగర్ లో స్క్రాప్ దుకాణంలో చోరీలకు పాల్పడుతుంది. నిందింతులంతా పాతబస్తీకి చెందిన వారు. వారి దగ్గర నుండి 7, 64 లక్షల నగదు , రెండు ఫోర్ వీలర్స్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 18.64 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

బద్వేలు జనవరి 16

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18వ తేదీన జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. మైదుకూరు నందు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లపై మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18న మైదుకూరు కు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు పట్టణ ప్రాంతంలో పర్యటించనున్నారని అన్నారు. ఈ సందర్భంగా అన్ని కార్యాలయాలు, కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అందుకు సంబంధించి ఆయా జిల్లా అధికారులు నివేదికలను తయారుచేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.

# వైసీపీ గూటికి శైలజానాథ్

అనంతపురం, జనవరి 16, అనంతపురం జిల్లాలో సింగనమల ఎస్సీ నియో జకవర్గానికి ఒక సెంటిమెంట్ ఉంది. ఇక్కడ ఎవరు గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని సెంటిమెంట్. గత 30 సంవత్సరాలుగా అదే సెంటిమెంట్ వర్క్ అవుట్ అవుతూ వస్తోంది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా శైలజనాథ్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. తర్వాత టిడిపి నుంచి శమంతకమణి, ఆమె కుమార్తె యామిని బాల మంత్రులుగా , ఎంఎల్ఏలుగా ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత 2019లో వైసీపీ నుంచి జొన్నలగడ్డ పద్మావతి ఎమ్మెల్యేగా గెలిచిన 2024 ఎన్నికల్లో మాత్రం జొన్నలగడ్డ పద్మావతికి వైసిపి టికెట్ దక్కలేదు. తెలుగుదేశం పార్టీ నుంచి బండారు శ్రావణి 2024 ఎన్నికల్లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైసీపీ తరపున జొన్నలగడ్డ పద్మావతి స్థానంలో వీరంజానేయులు అనే టిప్పర్ డ్రైవర్‌నీ వైసిపి బరిలోకి దింపింది. దీంతో అక్కడ వైసిపి ఓటమి చవి చూసింది. ఓటమి అనంతరం సింగనమల అసెంబ్లీ సమన్వయకర్తగా వీరాంజనేయులు నియమించింది వైసీపీ అధిష్టానం. కానీ పైకి మాత్రమే వీరాంజనేయులు పేరు కానీ నియోజక వర్గంలో మాత్రం మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భర్త వైసీపీ నాయకుడు ఆలూరు సాంబశివ రెడ్డిదే హవా కొనసాగుతుందని వైసీపీ నేతలే బహిరంగంగా వ్యాఖ్యలు చేశారు.

ఇప్పుడు మరోసారి సెంటిమెంట్ సెగ్మెంట్‌లో మార్పులకు వైసిపి సిద్ధమౌతోంది అని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. వైసిపి సింగనమల నియోజకవర్గం ఇన్చార్జిగా వీరాంజనేయులు కొనసాగుతున్నా ఆయనకు పెద్దగా ఎక్కడ సపోర్ట్ లేదు. దీంతో ఆయన ఉన్న లేనట్టే అని వైసిపి అధిష్టానం భావిస్తూండడంతో ఇక వేరే వ్యక్తి కోసం వెతుకులాట ప్రారంభించింది. ఇదిలా ఉంటే, శైలజానాథ్ వైసీపీలోకి వచ్చే అవకాశం ఉందని మరో ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా అనంతపురం జిల్లా సింగనమలలో జరుగుతున్న మార్పులతో శైలజానాథ్ వైసీపీలోకి రానున్నారని టాక్ నడుసోతంది. దీనిపై చర్చలు జరుగుతున్నాయట. 2019లో పద్మావతి అదే స్థానంలో గెలిచింది. 2024లో పద్మావతిపై పోటీ చేసేందుకు బలమైన అభ్యర్థిని వెతుక్కోవాలని చంద్రబాబు భావించడంతో చాలా మంది శైలజానాథ్‌ను తలచుకున్నారు. శైలజానాథ్‌ను తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికల్లో పోటీ చేసేలా పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరిగాయి. దానికి బదులు చంద్రబాబు శ్రావణిని ఎంపిక చేశారు. వైసీపీ జొన్నలగడ్డ పద్మావతికి బదులు



వీరాంజనేయులు అనే టిప్పర్ ట్రక్ డ్రైవర్‌ను ఎంచుకుంది. కానీ ఎన్నికల్లో ఓడిపోయారు. ఇప్పుడు సింగనమలలో వైసీపీకి కొత్త నాయకుడు కావాలి కాబట్టి జగన్ మళ్లీ శైలజానాథ్‌ను పరిశీలిస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రోత్సహించిన కారణంగానే సాకే శైలజానాథ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. తొలిసారిగా 2004లో ఎమ్మెల్యే పోటీ చేసి గెలిచారు. 2009లో మళ్లీ గెలుపొందారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో కూడా పని చేశారు. 2014లో శైలజానాథ్ తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తారని జోరుగా ప్రచారం సాగింది. కానీ అప్పటికే అక్కడ తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి శమంతకమణి కూతురు యామిని బాలకు టికెట్ కేటాయించారు. దీంతో శైలజానాథ్ కొద్దిరోజులుగా సైలెంట్ అయ్యారు. మరోసారి ఎంపీగా ఉన్న జెసి దివాకర్ రెడ్డి ఒకరోజు శైలజానాథ్ ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించినట్లు అప్పట్లో ప్రచారం సాగింది అయితే 2019 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి పోటీ చేస్తారని గట్టిగా వినపడింది. ఆ టైంలో కూడా శైలజానాథ్‌కు టికెట్ రాలేదు. ఆ స్థానంలో బండారు శ్రావణికి చంద్రబాబు టికెట్ కేటాయించారు. దీంతో శైలజానాథ్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ఉన్నారు. వైసీపీలో చేరికపై శైలజానాథ్ కూడా సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. శైలజానాథ్ కుమారుడుకి మరో స్థానం అడుగుతున్నట్టు ప్రచారం. ఈ సారి నియోజకవర్గాలు పెంచే అవకాశం ఉండడంతో శైలజానాథ్ తన కుమారుడు రిత్విక్‌కి ఒకస్థానం అడుగుతున్నారు అని టాక్ వినపడుతుంది. అందుకు తగ్గట్టు శైలజానాథ్ కుమారుడు కూడా వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. దీంతో ఈసారి శైలజానాథ్ కుమారుడిని రాజకీయ రంగంలోకి దింపుతాడని కన్ఫర్మ్ అయినట్టు సమాచారం. చూడాలి మరి సెంటిమెంట్ సెగ్మెంట్‌లో ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటాయో.

# అప్పుడే ప్రారంభమైన నీటి కష్టాలు

శ్రీకాకుళం, జనవరి 16, మెళియాపుట్టి మండలంలోని పలు గ్రామాల్లో వేసవికి ముందే దాహం కేకలు వినిపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు వర్షాలు కురవడంతో కాస్త ఫర్వాలేదనిపించినా సంక్రాంతికే తాగునీటి సమస్య ఏర్పడింది. తాగునీటి పథకాలు పనిచేయకపోవడంతోపాటు బోరు బావులు అడుగంటిపోవడంతో సమస్య తలెత్తింది. సంక్రాంతి పూట తాగునీటి ఇబ్బందులను గతంలో ఎప్పుడూ చూడలేదని ఆయా గ్రామాల ప్రజలు



వాపోతున్నారు. మెళియాపుట్టి మండలంలోని మురికింటిభద్ర గ్రామంలోని ఓ వీధి ప్రజలు తాగునీరు కావాంటే సుమారు రెండు కిలోమీటర్లు నడుచుకొని వెళ్తే తప్ప దాహం తీరడంలేదు. అదికూడా పక్కనే ఉన్న పలాస మండలంలోని గోపి వల్లభాపురం గ్రామానికి చెందిన బోరు పంపు వద్దకు వెళ్ళి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. దీంతో ఆ గ్రామస్థులు తమ గ్రామంలో ఓ వైపు వీధికి నీరు పుష్కలంగాఉంది. ఇంటింటా నీరందిస్తామని పైపులు వేసినప్పటికీ ఫలితం శూన్యమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యేటా ఇదే తాగు నీటి సమస్య తలెత్తుతోందని అంటున్నారు. గతంలో వేసవిలో తాగునీటి సమస్య వస్తే ఇప్పుడు మాత్రం జనవరిలోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకువెళ్ళామని అయినా ఫలితం లేదంటున్నారు. సంక్రాంతి టైంలో ఊరూరా బసవన్నలను తిప్పుకొని పొట్టనింపుకొనేవారమని, తమ ఇళ్ళ వద్ద వృద్ధులు మాత్రమే ఉన్నారని, దీంతో తమకు నీటి సమస్య తీవ్రతరంగా ఉందని వాపోతున్నారు. ఇది ఒక్క గ్రామానికి చెందిన సమస్యకాదు. మండలంలోని చాలా పల్లెల కథ. శాంపిల్‌గా ఒక గ్రామంలోని ప్రజలతో మాట్లాడితే అనేక విషయాలు పంచుకున్నారు. ఎన్నికల ముందు నాయకులు ఇచ్చే హామీలకు కొదవలేదు. ఇప్పుడు నీరు లేదని అడిగితే మొహం చాటేస్తున్నారని అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెప్పాడనికి చుట్టూ జలవనరులు ఉన్నప్పటికీ తాగడానికి మాత్రం చుక్క నీరుకు కరవు అవుతుందని వాపోతున్నారు. పక్క నుంచే వెళ్లే నీటిని స్టోరేజ్ చేసి వాడుకునేందుకు అవకాశం లేకుండా పోయింది ఏళ్లు దాటుతున్న ప్రాజెక్టులను పెండింగ్ ఉండిపోయని ఆవేదన చెందుతున్నారు. పెద్ద పండుగకు బంధువులు పిల్లలు అందరూ తాగునీటి సమస్య ఎదుర్కొన్నామని అంటున్నారు. బయట నుంచి మంచినీళ్లు కొనుక్కొని తీసుకొద్దాం అంటే ఒక 20 లీటర్ బాటిల్ 30 రూపాయలు ఉంది. అది కూడా తక్కువ మాత్రమే ఇస్తున్నారు. ఉదయాన్నే ఇంట్లో ఒక మనిషి మంచినీరు తెచ్చుకోవడానికి వెళ్లి వచ్చేసరికి మధ్యాహ్నం అవుతుంది. కూలి పనులు కూడా వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. మంచినీరు తెచ్చుకునేసరికి ఆ రోజు పోతుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ పంచాయతీ ఎలక్షన్స్ రానే వస్తున్నాయి ఇప్పుడు మళ్లీ ఈసారి మన ప్రభుత్వం వచ్చింది కచ్చితంగా చేస్తారు మాటిస్తున్నాను అంటూ నాయకులు గ్రామాలు చుట్టూ తిరుగుతున్నారు. పక్క మండలానికి చెందిన పంచాయతీ వాళ్లు నీరు ఇవ్వకుంటే పరిస్థితి మరింత దారుణమని ఆందోళన చెందుతున్నారు స్థానికులు. ఇప్పటికీ మండలంలో తాగునీటికి పక్క మండలంపై ఆధార పడడం కొంతమేర ఆలోచించాల్సిన విషయమని అంటున్నారు. ఎప్పటికైనా కిలోమీటర్ల దూరం నుంచి తమ అవసరాలకు నీటిని మోసి తెచ్చుకునే పరిస్థితి తప్పుతుందనే ఆశగా ఎదురుచూస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా తమ మంచినీటి కష్టాలు తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో నరసింహప్రసాద్ పండా వద్ద ప్రస్తావించగా సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

# భారీగా మద్యం అమ్మకాలు?.

భీమవరం, జనవరి 16 రాష్ట్రంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్న వేళ కోడి పందేలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడల్లో కోట్లు చేతులు మారుతున్నాయి. డబ్బులు వచ్చిన వారు ఆనందంతో ఇళ్లకు వెళ్తున్నారు. డబ్బులు పోయినవారు దుఃఖంతో ఇంటికి వెళ్తున్నారు. భోగి రోజున ప్రారంభమైన కోడి పందేలు, పేకాట, గుండాట రాత్రి పగలు తేడా లేకుండా నిరాటంకంగా కొనసాగుతోన్నాయి. అక్కడే భోజనం, మందు, నీళు,, ఇతర తినిబండరాళ్లు స్టాల్స్ పెట్టి అమ్మడంతో పందె రాయుళ్లు, జూద క్రీడలు ఆడేవారు అక్కడ నుంచి వెళ్లటం లేదు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించింది. దీంతో రాష్ట్రంలోని విచ్చల విడిగా బెల్ట్‌షాప్‌లు పుట్టుకొచ్చాయి. ఈ సంక్రాంతి వేళ కొత్తగా సంతలో స్టాల్స్ మాదిగా మద్యం స్టాల్స్ వచ్చాయి. కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాల్లో స్టాల్స్ పెట్టి మరి అక్రమంగా మద్యం అమ్మకాలు



చేస్తున్నారు. దీంతో రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతోంది. స్టాల్స్ పెట్టి మద్యం అమ్మేవారికి స్థానిక అధికార పార్టీ నేతలు అండదండలు ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. పైగా కోడి పందేల బరుల నిర్వహకులు కూడా వీరికి మద్దతుగా నిలవడంతో ఎవరు ఏమీ అనడం లేదు. ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా వారి జోలికి పోవటం లేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. కోడి పందేల బరుల వద్ద భారీగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని దేవిపట్నం మండలంలోని ఎం.రావిలంక గ్రామ శివార్లలో మామిడ తోట వద్ద జోరుగా కోడి పందేలు, నంబర్ గుండాట జరుగుతోంది. అక్కడ కోడి పందేలు ప్రాంగణంలో విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ తరహాలోనే మద్యం సీసాలు పెట్టి అమ్మకాలు నిర్వహిస్తున్నారు. బహిరంగంగా మద్యం అమ్మే వారిలో మహిళలు కూడా ఉన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఒక్క భోగి రోజే అధికారిక లెక్కల ప్రకారం రూ.28.40 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఇంకా సంక్రాంతి, కనుమ రోజుల లెక్కలు చూస్తే? మరింత పెరుగుతుంది. కాకినాడ జిల్లాలో రూ.11.25 కోట్లు, కోనసీమ జిల్లాలో రూ.7 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో రూ.10.15 కోట్ల మద్యాన్ని ఆయా జిల్లాల్లోని ఉన్న దుకాణాలు కొనుగోలు చేశాయి. గతేడాది భోగి రోజు రూ.12.60 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అంటే గతేడాది కంటే ఈసారి రూ.15.80 కోట్లు అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఇదంతా డిస్టలరీల స్టోర్లు విక్రయించిన లెక్కల ప్రకారమే. అయితే అక్రమంగా మద్యం ఏరులై పారడంతో ఈ లెక్క మారుతుంది. మద్యం ఒక్కటే కాదు సారా కూడా పెద్ద ఎత్తున అమ్మకాలు జరిగాయి?!

## విజయవాడలో పోలీసులపై దాడి అవాస్తవం : సీఐ కొండల్ రావు

విజయవాడ

విజయవాడ శివారు జక్కంపూడిలో జూద శిబిరాలు ఖాళీ చేయించామని కొత్తపేట సీఐ కొండలరావు తెలిపారు. బుధవారం రాత్రి ఆయన మాట్లాడుతూ.. జక్కంపూడిలో పోలీసులపై ఎటువంటి దాడి జరగలేదని ఎస్ఐ సివిల్ డ్రెస్లో ఉండటం వల్ల అక్కడ ఉన్న ఆకతాయిలు గుర్తుపట్టలేదని తెలిపారు. ప్రస్తుతం జూద శిబిరాన్ని ఖాళీ చేయించామని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఐ తెలిపారు. మరల జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## బస్సు బోల్తా.. ప్రయాణికులకు గాయాలు

అన్నమయ్య

కురబలకోట మండలంలోని అంగళ్లు సమీపాన గురువారం వేకువజామున బస్సు బోల్తా పడింది. సమాచారం తెలుసుకున్న మదనపల్లి డిఎస్పి కొండయ్య నాయుడు, సీఐలు రామచంద్ర, రమేష్, కళా వెంకటరమణ ఆగవేఘాలపై కురబలకోట మండలానికి చేరుకున్నారు. బస్సు ప్రకాశం జిల్లా మార్కాపురం నుండి బెంగళూరుకు వెళుతుంది. క్షతగాత్రులను దగ్గరుండి కురబలకోట, వాల్మీకిపురం 108 సిబ్బంది అంబులెన్స్ వాహనాలలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## దుర్గమ్మ ఆలయంలో జబర్దస్త్ టీం

విజయవాడ జనవరి 16

నగరంలో జబర్దస్త్ శ్రీముఖి,ముక్కు అవినాష్ టీం సందడి చేసింది..విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైవున్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని జబర్దస్త్ శ్రీముఖి,ముక్కు అవినాష్ తదితర టీంతో కలిసి దర్శించుకున్నారు.. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జబర్దస్త్ శ్రీముఖి,ముక్కు అవినాష్ లు టీం తో కలసి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానకు విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విజయవాడ శ్రీకనక దుర్గా అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. తాము ఎప్పుడు విజయవాడ వచ్చిన అమ్మను దర్శించుకుంటామని తెలిపారు

## అక్రమ సంబంధం నేపథ్యం.. ప్రియురాలుని హత్య చేసిన ప్రియుడు

నందిగామ జనవరి 16


నందిగామ (మం) ఐతవరం గ్రామంలో ప్రియురాలు నాగేంద్రం ను ప్రియుడు హనుమంతు హతమార్చాడు. కొన్ని ఏళ్ళు గా భర్త తో విడిపోయి విడిగా ఉంటున్న నాగేద్రం, అదే గ్రామానికి చెందిన హనుమంతు తో కలిసి సహా జీవనం సాగిస్తోంది. బుధవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో నాగేంద్రం మృతి చెంది వుంది. రాత్రి ఇంటికి వచ్చిన హనుమంతు నాగేంద్రం టీవీ చూస్తూ పడిపోయిందని ఇళ్ళ పక్క వారిని నమ్మించే ప్రయత్నం చేసాడు. పక్క వారు గట్టిగా ప్రవేశించడంతో హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. నందిగామ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు..!

న్యూఢిల్లీ, జనవరి 16

ఢిల్లీ మాజీ సీఎం ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్త మయ్యారు. భద్రతను సమీక్షించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు ఉందని వస్తున్న వార్తల పై కేజ్రీవాల్ స్పందించారు. దేవుడిపై తనకు ఉన్న విశ్వాసమే తన ప్రాణాలను కాపాడుతుందన్నారు.

# రాయలసీమ పై కూటమి గురి




కర్నూలు, కడప, జనవరి18, మొన్నటి ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించాం. అందరి అంచనాలను తలకిందులు చేసి రాయలసీమలో సత్తా చాటాం. ఇక సీమను వదలొద్దంటూ ఫిక్స్ అయిపోయిందట కూటమి. ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్..రాయలసీమ మీద స్పెషల్ ఫోకస్ పెట్టాలని డిసైడ్ అయ్యారట. అందుకు ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు రాజకీయాలపై పైచేయి సాధించే ఎత్తులు వేస్తున్నారటఇప్పటికీ వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ బలం ఎక్కడుందంటే..రాజకీయ అవగాహన ఉన్న వాళ్లు టక్కున చెప్పేది రాయలసీమ అనే. రాయలసీమ నాలుగు జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా మ్యాజిక్ ఫిగర్ 88 సీట్లు. అందులో సగానికంటే ఎక్కువ సీట్లు రాయలసీమ రీజియన్‌లోనే ఉన్నాయి.2024 ఎన్నికల్లో రాయలసీమలో వైసీపీ ఘోర ఓటమిని చవిచూసింది. ఆ నాలుగు జిల్లాల్లో వైసీపీని దాదాపుగా జీరో చేసి పారేసింది కూటమి. కానీ ఆ పార్టీ మళ్లీ పుంజుకుంటే రాయలసీమలో స్వీప్ చేయడం కష్టం కాదన్న అభిప్రాయాలు ఉన్నాయి. రాయలసీమలో తిరిగి పట్టు సాధించి నెల్లూరు, ఒంగోలులో చెప్పుకోదగ్గ సీట్లు తెచ్చుకున్నా..కోస్తా జిల్లాల్లో ఏ మాత్రం అనుకూలత పెరిగినా మరోసారి జగన్ సీఎం అవడం పక్కా అన్నది పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం. అందుకే వైసీపీని రాయలసీమలోనే కోలుకోలేని దెబ్బ కొట్టాలని భావిస్తున్నారట డిప్యూటీ సీఎం పవన్.టీడీపీ అధినేత చంద్రబాబు అయితే చాణక్య వ్యూహాలనే అమలు చేస్తున్నారట. 2024 ఎన్నికల్లో జగన్ పార్టీ ఓడినా ఒంటరిగా పోటీ చేసి నలభై శాతానికి తక్కువ కాకుండా ఓట్ షేర్ దక్కించుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అందుకే సీఎం చంద్రబాబు ఇప్పటినుంచే 2029 ఎన్నికల కోసం పక్కాగా ప్లాన్ చేస్తున్నారట. జనసేన, బీజేపీతో కలసి రాబోయే ఎలక్షన్స్‌ను ఫేస్ చేయాలని ఫిక్స్ అయిన చంద్రబాబు అందుకు తగ్గట్లుగా సర్వం సిద్ధం చేసుకుంటున్నారట.సీమలో జనసేన ప్రభావం ఉందని నమ్ముతున్నారట చంద్రబాబు. పవన్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్‌కు టీడీపీ, బీజేపీ ఓట్లు యాడ్ అయితే మళ్లీ ప్రభంజనమే అని లెక్కలు వేసుకుంటున్నారట. రాయలసీమ యూత్‌ను ఆకట్టుకునేలా పవన్‌ను అస్త్రంగా వాడాలని డిసైడ్ అయ్యారట బాబు. అలాగే బలమైన సామాజిక వర్గం కూడా గ్లాస్ పార్టీకి అండగా ఉంది. దాంతో వచ్చే ఎన్నికల్లోనూ ఇదే రకమైన థియరీని అమలు చేయాలని ఎత్తులు వేస్తున్నారట.పక్కా వ్యూహంలో భాగంగానే తరచూ రాయలసీమ పర్యటనలు చేస్తున్నారట డిప్యూటీ సీఎం పవన్. ఈ మధ్యే కడప వెళ్ళి మరీ ఎంపీడీవో మీద జరిగిన దాడిని ఖండించి వచ్చారు. ఏకంగా రాయలసీమలోనే క్యాంప్ ఆఫీస్ పెడతానంటూ ప్రకటించేశారు. రాయలసీమ మీ జాగీరు కాదు.. గూండాగిరి చేస్తే ఊరుకునేది లేదంటూ వార్నింగ్ ఇచ్చారు పవన్. లేటెస్ట్‌గా కర్నూలు జిల్లాలో వెళ్లి డే లాంగ్ ప్రోగ్రాం పెట్టుకుని గ్రీన్ కో ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. త్వరలో కడపలో పర్యటించి.. సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్నాయని ఆరోపిస్తున్న అటవీ భూములను పరిశీలిస్తారట.సీఎం చంద్రబాబు రాయలసీమను రతనాల సీమగా చేస్తామంటున్నారు. వాటర్ రిసోర్స్ మీద ఫోకస్ పెట్టి..కరువు ప్రాంతంగా పేరున్న సీమలో పచ్చని పంటలు పండేలా చేయాలని భావిస్తున్నారట. గతేడాది గోదావరి, కృష్ణా నదీ జలాలు దాదాపు 6వేల టీఎంసీలు సముద్రంలో వృథాగా కలిసిపోయాయని..ఏపీ ప్రజలు అందులో 350 టీఎంసీలు మాత్రమే వాడుకోగలిగారని అంటున్నారు చంద్రబాబు. సముద్రంలో కలిసే నీళ్లు వ్యవసాయానికి ఇతర అవసరాలకు వాడుకుంటే రాయలసీమ రతనాల సీమగా మారుతుందని..ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పుకొస్తున్నారుఇదంతా ఎందుకు అంటే వైసీపీని రాజకీయంగా నిలువరించడానికేనన్న చర్చ జరుగుతోంది. రాయలసీమలో టీడీపీ బలానికి తోడు జనసేన కూడా తోడైతే మరోసారి సీమలో ఎదురు ఉండదని ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారని అంటున్నారు. అంతేకాదు వైసీపీని దెబ్బ తీయాలంటే అక్కడ పవన్ దూకుడు అవసరమని చంద్రబాబు భావిస్తున్నారట.ఇక గోదావరి జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర, కృష్ణా గుంటూరు జిల్లాల్లో తమకు రాజకీయ ఆధిపత్యం ఉందని భావిస్తోంది కూటమి. అందుకే వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్‌గా ఉన్న రాయలసీమలోనే పాగా వేస్తే.. వైసీపీ ప్రభావం మిగిలిన ప్రాంతాల మీద పడకుండా ఉంటుందని ముందస్తు వ్యూహాలను అమలు చేస్తున్నారట టీడీపీ అధినేత. చంద్రబాబు, పవన్ వ్యూహాలు ఎంత వరకు ఫలిస్తాయి.. రాయలసీమలో వైసీపీని తిరిగి పుంజుకోకుండా చేయడంలో కూటమి సక్సెస్ అవుతుందా లేదా అనేది వేచి చూడాలి మరి.

# కాళేశ్వరం విచారణ.. రాజకీయ పార్టీలకు అస్త్రం

హైదరాబాద్, జనవరి 16, ( తెలంగాణ గట్టు మీద కాక రేపుతోంది కాళేశ్వరం ప్రాజెక్టు. ఫినిషింగ్ టచ్‌లో భాగంగా.. రేపోమాపో కొందరు పెద్దలను విచారణకు పిలుస్తారని అంటున్నారు. ఇంతకీ కమిషన్ ఫైనల్ టార్గెట్ ఎవరు..? కమిషన్ విచారించబోయేది ఎవరెవరిని.?ఏడేళ్లుగా అదే హాట్ టాపిక్. ఆ ప్రాజెక్టుకు పునాది నుంచి..కుంగిపోయిందన్న ప్రచారం వరకు..తెలంగాణ పాలిటిక్స్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు రాజకీయ పార్టీలకు అస్త్రంగా మారింది. అటు బీజేపీ, కాంగ్రెస్..బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తుంటే..కాళేశ్వరంతో తెలంగాణ పచ్చని మాగానికిగా మారిందని గులాబీ పార్టీ చెప్పుకుంటూ వస్తోంది. ఈనేపథ్యంలో విమర్శలు, ప్రతి విమర్శలతో డైలీ ఎపిసోడ్ కంటిన్యూ అవుతూనే ఉంది.అందులో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విచారణకు ఆదేశించింది రేవంత్ సర్కార్. జస్టిస్ పినాకిని చంద్రఘోష్ ఆధ్వర్యంలో గతేడాది మార్చి 14న విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. రెండున్నర నెలల్లో అంటే జూన్ 30లోపు విచారణ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ అనేక అంశాలు ముడిపడి ఉండటంతో సకాలంలో విచారణ పూర్తి కాలేదు.ఇలా ఇప్పటి వరకు నాలుగు సార్లు విచారణ కమిషన్ గడువును పొడిగించారు. ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగస్వామ్యం ఉన్న ఇంజనీర్లు, మాజీ ఇంజనీర్లతో పాటు ఈఎన్సీలను విచారించింది కమిషన్. పబ్లిక్ హియరింగ్‌లో భాగంగా టీజేఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం, వెదెరె శ్రీరాం వంటి వారి నుంచి కూడా సమాచారం తీసుకుంది. ఈ మధ్య కాలంలో ఐఏఎస్‌లు స్మితా సబర్వాల్, రామకృష్ణారావు, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్, ఎస్కే జోషిని కూడా వివరాలు అడిగి తెలుసుకుంది జస్టిస్ చంద్రఘోష్ కమిషన్. ఇక ఫినిషింగ్ టచ్ ఇవ్వాలని చూస్తోంది.కాళేశ్వరం విచారణలో భాగంగా వివిధ దశల్లో భాగంగా సమగ్ర సమాచారాన్ని కమిషన్ సేకరించింది. ప్రజాకోర్టుల ద్వారా విచారణ చేయడంతో పాటు అఫిడవిట్ల నుంచి సమాచారం సేకరించింది కమిషన్. ఇక పొలిటికల్ లీడర్లపై ఫోకస్ చేయాలని చూస్తోంది. ఇప్పటివరకు అధికారుల ఇచ్చిన సమగ్ర సమాచారాన్ని పూర్తిస్థాయిలో స్టడీ చేసి.. నెక్స్ట్ స్టెప్‌లో భాగంగా పొలిటికల్ లీడర్లను విచారణ చేయాలని చూస్తోంది. కమిషన్ విచారణ గడువును ఇప్పటికే నాలుగు సార్లు పొడిగించిన నేపథ్యంలో.. ఇక ఫైనల్ వచ్చే నెల 28 లోపు విచారణను పూర్తి చేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వాలని భావిస్తోంది. అందుకే రేపోమాపో విచారణ కమిషన్ తన ప్రక్రియను మరింత స్పీడప్ చేయనుంది.ఈ నెల 19న జస్టిస్ పినాకిని చంద్రఘోష్ హైదరాబాద్ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి క్రాస్ ఎగ్జామినేషన్‌ను ప్రారంభించనున్నారు. ఈ దఫా ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులను కమిషన్ విచారించనుంది. ఆ తర్వాత ఫినిషింగ్ టచ్‌లో భాగంగా..కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా, నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన నేతలను విచారణకు పిలుస్తారని అంటున్నారు. ఈ నేపథ్యంలో గతంలో ఆర్థిక శాఖమంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్, ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావుతో పాటు, మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా విచారించాలని జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ భావిస్తోందట.మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఇరిగేషన్ మినిస్టర్ హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉంది. ఈ ముగ్గురిని విచారణ చేస్తేనే క్లారిటీ వస్తుందని కమిషన్ భావిస్తోందట. కమిషన్‌కు తమ వివరణ ఇచ్చిన ఇంజనీర్లు, స్మితాసబర్వాల్ వంటి ఐఏఎస్‌లు కూడా ఈ వ్యవహారం అంతా మంత్రులు, సీఎం స్థాయిలో జరిగిందని చెప్పారట. వారు చెప్పిన వివరాలను ముందుపెట్టి ఈ ముగ్గురు నేతల నుంచి సమాచారాన్ని సేకరించాలని కమిషన్ ఆలోచిస్తుందట.ఈ ప్రక్రియను కూడా వచ్చే నెలాఖరులోపు పూర్తి చేసి డిటేయిల్డ్ రిపోర్టును ప్రభుత్వానికి ఇవ్వాలని పినాకిని చంద్రఘోష్ కమిషన్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరెవరికి నోటీసులు రాబోతున్నాయి.? ఒకవేళ కమిషన్ పిలిస్తే కేసీఆర్, హరీశ్ రావు విచారణకు వెళ్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది.

# వైభవంగా ముసలమ్మ తల్లి జాతర

కాకినాడ, జనవరి 16,కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామంలో వేంచేసిన శ్రీ ముసలమ్మతల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి జాతర ఊరేగింపు ను భక్త జనసందోహం మధ్య కోలాహాలంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు అయిన అనసూరి వంశీకులు గరగలకు పూజా కార్యక్రమాలను నిర్వహిం చుకుని, తొలి గరగ ను తలపై ఎత్తుకుని నృత్యం చేసి జాతరను లాంఛనంగా ప్రారంభించారు. గరగలు, కాళికాదేవి నృత్యం, నాశిక్ డోల్ నృత్యం, సానిమేళం, బ్యాండ్ మేళం, మరియు బ్రహ్మాండమైన లైటింగ్తో అమ్మవారి జాతర ఊరేగింపు ఇంద్రపాలెం గ్రామ పురవీధుల గుండా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మండపేట మనోజ్ మ్యూజికల్ ఈవెంట్ ఆర్కెస్ట్రా, మరియు కోల సంబరం కార్యక్రమ మాలు కూడా ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగాయి.

# ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీలు

ఏలూరు , జనవరి 16,

మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఎక్కడ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కనపడకూడదని స్పష్టం చేశారు. ఓపీ సేవలు సరిగా అందకపోవడంపై ఆసుపత్రి వర్గాలపై అసహనం వ్యక్తం చేశారు. నడవలేని స్థితిలో ఉన్న రోగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయకపోవడంపై సిబ్బందిపై ఆగ్రహ వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఇటువంటివి పునరావతం కాకూడదన్నారు. వైద్య సేవలు అందుతున్న తీరుపై రోగులను అడిగి వివరానికి తెలుసుకున్నారు

# మళ్లీ పడిపోయిన యూరప్ జీడీపీ

న్యూఢిల్లీ, జనవరి 16

జర్మనీ ఆర్థిక వ్యవస్థ బాహ్య షాక్‌లు, దేశీయ సమస్యలతో బాధపడుతోంది. వీటిలో రెడ్ టేప్, నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉన్నాయి. దీనిని ఎలా పరిష్కరించాలో రాజకీయ నాయకులు పలుపలు విధాలుగా ఆలోచిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను ఎలా పునరుద్ధరించాలనే దానిపై భిన్నాభిప్రాయాల మధ్య తన ఆర్థిక మంత్రిని తొలగించిన తర్వాత ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నవంబర్‌లో కూలిపోయింది జర్మనీ ఆర్థిక వ్యవస్థ వరుసగా రెండవ సంవత్సరం క్షీణించింది. బుధవారం విడుదల చేసిన ప్రాథమిక అధికారిక డేటా నుండి ఈ సమాచారం అందింది. ఆర్థిక వ్యవస్థ ప్రధాన సమస్యగా ఉన్న జర్మనీ ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఈ గణాంకాలు విడుదలయ్యాయి. జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఐరోపాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2023లో తగ్గుదల తర్వాత జర్మనీ స్థూల దేశీయోత్పత్తి (ఉఆఖ) గత సంవత్సరం 0.2 శాతం తగ్గిందని ఫెడరల్ స్టాటిస్టికల్ ఆఫీస్ తెలిపింది.జర్మనీ ఆర్థిక వ్యవస్థ బాహ్య షాక్‌లు, దేశీయ సమస్యలతో బాధపడుతోంది. వీటిలో రెడ్ టేప్, నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉన్నాయి. దీనిని ఎలా పరిష్కరించాలో రాజకీయ నాయకులు పలుపలు విధాలుగా ఆలోచిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను ఎలా పునరుద్ధరించాలనే దానిపై భిన్నాభిప్రాయాల మధ్య తన ఆర్థిక మంత్రిని తొలగించిన తర్వాత ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నవంబర్‌లో కూలిపోయింది. దీని కారణంగా, ఫిబ్రవరి 23న షెడ్యూల్ కంటే ముందుగానే ఎన్నికలు జరుగుతాయి. తదుపరి ప్రభుత్వానికి నాయకత్వం వహించే పోటీదారులు ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి విరుద్ధమైన ప్రతిపాదనలను ముందుకు తెచ్చారు.

జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఎందుకు సంక్షోభంలో ఉంది?

× యూరప్‌లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీ ఈ రోజుల్లో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటోంది. దీనికి ప్రధాన కారణాలు ప్రపంచ ఆర్థిక మందగమనం, ఇంధన సంక్షోభం, అంతర్గత నిర్మాణ సమస్యలు.

× ఇంధన సంక్షోభం: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత సహజ వాయువు సరఫరాలు తగ్గాయి. ఇంధన ధరలు పెరగడం వల్ల పరిశ్రమల ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి, వాటి పోటీతత్వం తగ్గింది.

× ప్రపంచ డిమాండ్ తగ్గుదల: జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ఎగుమతులపై ఆధారపడి ఉంది. కానీ ప్రపంచ మందగమనం, చైనా వంటి ప్రధాన మార్కెట్లలో తక్కువ డిమాండ్ కారణంగా ఆటోమొబైల్, యంత్రాలు, ఎలక్ట్రానిక్స్ రంగాలు ప్రభావితమయ్యాయి.

× సరఫరా గొలుసు సమస్యలు: ఊూఎఆ-19 మహమ్మారి నుండి ముడి పదార్థాల సరఫరాలో జాప్యం, పెరుగుతున్న ఖర్చులు పరిశ్రమలను దెబ్బతీశాయి.

× జనాభా సంక్షోభం: వేగంగా వృద్ధాప్యం చెందుతున్న జనాభా శ్రమశక్తిని తగ్గిస్తోంది. కొత్త తరం కొరత, పెరుగుతున్న సామాజిక సంక్షేమ వ్యయం ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి.

× ద్రవ్యోల్బణం, వినియోగదారుల వ్యయం తగ్గుదల: ఇంధనం, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వినియోగదారుల డిమాండ్‌ను బలహీనపరిచింది.

× దీనికి పరిష్కార మార్గాలు: జర్మనీ తన ఇంధన వనరులను వైవిధ్యపరచాలి, పునరుత్పాదక ఇంధనంలో పెట్టుబడులను పెంచాలి. కొత్త సాంకేతికతలు, నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెట్టడం ద్వారా పరిశ్రమలను బలోపేతం చేయవచ్చు. అలాగే, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంటుంది. అంతర్గత డిమాండ్‌ను పెంచాల్సి ఉంటుంది...ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడానికి జర్మనీ ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక సంస్కరణలు అవసరం.

# జిల్లాలో ప్రజల అవసరాలకు ఉచిత ఇసుక రవాణా

**- రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి**

**- జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి అనుమతి**

**- నిర్దేశిత ధరకు మించి విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్**

**- ఉదయం 8 నుంచి, సాయంత్రం 5 వరకు ఇసుకకు అనుమతి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి: సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ× జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథని లోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని , వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400, సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100, పాలకుర్తి లో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500, ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

# జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ భేటీ పలు అంశాలపై సమీక్ష

ఏలూరు ఏలూరు జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం గురువారం జరిగింది. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ప్రారంభమైన సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్,జడ్పీ చైర్మన్ ఘంట పద్మశ్రీ, ఎమ్మెల్యేలు బడేటి రాధ కృష్ణయ్య,కామినేని శ్రీనివాస్,చింతమనేని ప్రభాకర్,సొంగ రాజేష్ కుమార్,పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు,ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ,జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి ,జిల్లా ఎస్పీ కె. పి.ఎస్.కిషోర్,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి పాల్గొన్నారు.

# మస్క్ చేతికి టిక్ టాక్...

న్యూయార్క్, జనవరి 16, సాంకేతిక విప్లవంలో.. రోజుకో యాప్ పుట్టుకొస్తోంది. ఇందులో వివిధ రంగాలకు చెందిన యాప్‌లు ఉంటున్నాయి. అయితే కొన్ని మాత్రమే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. అలాంటి యాప్‌లలో ఫేస్‌బుక్, వాట్సాప్, చాట్ జీపీటీ, టిక్‌టాక్ ఇలా అనేకం ఉన్నాయి.సాంకేతిక విప్లవంలో భాగంగా ఆన్‌డ్రాయిడ్‌ఫోన్ అందుబాటులోకి రావడంతో సోషల్ మీడియా యాప్స్ అనేకం పుట్టుకొస్తున్నాయి. అవసరాలకు అనుగుణంగా రోజుకో యాప్ ఆవిష్కరిస్తున్నారు. ఎవరి అవసరానికి అనుగుణంగా వారి యాప్స్ ఉపయోగిస్తుండగా కొన్ని యాప్స్ మాత్రం అందరూ వాడుతున్నార. వాటినే షోషల్ యాప్స్ అంటున్నారు. అలాంటి వాటిలో ఫేస్‌బుక్, వాట్సాప్, చాట్ జీపీటీ, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషోతోపాటు అనేక ఈకామర్స్ యాప్స్ ఉన్నాయి. అయితే ఎంటర్‌టైన్‌మెంట్ యాప్స్‌కు వచ్చే సరికి చైనా రూపొందించిన టిక్‌టాక్‌చాలా పాతది. దీనిని చాలా దేశాలు నిషేధించాయి. చైనా ఈ యాప్ సహాయంతో రహస్యంగా డేటా సేకరిస్తుందన్న ఆరోపణలు రావడంతో భారత్ కూడా టిక్‌టాక్‌ను నిషేధించింది. అమెరికాలో కూడా దీనిని నిషేధించారు. అయితే కొత్తగా అధ్యక్ష ఆధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్.. టిక్‌టాక్‌పై నిషేధం ఎత్తివేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్‌ఈ చైనా యాప్ టిక్‌టాక్‌ను కొనుగోలు చేయాలని చూస్తున్నారు. చైనాకు చెందిన బైటాడ్యాన్స్ ఆధ్వర్యంలోని టిక్‌టాక్ అమెరికా కార్యకలాపాలను కొనుగోలు చేయవచ్చనే వార్తలు వస్తున్నాయి. అమెరికాలో జాతీయ భద్రత, డేటా గోప్యతపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో బైట్యాన్స్ యూఎస్ కార్యకలాపాలు ప్రశ్నార్థకంగా మారాయి. ఈ నేపథ్యంలో టిక్‌టాక్‌ను స్థానికంగా నిషేధించినట్లు కథనాలు వస్తున్నాయి. అయితే దీనిపై తుది నిర్ణయం రాలేదు.

చైనాకు చెందిన బైటాడ్యాన్స ఆధ్వర్యంలోని టిక్‌టాక్‌ను 2025, జనవరి 19 నాటికి అమెరికాకు చెందిన ఓ కంపెనీకి విక్రయించాలనేలా గతంలో ఆంక్షలు విధించారు. లేదంటే ఈ యాప్‌పై నిషేధం విధించే అవకాశం ఉంది. ఈ నిషేధాన్ని



తాత్కాలికంగా నిలిపివేయాలంటే టిక్‌టాక్ అమెరికా ఉన్నత న్యాయస్థానాన్ని ఇటీవల అభ్యర్థించింది. 2025, జనవరి 10న వాదనలు వినడానికి న్యాయస్థానం అంగీకరించింది. తుది తీర్పు రావాల్సి ఉంది.

# కాలిఫోర్నియాలో కార్చిచ్చు...

న్యూఢిల్లీ, జనవరి16, దక్షిణ కాలిఫోర్నియా అడవుల్లో చెలరేగిన కార్చిచ్చు ప్రపంచం మొత్తాన్ని కదిలించింది. రోజులు గడిచేకొద్దీ నష్టం పరిధి కూడా పెరుగుతోంది. అక్యూవెదర్ నివేదిక ప్రకారం.. ఈ అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టం 250 నుండి 275 బిలియన్ డాలర్ల మధ్య ఉండవచ్చు. ఈ సంఖ్య చాలా పెద్దది. భారతదేశంలోని 5 మంది ధనవంతులైన బిలియనీర్ల సంపద కూడా ఇందులో ఉంది. ఇందులో ఆసియాలోని ఇద్దరు ధనవంతులైన వ్యాపారవేత్తలు గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీల పేర్లు కూడా ఉన్నాయి. కాలిఫోర్నియా అగ్నిప్రమాదం వల్ల ఎంత నష్టం జరిగి



ఉంటుందో ఇప్పటికే మీకు అర్థం అయి ఉంటుంది. అక్యూవెదర్ తన నివేదికలో ఎలాంటి డేటాను సమర్పించిందో తెలుసుకుందాం.. దక్షిణ కాలిఫోర్నియాలో మంటలు చెలరేగుతూనే ఉండటంతో అక్కడ సంభవించే నష్టం కూడా పెరుగుతోంది. అక్యూవెదర్ దాని మునుపటి నష్ట అంచనాను 250 బిలియన్ డాలర్ల నుంచి 275 బిలియన్ డాలర్ల మధ్యకు అప్ డేట్ చేసింది. గాలి చాలా వేగంగా వీస్తోందని, దీని కారణంగా మంటల వేగం, దాని ప్రభావం నిరంతరం పెరుగుతోందని అక్యూవెదర్ ప్రధాన వాతావరణ శాస్త్రవేత్త జోనాథన్ పోర్టర్ అన్నారు. ఇది ఆధునిక అమెరికా చరిత్రలో అత్యంత ఖరీదైన అగ్ని ప్రమాదాలలో ఒకటి. ఈ అగ్నిప్రమాదం లక్షలాది డాలర్ల విలువైన ఇళ్లను తగలబెట్టింది. దీని కారణంగా వెలువడుతున్న నష్టాల అంచనా గణాంకాలు చాలాగ్ర్భాంతికరంగా ఉన్నాయి.కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లోని శాంటా మోనికా నుండి మాలిబు వరకు ఉన్న ప్రాంతంలో మంటలు మండుతున్నాయని పోర్టర్ చెప్పారు. ఇది దేశంలోని అత్యంత ఖరీదైన రియల్ ఎస్టేట్‌లలో కొన్నింటిని ప్రభావితం చేసింది. వాటి సగటు ధర 200 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ. రాబోయే రోజుల్లో జరిగే ఆర్థిక నష్టాలను బట్టి చూస్తే, ఇది కాలిఫోర్నియా చరిత్రలో అత్యంత దారుణమైన కార్చిచ్చుగా మారవచ్చు.కాలిఫోర్నియా అగ్నిప్రమాదానికి ముందు, ఇతర ప్రాంతాలలో కూడా అగ్నిప్రమాదాలు సంభవించాయి. బిలియన్ డాలర్ల విలువైన నష్టాలు కనిపించిన చోట. ఈ అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టం గతంలో జరిగిన ప్రమాదాల వల్ల జరిగిన నష్టాన్ని చాలా ఎక్కువగా ఉంది. 2023 సంవత్సరంలో హవాయిలోని మౌయి ద్వీపం అడవుల్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ అగ్నిప్రమాదం వల్ల 13 బిలియన్ డాలర్ల నుండి 16 బిలియన్ డాలర్ల విలువైన నష్టం వాటిల్లింది. గత సంవత్సరం, 2024లో హెలెన్ హరికేన్ తర్వాత ఆర్థిక నష్టం 225 నుండి 250 బిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది. కాలిఫోర్నియా కార్చిచ్చు వల్ల కలిగిన నష్టాలు ఆ సంఖ్యను మించిపోయాయి.ప్రత్యేకత ఏమిటంటే కాలిఫోర్నియా అగ్నిప్రమాదం వల్ల కలిగిన నష్టం భారతదేశంలోని ఐదుగురు బిలియనీర్ల సంపదకు సమానం. ఆసియాలోని అగ్రశ్రేణి బిలియనీర్లు గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీల పేర్లు కూడా ఇందులో ఉన్నాయి. ఈ ఇద్దరితో పాటు హెచ్‌సిఎల్ టెక్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్, షాపూర్జీ పల్లోంజీ గ్రూప్‌కు చెందిన షాపూర్ మిస్త్రీ, విప్రో వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ పేర్లు కూడా ఉన్నాయి. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఈ ఐదుగురి మొత్తం నికర విలువ 268.5 బిలియన్ డాలర్లు, కాలిఫోర్నియా అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టం 250 బిలియన్ల నుండి 275 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని అంచనా.బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా డేటా ప్రకారం.. ఆసియాలో అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ సంపద 90.2 బిలియన్ డాలర్లు. ఆసియాలో రెండవ అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ 66 బిలియన్ డాలర్లు. భారతదేశంలో మూడవ అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త శివ్ నాడార్ మొత్తం నికర విలువ 44 బిలియన్ డాలర్లు. కాగా, షాపూర్ మిస్త్రీ సంపద 38.5 బిలియన్ డాలర్లు. విప్రో వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ నికర విలువ 29.8 బిలియన్ డాలర్లు

# పథకాలకు 30 వేల కోట్లు...
# నిధులు ఎలా... 26 టెన్షన్

హైదరాబాద్, జనవరి 16, 26 జనవరి. ఈ డేట్ గుర్తొస్తేనే కంగారు పడుతోందట కాంగ్రెస్ సర్కార్. గణతంత్ర్య దినోత్సవం, రాజ్యాంగం అమలైన రోజైన జనవరి 26 నుంచి పలు కీలక పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి. రైతు భరోసా, ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మూడు పథకాలకు వేల కోట్ల రూపాయలు అవసరం ఉండగా ప్రభుత్వ ఖజానాలో మాత్రం అంత డబ్బు లేదట.కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారెంటీల అమలుతో పాటు ఉద్యోగుల జీతాలు–పెన్షన్లు, రోటీన్‌గా జరిగి అభివృద్ధి సంక్షేమ పథకాలకే నిధులు సరిపోవడం లేదట. పైగా గత ప్రభుత్వాలు చేసిన అప్పులకు వడ్డీలు, నెలవారి వాయిదాలు చెల్లించే సరికే కాంగ్రెస్ సర్కార్‌కు తలప్రాణం తోకకు వస్తోందట.రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలను ఇస్తామని ప్రకటించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగా భూములన్నింటికీ కాకుండా వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇస్తామంటున్నారు. ఆ లెక్కన చూసుకున్నా తెలంగాణలో దాదాపు కోటీ 40లక్షల ఎకరాల భూములు వ్యవసాయ యోగ్యంగా ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.అంటే రైతు భరోసా మొదటి విడత జనవరి 26 ప్రారంభిస్తే ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున దాదాపు కోటీ 40లక్షల ఎకరాలకు దాదాపు 8,400 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది.ఇక జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో మొత్తం 1.16 కోట్ల కుటుంబాలు ఉన్నాయని నిర్వహించిన ఇంటింటి సర్వేలో తేలింది. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.తెలంగాణలో మొత్తం 53 లక్షల మందికి ఉపాధి హామీ గుర్తింపు కార్డులున్నా, వారిలో 32 లక్షల మంది మాత్రమే రోజూ కూలీ పనులకు వెళ్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయట. ఈ కార్డుదారుల్లో దాదాపు 22 లక్షల మందికి భూమి లేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వీరికి రైతు భరోసా కింద మొదటి విడతలో 6వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తే 1,320 కోట్ల రూపాయలు అవసరం అవుతాయి.రైతు కూలీలను అర్హులుగా గుర్తించే విషయంలో డైలమాలో ఉందట సర్కార్. ఉపాధి హామీ కూలీల్లో సగం మందిని తప్పిస్తే వారిలో వ్యతిరేకత వస్తుందని, దాని ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని రేవంత్ సర్కార్ భావిస్తోందట. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలుగా ఉన్న రైతు కూలీలు 46 లక్షల మందికి ఏడాదికి 12 వేల చొప్పున చెల్లిస్తే 5వేల 200 కోట్లు అవసరం అవుతాయి. అంటే మొదటి విడతలో 6వేల చొప్పున ఇచ్చి 2వేల 600 కోట్లు కావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులను చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదంటున్నారు అధికారులు.

ఇక జనవరి నెలాఖరు నుంచి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం తెలంగాణలో దాదాపు 84 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల ఆర్థిక సాయంలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయల చొప్పున చెల్లించినా 5 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. అంటే రైతు భరోసాకు 8వేల 400 కోట్లు, రైతు కూలీలకు 1,320 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు 5వేల కోట్లు..మొత్తం కలిపి దాదాపు 15 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. ఇక జనవరి 26 తర్వాత నాలుగు రోజులకే ఫిబ్రవరి 1న ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు మరో 4వేల 500 వేల కోట్లు కావాలి. అంటే తెలంగాణ సర్కార్‌కు ప్రస్తుతం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు అవసరం.ప్రజల్లో నమ్మకం పోతుందని, ప్రతిపక్షాలకు అస్త్రంగా మారతామనే ఆందోళన..ఇక రోటీన్‌గా జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూడా డబ్బులు కావాల్సిందే. అందుకే జనవరి 26 వస్తోందంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం కంగారు పడుతోందట. ఈ నేపథ్యంలోనే ఖాజానాను నింపుకునేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.ఏడాది కాలంగా నానుతూ వస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను జనవరి 26న ప్రారంభించకపోతే ఇటు ప్రజల్లో నమ్మకం కోల్పోవడంతో పాటు, ప్రతిపక్షాలకు అస్త్రంగా మారుతామని రేవంత్ సర్కార్ ఆందోళన చెందుతోందట.ఎలాగైనా ఖజానాకు 20 వేల కోట్ల రూపాయలను జమచేసి మాటిచ్చినట్లు ఆయా పథకాలను అమలు చేసి తీరాల్సిందేనన్న పట్టుదలతో ఉన్నారట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మరి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను సమీకరించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందా లేదా తెలియాలంటే జనవరి 26వరకు వెయిట్ చేయాల్సిందే.

# నాలుగు పథకాలపై జిల్లా కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 16,

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన వివరాలు లబ్ధిదారుల జాబితాను ఈనెల 21వ తేదీ నుండి నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26వ తేదీన ప్రారంభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తగు కార్యాచరణపై జిల్లా కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏ విధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని, సాగుయోగ్యంకానిభూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించాలని అన్నారు. సంయుక్త సందర్శనలు నిర్వహించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని సి.ఎస్ తెలిపారు.రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారుల ముసాయిదా జాబితా ను గ్రామాలలో ప్రదర్శించాలనిఅన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో, గ్రామపంచాయతీల వారిగా, పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారిగా సభలు నిర్వహించాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, లబ్ధిదారుల జాబితా ఎంపిక, డాటా ఎంట్రీ, క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు.

ఇప్పటివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక శ్రద్ధని సి.ఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా అమలయ్యేలా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు.

ఈ టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శిడి.ఎస్. చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# మొన్న కివీస్... నిన్న ఆసీస్...
# టీమ్ ఇండియాను వెంటాడుతున్న ఫెయిల్యూర్స్...

ముంబై, జనవరి 16, (సెంచరీలు సరే టీమ్ స్పిరిట్ ఏమైపాయె? టీం ఇండియాలో స్పిరిట్ కొరవడిందా? ఆస్ట్రేలియాలో ఘోర పరాజయం.. నితీష్‌కుమార్ రెడ్డి మెరుపులు తప్ప చెప్పుకోవడానికేదైనా వుందా? మనోడు సత్తా చాటాడు. మరి స్టారాధిస్టార్ క్రికెటర్ల ప్లాప్ షోకు కారణాలేంటి? బోర్డ్ –గవాస్కర్ ట్రోఫీ ఆసీసు కైవసం చేసుకుంది. రికార్డుల రారాజులున్న టీమ్ ఇండియాకు ఇంత పేలవ పరిస్థితి ఎందుకని? ఆసీస్‌లోనే కాదు అంతకు ముందు హోమ్‌టౌన్‌లో కివిస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లోనూ అదే తీరు. మనోళ్లు ఫెయిల్.. సిరీస్ న్యూజీలాండ్ పరం. బౌండరీలు.. సిక్సర్లు బాదుతూ సెంచరీలు కొట్టే హేమాహేమాలున్నా సరే టీం ఇండియా ఎందుకని పరాజయపథంలో వుంది. కారణం.. కోచ్‌కు ప్లేయర్లకు మధ్య గ్యాప్ ఏర్పడ్డమా? రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వైఖరినా? గంభీర్ మోనార్క్‌లా వ్యవహరించారా? ఇలా ఎన్నెన్నో చర్చలతో రచ్చ పబ్లిక్ డొమైన్‌లోకి రానే వచ్చింది.సీనియర్లు కొత్త వాళ్లతో కలిసిపోవడం లేదని.. స్టార్ ప్లేయర్స్ తమకు ఫలనా హోటల్‌లోనే బస ఏర్పాటు చేయాలని పట్టుపట్టారని.. కొందరు ఆటగాళ్ల గొంతెమ్మ డిమాండ్లు, హెడ్ వెయిట్ వైఖరితో హెడ్ కోచ్ గంభీర్‌కు చిర్రెత్తిందని.. డ్రెస్సింగ్ రూమ్‌లోకి ఫ్యామిలీ మెంబర్స్‌ను అనుమతించకపోవడం వల్లే సీనియర్లకు కోపం తెప్పించిందని.. ఇలాంటి టీమ్‌ను ఇస్తారా? అని చీఫ్‌సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు, గంభీర్‌కు మధ్య అంతర్యుద్ధం రాజుకుందని ఇలా రకరకాల ముచ్చట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి.. కొడుతూనే ఉన్నాయి.టీమ్ ఇండియాలో సఖ్యత కొరవడిందనేది ఉహాగానాలా.. ఉతుత్తి ప్రచారాలా.. నిజంగానే అవన్నీ నిజమా. నిప్పులేనిదే పొగరాదు. ఆస్ట్రేలియా టూర్‌లో చెత్త ఆట.. చిత్తు ఓటమిపై బీసీసీఐ రివ్యూ నిర్వహించింది. దాంతో టీం ఇండియాలో స్పిరిట్ కొరవడిందని.. లుకలుకలు ఉన్నాయనే క్లారిటీ వచ్చేసిందనేది విశ్లేషకుల మాట. కొందరు సీనియర్లు కావాలని తనకు సహకరించడంలేదని గంభీర్ వాపోయినట్టు తెలుస్తోంది. ఎట్ ది సేమ్ టైమ్ గంభీర్ వ్యవహార శైలిపై సీనియర్లు గుర్రుగా వున్నారట. ఇవన్నీ కాదన్నట్టు మరో రకమైన చర్చ రచ్చగా మారింది. ప్రతిభ వున్న సరే అంబటి రాయుడిలాంటి వాళ్లకు టీమ్‌లో చోటు దక్కకపోవడానికి కారణం కొందరు సీనియర్లు, వాళ్లకు వంతపాడే సెలక్టర్లే అనే విమర్శలు ఉండనే ఉన్నాయి. కానీ టీమ్ ఇండియాలో లుకలుకలపై బీసీసీఐ ఎలాంటి కామెంట్ చేయలేదు. ఆల్ ఈజ్ వెల్ అని కవర్ డ్రైవ్ చేస్తుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ?గంభీర్‌కు కొరకాని కొయ్యలుగా మారారా? టీమ్‌ను నడిపించడంలో గంభీర్ ఆశించినంత సక్సెస్ కాలేదా? తాజా పరిణామాల నేపథ్యంలో మార్పులు తప్పవని బీసీసీఐ అల్రెడీ వార్నింగ్ బెల్ కొట్టిందనే ప్రచారం జరుగుతోంది. ఆధిపత్యం, మనస్పర్ధతలు పక్కన పెట్టిన ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కలిసి కట్టుగా వుంటారా? ఛాంపియన్స్ ట్రోఫీ వరకు వెయిట్ చేసి ఆ తరువాత వేటు ప్రక్రియకు బీసీసీఐ సిద్ధం అవుతుందా? ఇలా ఎన్నెన్నో చర్చలు జరుగుతున్నాయి.


## వాస్తవాలనే నివేదించండి?
## మా మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు: మంత్రి సీతక్క

హైదరాబాద్అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని మంత్రి సీతక్క అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయండి. మీ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోండి. నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలి. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని అన్నారు.

శాఖపరంగా వాస్తవాలనే నివేదించండి. మా మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు. అధికారులు, అమాత్యులు వేరు వేరు కాదు. మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దు. ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దు. మీ కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరపండి, వారి సమస్యలను పరిష్కరించండి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. రూ. 300 కోట్ల నరేగా బిల్లులను నిన్న విడుదల చేశాం. మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను విడుదల చేశాం.

# కాగల కార్యం తీరిస్తున్న కౌశిక్ రెడ్డి

కరీంనగర్, జనవరి 16, కాగల కార్యం కౌశిక్ రెడ్డి తీర్చుతుంటే.. రేవంత్ రెడ్డి ఎందుకు తొందర పడుతున్నట్టు?ఇప్పటికే చాలా అరెస్టులు జరిగిపోయాయి.. మున్ముందు జరిగే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఉపయోగం లేదు. భారత రాష్ట్ర సమితికి జరిగిన నష్టం కూడా లేదు. ఇలా అరెస్టు జరుగుతుంటే.. అలా బెయిల్ వచ్చేస్తోంది. అంత వీక్ గా పోలీసులు కేసులు పెడుతున్నప్పుడు.. ప్రభుత్వం ఇంత హంగామా చేయడం నిజంగా ఎందుకని ప్రశ్న సగటు కాంగ్రెస్ కార్యకర్త నుంచి వినిపిస్తోంది.: ప్రస్తుత ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న తీరు.. వారు బెయిల్ మీద బయటికి వస్తున్న తీరు ఒకింత హైడ్ అండ్ సీక్ గేమ్ ను తలపిస్తోంది. సహజంగా ఈ పరిణామాన్ని ప్రజల్లో సానుభూతిగా మలచుకోవడానికి భారత రాష్ట్ర సమితి రకరకాల ప్రయత్నాలు చేస్తోంది.. అందువల్లే జనంలోకి అక్రమ కేసులు అంటూ బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. ఈ కేసులతో తమకు ఏమి కాదని గులాబీ నేతలకు కూడా తెలుసు. కాకపోతే వారికి కావాల్సింది ప్రచారం.. ప్రజల్లో పెంచుకోవలసిన ఇమ్యూనిటీ.. దానివల్లే తాము బలపడతామని వారికి కూడా తెలుసు.. అందువల్లే ప్రభుత్వం పెట్టే ఏ చిన్నపాటి కేసునైనా సరే గులాబీ నేతలు పెద్దగా ప్రచారం చేసుకుంటున్నారు. సొంత మీడియా, సోషల్ మీడియాలో యోధులు లాగా ప్రజెంట్ చేసుకుంటున్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 13 నెలలు దాటిపోయింది. ఈరోజుకు కూడా గులాబీ అగ్ర నేతలు కేటీఆర్, హరీష్ రావు, కవితను ఫిక్స్ చేసే ఒక కేసును కూడా గట్టిగా పెట్టలేకపోయాడు.. ఆరోపణల వరకు మాత్రమే పరిమితమవుతున్న ఆయన.. ఏ కేసులను బలమైన సాక్ష్యాలను బయట పెట్టలేకపోయారు. అందువల్లే లొట్ట పీస్ కేసు అని కేటీఆర్ అంటున్నాడు. ఏం పీక్కుంటావో పీక్కో అంటూ సవాల్ విసురుతున్నాడు. ఉదాహరణకి ఫార్ములా కేసు తీసుకుంటే.. గవర్నర్ ఆల్రెడీ పర్మిషన్ ఇచ్చారు. ఇందులో ఏసీబీ, ఈడీ ఎంటర్ అయింది. ఈ కేసు వల్ల కేటీఆర్ కు ఏమీ కాదని.. గ్రీన్ కో విరాళాల గురించి కాంగ్రెస్ సోషల్ మీడియాలో మొత్తుకుంటున్నప్పటికీ.. పెద్దగా అందులో కేటీఆర్ బుక్ అయ్యే అవకాశం లేదు. మహా అయితే కొద్దిరోజులపాటు కేటీఆర్ జైల్లో ఉంటాడు.. అంతే అంతకుమించి ఏమీ ఉండదు. మరోవైపు ఎన్నికల బాండ్లు చట్టబద్ధమైనప్పుడు.. గ్రీన్ కో కంపెనీ పై ప్రభుత్వం తీసుకునే చర్యలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరం.క్యాబినెట్ ఆమోదం లేకుండానే.. సర్కారు సమ్మతి తెలపకుండానే నిధులు ఇచ్చారనే విషయంపై కేసు పెట్టారు. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా ఇందులో ప్రవేశించింది. కానీ విధానపరమైన లోపాలు వేరు.. అవినీతి అనేది వేరు.. ఈ కేసులో అవినీతిని నిరూపించడం చాలా కష్టమని అధికారులు అంటున్నారు.. కవిత మీద ఆమధ్య ఢిల్లీ మద్యం ముడుపుల కేసు నమోదయింది. చివరికి ఆమెకు బెయిల్ వచ్చింది. అయితే అన్ని రోజులు ఆమె జైల్లో ఉండడం రేవంత్ ఘనత కాదు.. కానీ ఆ కేసు తర్వాత.. బెయిల్ మీద వచ్చి విడుదలైన తర్వాత కవిత మరింత బలోపేతమైంది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో తిరుగుతోంది. ఇలా కేసులు పెట్టడం ద్వారా గులాబీ



నేతల మీద క్షేత్రస్థాయిలో ప్రజల్లో సానుభూతి పెరుగుతుంది అంటే.. ఈ ప్రశ్నకు సమాధానం లభించడం కష్టమే.ఉదాహరణకు పాడి కౌశిక్ రెడ్డి ఉదంతాన్ని పరిగణలోకి తీసుకుంటే.. పోలీసులు అరెస్టు చేసి హడావిడి చేశారు.. అత్యంత వీక్ గా రిమాండ్ రిపోర్ట్ రెడీ చేశారు. ఈ మాత్రం దానికి రచ్చ రచ్చ చేశారు.. బెయిల్ ఇచ్చే కేస్ అయితే.. ఎందుకు అరెస్ట్ చేశారో పోలీసులకే తెలియాలి. కౌశిక్ రెడ్డి దారుణంగానే మాట్లాడుతున్నాడు. దురుసుగా వ్యవహరిస్తున్నాడు. అలాంటి వాళ్ళ జోలికి రేవంత్ వెళ్లకపోవడమే మంచిది. ఐనా కాగల కార్య కౌశిక్ రెడ్డి తీర్చుతుంటే రేవంత్ రెడ్డి తొందరపడటం నిజంగా హాస్యాస్పదం. స్థూలంగా చెప్పాలంటే నేటికి రేవంత్ రెడ్డికి అధికారుల మీద పట్టు దొరకలేదు. ఎప్పటికప్పుడు కేసులు వివరాలు గులాబీ నేతలకు వెళ్లిపోతున్నాయి. ఈ లెక్కన చూస్తే రేవంత్ ఎలాంటి అడుగులు వేసినా.. కష్టమే.. ఎందుకంటే ఇంటిగుట్టు లంకకు చేటు.

# 26 నుంచి రేషన్ కార్డులు

హైదరాబాద్, జనవరి 16, తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీ.. ఎవరికి వస్తాయి? ఎవరికి రావంటే..కొత్త మార్గదర్శకాలు ఇవీతాజాగా తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ నెల 26 నుండి పౌర సరఫరాల శాఖ-ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేయబడతాయి. దీనితో, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న



ఫిర్యాదులను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసిందనే చెప్పాలితెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి కొన్ని సంవత్సరాలు అయింది. గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేయలేదు. దీనితో కనీసం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా రేషన్ కార్డులు వస్తాయని కార్డు లేని వారు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొత్తగా పెళ్లైన వారు, కుటుంబాలు విడిపోయిన వారు చాలా కాలంగా రేషన్ కార్డుల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. రేషన్ కార్డులు దాదాపు అన్ని ప్రభుత్వ పథకాలకు అనుసంధానించబడటంతో, దీనికి ప్రాముఖ్యత పెరిగింది. ఈ సందర్భంలో నిన్న పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రకటించారు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ నెల 26 నుండి పౌర సరఫరాల శాఖ-ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేయబడతాయి. దీనితో, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసిందనే చెప్పాలి. క్యాబినెట్ సబ్-కమిటీ సిఫార్సుల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను క్షేత్ర ధృవీకరణ కోసం జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపుతారు. మండల స్థాయిలో, యూఎల్బీలోని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యత వహిస్తారు. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శించి, చదివి చర్చించి, ఆపై ఆమోదిస్తారు. ఆహార భద్రతా కార్డులలో సభ్యుల చేర్పులు, మార్పులు చేయబడతాయి. ఈ నెల 26 నుండి అర్హత కలిగిన కుటుంబాలకు పౌర సరఫరాల శాఖ కొత్త ఆహార భద్రతా కార్డులను జారీ చేస్తుంది. హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల అమలుపై అధికారులతో చర్చించారు. ఇందులో కొత్త రేషన్ కార్డులపై కీలక విషయం వెల్లడించారు. ముఖ్యమైన తేదీలను వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల కోసం జనవరి 16 నుండి 20 వరకు తెలంగాణ అంతటా ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. 21 నుండి 24 వరకు గ్రామ, వార్డు సమావేశాల్లో లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ఉంచి, ప్రజల అభిప్రాయం తీసుకుంటామన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన వెల్లడించారు. రేషన్ కార్డు దరఖాస్తులకు గతంలో ఉన్న నిబంధనలే వర్తిస్తాయని ఆయన అన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ పోరుబాట

హైదరాబాద్, జనవరి 16, ( ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీతోపాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిర్ణయించింది. విభజన చట్టం ప్రకారం ఏదైనా నదిపై ప్రాజెక్టు నిర్మించాలంటే పొరుగు



రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని అది ఇవ్వకుండానే ప్రాజెక్టు ప్రకటన చేశారని ఆగ్రహంతో ఉంది తెలంగాణ.బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాల మధ్య తాజా వివాదానికి కారణమయ్యేలా ఉంది. దీనిపై పోరాటం చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నదుల అనసంధానం చేస్తామని ఇప్పటికే ప్రటించిన చంద్రబాబు ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించారు. తమను సంప్రదించకుండా ఇలా ప్రాజెక్టు ప్రకటించడంపై అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై కేంద్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమైంది. ఏపీ చేపట్టే నదుల అనుసంధాన ప్రాజెక్ట్ బనకచర్లపై అభ్యంతరం చెబుతూ కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఘాటైన లేఖ రాయాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎందుకు అభ్యంతరం చెబుతోంది... అనే వివరాలు తెలియజేస్తూ లేఖలు రాయాలని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు చేపడితే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీసహా పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని ఏపీ పునర్విభజన చట్టం స్పష్టం చేస్తోందని అంటోంది తెలంగాణ. ఇదే విషయాన్ని లేఖలో రాయాలని నిర్ణయించారు. నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి బనకచర్లపై అభ్యంతరం తెలియజేస్తూ లేఖ రాయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. కృష్ణా నదీ జలాల విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తి వద్దని సూచించారు. ట్రైబ్యునల్స్‌లో గట్టి వాదనలు వినిపించాలని స్పష్టంచేశారు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3 ప్రకారం జలాలు కేటాయించేలా వాదించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ముప్పు అంశంపై కూడా హైదరాబాద్ ఐఐటీతో చేయిస్తున్న స్టడీ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు, వాటి అనుమతుల విషయంలో ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.

## ఈ నెల ఆఖరు వరకు జియోటాగ్ లేని మగ్గాలకు నెంబర్ ఇవ్వండి చేనేత జౌళి శాఖ కమిషనర్

హైదరాబాద్: రాష్ట్రం లో చేనేత మరియు మర నేత కార్మికులకు ఇప్పటివరకుజియోటాగ్ లేని మగ్గాలకు నెంబర్ఇవ్వాలని కోరుతూ ఉన్నాను.ఫిబ్రవరి 1 నుండి రాష్ట్రం లో చేనేత పథకాలు అమలు అవుతున్న నేపథ్యంలో అందరుచేనేత కార్మికులు లబ్ధి పొందే అవకాశం కల్పించాలని తెలంగాణ చేనేత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ కమిషనర్ కోరుతూ ఉన్నానుజిల్లాల్లో చేనేత మరియు జౌళి శాఖ అధికారుల దగ్గరకు వెళితేపై నుండి ఆర్డర్స్ రాలేదని చెబుతున్నారుచేనేత కార్మికులు అనేక పర్యాయాలు దరఖాస్తు చేసినప్పటికీ జిల్లా అధికారులుమగ్గాల విచారణకు గ్రామాలకురావడం లేదునేను స్వయంగా చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకలసిన సందర్భం లో మగ్గం ఉన్న ప్రతి కార్మికునికి జియో టాగ్ విధానం అమలు చేస్తామని అది నిరంతర ప్రక్రియఅని తెలియ చేయడం జరిగిందిఅధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తున్నారుమీ దృష్టికి తీసుకు వస్తున్నానుఈ నెల ఆఖరు వరకు జిల్లాలఏడి ఆఫీస్ లో పెండింగ్ లో ఉన్నదరఖాస్తులకు వెంటనే విచారణ చేసి నంబరింగ్ ఇవ్వాలని కోరుతూ ఉన్నానురాష్ట్రం మీ గణాంకాల ప్రకారం 38వేలు మాత్రమే చేనేత వృత్తి పై ఉన్నారని వీరికే చేనేత పథకాలుఅంద నున్నాయని జిఓ లో తెలిపారు.ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల పైన జియో టాగ్ లేని మగ్గాలుఉన్నాయికావున వేము మా కమిటీ పక్షానకోరుతూ ఉన్నానుచేనేత పథకాలు అందరికీ లబ్ధి చేకూరే విధంగా కార్యాచరణ: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ప్రణాళిక అమలు చేయాలనికోరుతూ ఉన్నాను.

## శంషాబాద్‌లో రవాణా శాఖ అధికారుల దాడులు

ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. వరుస దాడులతో ట్రావెల్స్ బస్సుల యజమానులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు.మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘిస్తున్న బస్సులపై కేసులు నమోదు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులపై దృష్టి సారించారు.కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, కన్యాకుమారి, కర్ణాటక, బెంగుళూరు, ఆంధ్రప్రదేశ్, గోవాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు తనిఖీలు చేస్తున్నారు. తెలంగాణ


## అరెస్ట్ చేస్తున్నారు... వదిలేస్తున్నారు... కేటీఆర్ కు సేమ్ ఫార్ములా

హైదరాబాద్, జనవరి 16 ( తెలంగాణ పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారో .. లేకపోతే వ్యూహం లేక వ్యవహరిస్తున్నారో బీఆర్ఎస్ నేతలకు అర్థం కావడం లేదు. కొన్ని కేసుల్లో బీఆర్ఎస్ నేతల్ని అరెస్టు చేస్తున్నారు.కానీ వారిని జైలుకు పంపడం లేదు. వారిపై బెయిలబుల్ సెక్షన్లు మాత్రమే పెడుతున్నారు. దాంతో రిమాండ్ కు పంపేందుకు జడ్జిలు తిరస్కరించి బెయిల్ ఇస్తున్నారు. ఇలా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డిని చాలా సార్లు అరెస్టు చేశారు.కానీ బెయిలబుల్ సెక్షన్లే పెట్టారు.అరెస్టు చేసిన అన్ని సార్లు బయటకు వచ్చారు. ఓ సారి ఎర్రోళ్ల శ్రీనివాస్ నూ అరెస్టు చేశారు ఆయనకు బెయిల్ ...రిమాండ్ కు వెళ్లకుండానే లభించింది. ఎర్రోళ్ల శ్రీనివాస్, పాడికౌశిక్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పేరుతో కాస్త దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పాడికౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్ లోనే హంగామా చేశారు. పోలీసు అధికారులతో దురుసుగా ప్రవర్తించారు. తర్వాత కరీంనగర్‌లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తోనూ అంత కంటే ఎక్కువగా ప్రవర్తించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ కూడా అలాగే చయడంతో అరెస్టు చేశారు. వీరెరిపైనా కఠినమైన సెక్షన్లు పెట్టలేదు. కానీ అరెస్టులు చేశారు. అలాంటి సెక్షన్లతో రిమాండ్‌కు పంపరని ఆ పోలీసులకు తెలియదా అంటే.. తెలియదని ఎలా అనుకోగలం. మరి ఎందుకు అలా చేస్తున్నారు ?. ఇదే సందేహం బీఆర్ఎస్ నేతలకూ వస్తోంది. తమను జైలుకు పంపాలంటే పెద్ద విషయం కాదు కానీ ఎందుకు ఇలా చేస్తున్నారని అనుకుంటున్నారు. పాడి కౌశిక్ రెడ్డి రాజకీయ వ్యవహారశైలి భిన్నంగా ఉంది. ఆయన నేరుగా ముఖ్యమంత్రిని ధూషిస్తున్నారు. ఇతర వ్యవహారాల్లో దాడులకు తెగబడినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇలా ఓ ముఖ్యంత్రిని దూషిస్తే..ఏదో ఓ కేసులో అరెస్టు చేయడం పెద్ద విషయం కాదు.



అలా చేస్తారని తెలిసిక కూడా పాడి కౌశిక్ రెడ్డి దూకుడుగా ఉంటున్నారు. అంటే కాంగ్రెస్ ను రెచ్చగొడుతున్నారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ నేతలు.. పాడికౌశిక్ రెడ్డి కలిసి..అరెస్టుల కోసం వ్యూహం పన్నినట్లుగా భావిస్తున్నారు.అందుకే అరెస్టులు చేస్తున్నారు కానీ జైలు వరకూ వెళ్లనీయడం లేదని.. ఆ తర్వాత జరిగే రాజకీయానికి అవకాశం లేకుండా చేస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. ఇదే ప్లాన్ ను రేవంత్ ప్రభుత్వం కేటీఆర్ విషయంలోనూ పాటిస్తోంది. ఎన్నో రోజులుగా ఇదిగో కేటీఆర్ అరెస్టు..అదిగో కేటీఆర్ అంటున్నారు కానీ ఇప్పటి వరకూ అరెస్టు చేయలేదు. కేటీఆర్ ను అన్ని రకాల న్యాయపరమైన అవకాశాల్ని ఉపయోగిచుకునేలా చేశారు. చివరికి సుప్రీంకోర్టులోనూ ఆయనకు ఊరట లభించలేదు. ఎప్పుడు అరెస్టు చేస్తారోనని కేటీఆర్ కూడా వెయిటింగ్ చేస్తున్నారు.దానికి తగ్గట్లుగా రాజకీయం చేసేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేసుకుందని చెబుతున్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా రిలీఫ్ ఇవ్వకపోవడంతో ఆయనను అరెస్టు చేయడానికి ఎలాంటి ఆటంకాలు లేవు.కానీ ఎప్పుడు అరెస్టు చేస్తారన్నది సస్పెన్స్ గానే ఉంది. మొత్తంగా కాంగ్రెస్ సర్కార్ అరెస్టుల వల్ల పొలిటికల్ లాస్ లేకుండా... ఇతరులకు పొలిటికల్ గెయినింగ్ లేకుండా చూసేలా వ్యూహం పన్నుతోందని అనుకోవచ్చు.

## వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన డిఎంహెచ్వో



ములుగు జిల్లా (ప్రతినిధి, జనవరి 16 భారత శక్తి) : ఫిబ్రవరి మాసంలో నిర్వహించనున్న మినీ మేడారం జాతరకు వచ్చే భక్తుల కోసం ఉచిత వైద్య శిబిరం పనుల ఏర్పాట్లను పరిశీలించిన ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. గోపాలరావు. గురువారం మేడారం జాతరను సందర్శించి టీటీడీ కళ్యాణ మండపం గురించి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్. చంద్రకాంత్, ఇన్చార్జి డెమో సంపత్, డి ఈ ఓ కిరణ్ , హెల్త్ అసిస్టెంట్ తిరుపతయ్య 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల ప్రీమియర్ లీగ్ విజేత గుడిపేట్ టైటన్స్ విజేతలకు ట్రోపిని అందజేసిన అంజనీపుత్ర యాజమాన్యం

మంచిర్యాల, జనవరి 16(భారత శక్తి): మంచిర్యాల ప్రీమియర్ లీగ్ విజేత గా గుడిపేట్ టైటన్స్ నిలిచింది. శివాజి గ్రౌండ్ మంచిర్యాల లో గత పది రొజుల నుండి జరగుతున్న ఎంపీల్ సీజన్ 2 క్రికెట్ పోటీలలో బాగంగా ఈ రోజు స్ ర్ ఛ్ ( ఎన్టీఆర్ ) నగర్ %జం% గుడిపేట్ టైటన్స్ ల మద్య ఫైనల్ మ్యాచ్ లో విజేతలుగా జి టీ, రన్నర్స్ గా స్ ర్ ఛ్ ఎన్టీఆర్ నగర్ లు నిలవగా గెలిచిన వారికి 1 ,00 ,000 /- ఒక లక్ష రూపాయల ప్రైజ్ మనీ ను మరియు ట్రోఫీ ని అంజనీపుత్ర అధినేత గుర్రాల శ్రీదర్, ఎండీ పిల్లి.

రవి చేతుల మీదుగా అందజేయడం జరిగింది , రన్నర్స్ గా గెలిచిన వారికి వసుధ హాస్పిటల్ సన్నీ పటేల్ కెల్విన్ హాస్పిటల్ కొమ్ము శ్రీనివాస్, ఉదారి చంద్రమోహన్ గౌడ్ చేతుల మీదుగా 50 వేల రూపాయల నగదు బహుమతిని ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా గుర్రాల శ్రీదర్, పిల్లి. రవి లు మాట్లాడుతూ ఐపీల్ తరహాలో ఇంత మంచి టోర్నమెంట్ నిర్వహించిన గురూస్ క్రికెట్



అకాడమీ నిర్వాహకులు దుర్గా ప్రసాద్,బింగి శివకిరణ్ , వైద్య ప్రశాంత్ , శ్రీనివాస్ , బొంతల శివ , కోకాకోలా లక్ష్మణ్ , సంతోశ్ లను అభినందించడం జరిగింది .ఈ కార్యక్రమం లో అంజనీపుత్ర ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషణ్ , కాసర్ల సదానందం, డైరెక్టర్లు పాల్గొన్నారు .

## ఆ నాలుగు మండలాలకు మహర్ధశ

హైదరాబాద్, జనవరి 16, హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టాయి. మరికొన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలు గణనీయమైన అభివృద్ధిని సాధించాయి. నగర విస్తరణలో భాగంగా రేవంత్ సర్కార్ ఫోర్త్ సిటీ పేరుతో ఫ్యూచర్ సిటీని ప్లాన్ చేస్తోంది. అందుకు సంబంధించిన కార్యచరణ ప్రారంభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐటీ సంస్థలు, పరిశ్రమలను స్థాపించేందుకు సర్కార్ శరవేగంగా ప్రణాళికలను రెడీ చేస్తోంది. ఫోర్త్ సిటీ చుట్టూ వీటిని ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను సేకరించేందుకు ఇప్పటికే రెవెన్యూ అధికారుల కసరత్తు చేస్తున్నారు.రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ఆరు మండలాల్లో ఈ పరిశ్రమలు స్థాపించనున్నారు. ఔటర్‌కు సమీపంలోని కొన్ని, ఎయిర్‌పోర్టుకు దగ్గరగా మరికొన్ని ప్రాంతాలను ఇప్పటికే అధికారులు పరిశీలించారు. ఆరు మండలాల్లో కొన్ని గ్రామాలను సూత్రప్రాయంగా ఎంపిక చేశారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు స్థలాలిచ్చి ఇప్పటికీ కార్యకలాపాలు కొనసాగించకపోతే వాటిని వెనక్కితీసుకునేందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రెవెన్యూ అధికారులు నిర్ణయించారు. ఫోర్త్ సిటీకి పదిహేను కిలోమీటర్ల విస్తీర్ణంలో కొత్తగా పరిశ్రమలు, టెక్స్‌టైల్ హబ్‌లను ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీపంలో ఫాక్స్‌కాన్ సంస్థ ఆపిల్ ఫోన్ విడిభాగాల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే షాబాద్ మండలంలో ఎలక్ట్రిక్ ఈవీ బస్సుల తయారీ, టెక్స్‌టైల్స్ పరిశ్రమలు ఇప్పటికే తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. కొత్తగా ఆయా ప్రాంతాల్లో ఐటీ, పరిశ్రమల హబ్‌లతో పాటు ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూషన్స్, గేమింగ్ జోన్స్, రెస్టారెంట్లను ప్రారంభిస్తే రానున్న నాలుగైదేళ్లలో అక్కడ కూడా అభివృద్ధి వేగవంతమవుతుందని అధికారులు భావిస్తున్నారు.చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, మేడ్చల్, ఘట్‌కేసర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం మండలాల పరిధుల్లో ప్రభుత్వ స్థలాల వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. ఒక్కో ప్రాంతంలో కనీసం 1000 ఎకరాలు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. సెజ్ తరహాలో ఒకేచోట 200, 300 ఎకరాలు సేకరించాలని భావిస్తున్నారు. పరిశ్రమలు, ఐటీ సంస్థలకు సమీపంలో ప్రభుత్వ స్థలాలను అభివృద్ధి చేస్తే అక్కడ ఉద్యోగులు, కార్మికులు నివాసముండేందుకు వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు. ఐటీ సంస్థలు, పరిశ్రమల స్థాపన కోసం ప్రభుత్వం కేటాయించే భూములు అన్ని అవసరాలకు అనుకూలంగా ఉండేలా అధికారులు చూస్తున్నారు. కాగా, పైన చెప్పిన ఆరు మండలాల్లో ఐటీ సంస్థలు, పరిశ్రమలు వస్తే వాటికి మహర్దశ పట్టనుంది. ఊహించనంతగా అభివృద్ధి జరుగుతుంది.

## మైనారిటీస్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చేరుటకు దరఖాస్తు చేయాలి: జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 16:తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా లోని ఏడు తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చేరుటకు ఆన్లైన్ లో దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ జనవరి 18 నుండి మొదలై ఫిబ్రవరి 28 వరకు ముగియనున్నదని, 5వ, 6వ, 7వ, 8వ తరగతులలో పాఠశాలల యందు, ఇంటర్మీడియేట్ లో కళాశాలల యందు చేరగోరు అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు www.tmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ నందు తమ దరఖాస్తు వివరాలు నమోదు చేసుకోవాలని, ఇందులో 75శాతం మైనారిటీస్ (ముస్లిమ్స్, క్రిస్టియన్స్, పార్సిస్, జైన్స్, సిక్కులు, బుద్దిస్ట్స్), 25 శాతం నాన్ - మైనారిటీస్ (ఎస్.సి, ఎస్.టి, బి.సి & ఓసి) ల కొరకు సీట్లు రిజర్వు చేయబడినట్లు, ప్రతి క్యాటగిరిలో అనాథలు, వికలాంగులు, వితంతువుల, సైనిక ఉద్యోగ/ విశ్రాంత ఉద్యోగుల పిల్లలకు 3 శాతం రిజర్వు చేయడం జరిగిందని తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ప్రిన్సిపల్స్, మైనారిటీ గురుకుల పాఠశాలలు వారిని సంప్రదించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి ధర్మ కర్తలు ఎన్నిక....

ప్రకాశం :-

కురిచేడు లో గల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ధర్మకర్తల ఎంపిక గురువారం నిర్వహించడం జరిగింది మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘీ యులు మరియు ఆ దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు యొక్క సర్వసభ సమావేశం జరిగింది. ఇందులో ఆ దేవాలయానికి ప్రథమ ధర్మకర్తగా మైలోజీ పరబ్రహ్మాచారిని, ద్వితీయ ధర్మకర్తగా పెసరపాటి చిన్న శంకరయ్య చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సామంతపూడి వీర బ్రహ్మాచారి, బంగారు వీర బ్రహ్మాచారి,జూపూడి గురుకాంతా చారి క్రిష్టిపాటి వెంకటరత్నాచారి పత్తిపాటి అల్లూరయ్య చారి నందిపల్లి శివయ్య చారి ఉప్పులూరి గోపి చెరువుగట్టు నాగరాజు కనుమల కాలువ కొండలు పవన్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు

# గుడ్ సమరిటన్ గా యాక్సిడెంట్ బాధితులకు సహాయం అందించుదాం - ప్రాణాలు కాపాడుదాం:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప- జనవరి,16(భారత శక్తి ):గుడ్ సమరిటన్ గా యాక్సిడెంట్ బాధితులకు సహాయం అందించుదాం - ప్రాణాలు కాపాడుదాం మని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ జాతీయ రవాణా భద్రత మాసోత్సవాలు,2025 పురస్కరించుకొని " దారి భద్రత ప్రచారం" - (శ్రద్ధ వహించండి)" కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ 36వ జాతీయ రవాణా భద్రత మాసోత్సవాలు,2025 లో భాగంగా తేదీ 16-1-2025 నుండి 15-2-2025 వరకు మాసం రోజులపాటు'' దారి భద్రత ప్రచారం'' - (శ్రద్ధ వహించండి)'' ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గుడ్ సమరిటన్ గా యాక్సిడెంట్ బాధితులకు సహాయం అందించుదాం - ప్రాణాలు కాపాడుదాం మని అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన గంట (గోల్డెన్ అవర్) లోపు బాధితులకు సరైన వైద్య చికిత్స అందించితే ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. గుడ్ సమ రిటన్ రహదారి ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు నిస్వార్ధంగా, స్వచ్ఛందంగా సహాయం అందించి, దగ్గరలోని హాస్పిటల్ కు చేర్చాలన్నారు.గుడ్ సమరిటన్ కు రూ.5 వేలు వరకు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం ఇవ్వబడును అని చెప్పారు.మోటారు వెహికల్ యాక్ట్,1988 లోని సెక్షన్ 134ఏ, సీఎంవి రూల్స్ 168 %డ% 169ల ద్వారా చట్టబద్ధమైన రక్షణ "గుడ్ సమరిటన్ " లకు కల్పించబడిందన్నారు. బాధితుడికి, సహాయపడుట, ఎటువంటి సివిల్/ చర్యలు ఉండవు, పోలీసు నుండి ఇబ్బందులు ఉండవు, హాస్పిటల్ వద్ద నిరీక్షించనవసరం లేదు, ఎటువంటి హాస్పిటల్ బిల్లులు మరియు మందుల ఖర్చులు అవసరం లేదు, అలాగే మీ వివరాలు తెలుపుట మీ ఇష్టం కంపల్సరీ కాదు అని అన్నారు.మద్యం సేవించి వాహనం నడపరాదని, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ నేరం మని అన్నారు. సీట్ బెల్ట్ ధరించాలని, భద్రంగా గమ్యం చేరాలని అన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదన్నారు. పరిమితికి మించి విద్యార్థులను వాహనంలో ఎక్కించుకున్న, 60 సంవత్సరాలు వయసు దాటిన వారు డ్రైవింగ్ చేసిన, పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించిన, మోటారు వాహన చట్టం సెక్షన్ 192(ఏ) ప్రకారం రూ.10వేలు జరిమానా మరియు జైలు శిక్ష విధించబడునని అన్నారు. సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడుపుట అత్యంత ప్రమాదకరమన్నారు. హెల్మెట్ ధారణ - ప్రాణానికి రక్ష అన్నారు. అధిక వేగం అత్యంత ప్రమాదకరమని చెప్పారు. హెచ్చరిక/ జాగ్రత్తలను సూచించే గుర్తులను గమనించాలన్నారు. ట్రాఫిక్ గుర్తులు తప్పక పాటించవలసిన/ త్రించే సూచనలను తెలుసుకోవాలన్నారు. మితిమీరిన వేగం ప్రమాదాలకు మూలం మని, భద్రతే మన జీవితానికి నేస్తం, అది లేకుంటే జీవితం అస్తవ్యస్తం అవుతుందన్నారు.తొలుత 36వ జాతీయ రవాణా భద్రత మాసోత్సవాలు,2025 పురస్కరించుకొని " దారి భద్రత ప్రచారం" - (శ్రద్ధ వహించండి)" కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,జడ్పి సీఈవో ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీఓ లు జాన్ ఇర్వీన్, సాయిశ్రీ, చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఇంచార్జి సీపీవో హజ్రతయ్య, డిటిసి, రవాణా శాఖ సిబ్బంది, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే భారీ జరిమానా తప్పదు

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు: ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం





సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 16:మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. సూర్యాపేట స్థానిక ఈనాడు ఆఫీస్ వద్ద రోడ్డు భద్రత మాసోత్సవల్లో భాగంగా వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ అనేక చర్యలు చేపడుతున్నా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని గుర్తుచేశారు. మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే భారీ జరిమానా తప్పదు అని హెచ్చరించారు. మద్యం సేవించిన కేసులు పునరావృతం అయితే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు

# ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు ఆర్థికంగా బలపడాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 16:మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా అందించే తోడ్పాటును వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 5 ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ప్రారంభించారు. పెనుబల్లి మండలంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి డిజిటల్ స్టూడియో అండ్ వీడియో, నైస్ ఫ్యాషన్ డిజైనర్ అండ్ టైలరింగ్, ఎన్ఎన్ బ్యూటీ పార్లర్, ఎంఎన్ ఫ్యాషన్స్ లేడీ వియర్, శ్రీ హనుమాన్ టైలర్స్ యూనిట్ లను కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ తోడ్పాటుతో ప్రారంభించిన వ్యాపార యూనిట్లను మహిళలు చాకచక్యంగా నడిపిస్తూ లాభాలు అర్జించాలని తెలిపారు. వ్యాపారాలకు అవసరమైన సామాగ్రిని నాలుగు చోట్ల పరిశీలించి, నాణ్యతతో తక్కువ ధర ఉన్న దగ్గర నుంచి కొనుగోలు చేయాలని, ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ అనుగుణంగా వ్యాపారం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. మహిళలు తాము తయారు చేసే ప్రొడెక్ట్ ప్యాకింగ్, వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో రాజేందర్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, పెనుబల్లి మండల తహసీల్దార్ ప్రతాప్ ఎంపిడివో అన్నపూర్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలి: జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) జనవరి 16:హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామం లో గురువారం జరుగుతున్న సేద్యం చేయని భూముల సర్వే ని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు.సాగు చేయని భూముల గుర్తింపు విషయం లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే పై అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు.సాగు చేయని భూములని గుర్తించి అట్టి పట్టాదారులను రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని సూచించారు. అనంతరం హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల మంజూరు పథకాలపై ఆర్ డి ఓ శ్రీనివాస్ లు తో కలిసి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26 నుండి చేపట్టబోయే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు లబ్ధిదారుల గుర్తింపు ని క్షేత్ర స్థాయి పర్యటనలో అర్బన్ లో మున్సిపల్ కమిషనర్, రూరల్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సూపరిటీడెంట్ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 16: హుజూర్ నగర్ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలు అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి 83 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా రాజ్యసభ సభ్యుడిగా, విపక్ష నేతగా, కేంద్ర సమాచార శాఖ మంత్రిగా, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా అన్ని పదవులకు సూదిని జైపాల్ రెడ్డి వన్నె తీసుకు వచ్చారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని అన్నారు. పల్లె నుంచి ఢిల్లీ దాకా ఎదిగిన జైపాల్ రెడ్డి అన్ని వర్గాలకు అన్ని రంగాలకు న్యాయం చేశారని ముస్లిం మైనార్టీలకు అనేక రకాల సహాయ సహకారాలు అందించారని ఆయన ఆశయాల ఆకాంక్షల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన చేసిన సేవలను కొనియాడారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జైపాల్ రెడ్డి పేరును ఖరారు చేసన్తూ తెలంగాణ మంత్రిమండలి తీర్మానించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు షేక్ బిక్కన్ సాహెబ్, మహమ్మద్ శంషుద్దీన్, సయ్యద్ అజ్మతుల్లా, షేక్ జానీ మియా, షేక్ ఖాదర్, ఎండి. జలీల్, ఎండి. రహీం, షేక్ హుస్సేన్, షేక్ పాష, షేక్ మీరా, షేక్ నాగుల్, ముస్తఫా, జానీ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ సెక్రటరీ రామకృష్ణరావును కలిసిన టీఎన్జీవోలు



కరీంనగర్, జనవరి, 17(భారత శక్తి):టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర జేఏసి ఛైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫైనాన్స్ స్పెషల్ చిప్ సెక్రటరీ రామకృష్ణారావు ను హైరబాబాదులో గురువారం నాయకులు కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో నాయకులు సెక్రటరీ తో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.. దీంతో పెన్షనర్లు, మధ్యతరగతి, చిరు ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.వారికి రావాల్సిన పీఆర్సీ, ఉద్యోగుల హెల్త్ కార్డుల విషయాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి చర్చిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజిబ్ హుస్సేన్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, సహా అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, హైదారాబాద్ సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు జ్ఞానేశ్వర్, మన్విత్ సింగ్, మహేష్ లు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డిపై నమోదైన 28 క్రిమినల్ కేసులకు రాష్ట్ర ప్రభుత్వానికి ఏం సంబంధం..?

### -నేర చరిత్ర కలిగిన కౌశిక్ లాంటి వ్యక్తులకు బిఆర్ఎస్ పార్టీ రెడ్ కార్పెట్

### -కౌశిక్ రెడ్డి మీద నమోదైన కేసులు ప్రజల కోసం పోరాడినవి కాదు.. నేర సామ్రాజ్యంలో భాగమే

### -బిఆర్ఎస్ దొంగల ముఠా అసత్య ప్రచారంపై..సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్



కరీంనగర్, జనవరి 16(భారత శక్తి):కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు కౌశిక్ రెడ్డి మీద ఒక్క కేసు లేదని, అసత్యాలు ప్రచారం చేస్తూ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, ఆయన మీద 28 కేసులు నమోదు అయ్యాయని, బిఆర్ఎస్ పార్టీ దొంగల ముఠా చేస్తున్న విషప్రచారాలను, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తిప్పి కొట్టారు. గురువారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ దొంగల ముఠా నాయకులైన హరీష్ రావు, కేటీ రామారావు కౌశిక్ రెడ్డిలు మీడియాలో తప్పు దోవ పట్టిస్తున్న అంశాలపై సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఆధారాలతో యుక్తంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 నుంచి కౌశిక్ రెడ్డి మీద కేసుల పరంపర కొనసాగుతుందని ఆరోపించారు. 2013లో చంపుతానని బెదిరించిన ఘటనలో ఐపిసి506 కేసు, 2017లో ఐపిసి 507 కేసు, 506, 507, 447, వరంగల్ సుబేధారిలో లో 447, 427, వీనవంకలో ఐపిసి 504, 188, 174, ప్రభుత్వ ఉద్యోగి విధులను ఆటంకపరచడం చంపుతానే బెదిరించడం ఐపిసి351, 223, ఇలా17 కేసులు కేసీఆర్ ప్రభుత్వంలోనే నమోదు అయ్యాయని విమర్శించారు. దొంగల ముఠా నాయకుడు హరీష్ రావు సిగ్గు లేకుండా సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. 2014 నుండి 2023 వరకు కౌశిక్ రెడ్డి మీద నమోదైన కేసులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏవిధంగా బాధ్యత వహిస్తుందని ప్రశ్నించారు. అసత్యాలను ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ దొంగల ముఠాను ప్రజలు అడుగడుగునా నిలదీయాలని కోరారు. మీడియాను, ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ గ్లోబల్ ప్రచారానికి దిగిందని ఆరోపించారు. నేటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో బిఆర్ఎస్ పార్టీ దొంగల ముఠా బాగోతం బట్ట బయలు అయిందన్నారు. 2013 నుంచి 2023 వరకు కౌశిక్ రెడ్డి మీద నమోదైన కేసులకు ఎవరు బాధ్యత వహిస్తారో, ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఏం సమాధానం చెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి సచిలుడని, నిజాయితీపరుడని అసలు పదేళ్లలో జరిగిన నేరాలకు, నమోదైన కేసులకు ఎలాంటి సంబంధం లేదని క్లీన్ చిట్ ఇస్తున్న దొంగల ముఠా నాయకుడు హరీష్ రావు నిస్సిగ్గుగా మాట్లాడటంపై దుయ్యబట్టారు. గత ఏడాది కాలంలో ప్రజా పాలన దెబ్బకు బిఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పడిపోయిందని 65 లక్షల సభ్యత్వం కాస్త 20 లక్షలకు దిగజారిందని, బిఆర్ఎస్ దొంగల ముఠా ఇప్పటికైనా కళ్ళు తెరచి గ్రహించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి 40 లక్షల మంది ఎవరి దారి వాళ్లు చూసుకున్నారని, ఇంకా బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని ఊహించడం హాస్యాస్పదమన్నారు. మొన్న కరీంనగర్ కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుపై కౌశిక్ రెడ్డి దాడికి యత్నించాడని, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ముందుగా, కౌశిక్ రెడ్డి చేయి పెట్టి నెట్టేసిన వీడియోను ప్లే చేసి చూపించారు. 40వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, మచ్చ లేనటువంటి, నిఖార్సయిన నేతను పట్టుకొని, మంత్రి శ్రీధర్ బాబు, నన్ను బెదిరించాడని లో కౌశిక్ రెడ్డి ఆరోపించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. దౌర్జన్యానికి దిగిన, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని, నీవు జూలుం చేయొద్దని, ఎమ్మెల్యే గా నీకు పద్ధతి కాదని వారిస్తే, మంత్రి శ్రీధర్ బాబు, తనను బెదిరించారని ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఇవన్నీ నేరపూరితమైనటువంటి చరిత్ర కలిగిన కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తన మీద నమోదైన కేసులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టించిందని ఆరోపించడం, మరోవైపు కౌశిక్ రెడ్డికి మద్దతుగా దొంగల ముఠా నాయకుడు హరీష్ రావు, కేటీఆర్ మద్దతు పలకడం సిగ్గుచేటన్నారు. ఫార్ములా వన్ ఈకార్ రేస్ కేసులో రాష్ట్ర ప్రభుత్వ నిధులను విదేశాలకు మళ్లించి అడ్డంగా బుక్ అయిన ఏవన్ నిందితుడు కేటీ రామారావు అని విమర్శించారు. తమకు సంబంధం లేకుండా రూ.55కోట్లను మళ్లించాడని, స్వయంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

ప్రజలను ఇబ్బంది పెట్టి, ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి, ప్రజల సొమ్మును ధ్వంసం చేసి, జులుంగా, దౌర్జన్యం గా ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకపరిచి, ఇలా వివిధ రకాలుగా ప్రజలను, ఉద్యోగులను హింసించి, చంపుతానని బెదిరించిన నేర సామ్రాజ్యానికి అధిపతిగా ఉంటూ, 28 కేసులతో అండర్ వరల్డ్ డాన్ మించిపోయిన కౌశిక్ రెడ్డి ఈరోజు నేను నీతి నిజాయితీపరుడనని ప్రజల కోసం, రైతుల కోసం పోరాటం చేసే నాయకుడిని చెప్పుకోవడం చూస్తుంటే ఈ రాష్ట్రంలో నేర చరిత్ర కలిగిన వారికి బీఆర్ఎస్ లో ఏ విధంగా రెడ్ కార్పొరేట్ వేస్తున్నారు సభ్య సమాజం ఆలోచన చేయాలన్నారు. దొంగల ముఠా నాయకులు ప్రజలను ఏ విధంగా వంచించడానికి ప్రయత్నిస్తున్నారో.. ప్రజా ప్రభుత్వాన్ని ఏ విధంగా బదనాం చేయడానికి వస్తున్నారో.. ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లడానికి ప్రయత్నిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, ఒళ్ళు నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. గత 12 సంవత్సరాలుగా లంగా పనులు దొంగ పనులు చేసి ఆ నెపాన్ని సీఎం రేవంత్ రెడ్డి మీద నెట్టేయడంపై మండిపడ్డారు. లక్షల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ దొంగల ముఠా కొల్లగొట్టిన మొక్కవోని ధైర్యంతో కడుపు కట్టుకొని ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమమే జెండాగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పై మరొక్కసారి అసత్య ఆరోపణలు అవాకులు, చెవాకులు పేల్చితే కాంగ్రెస్ కార్యకర్తలు అడుగడుగునా తన్ని తరుముతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండటి శ్రీనివాస్ రెడ్డి, వాడే వెంకట్ రెడ్డి, శ్రవణ్ నాయక్, కోరివి అరుణ్ కుమార్, తాజుద్దీన్, అర్ష మల్లేశం, భూమాగౌడ్, గంట శ్రీనివాస్, తమ్మిడి ఎజ్రా, మెరాజ్, ఆశ్రఫ్, మాసూమ్, నదీమ్, కీర్తి కుమార్, భారీ, జీడీ రమేష్, ఆంజనేయులు, అబ్దుల్ రహేమాన్, ఆమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల విరమణ వయసు పెంచే ఆలోచనను ఉపసంహరించుకోవాలి: పి డి స్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్ డిమాండ్



మంచిరాల, జనవరి 16,(భారత శక్తి ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2024 సం"లో మార్చి 31 కల్లా 7995 మంది రిటైర్మెంట్ అవుతున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల విరమణ వయసు పెంపు నిర్ణయం తీసుకోవడం సరికాదని పిడిస్ యూ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం.ఉద్యోగ విరమణ అవ్వడం వల్ల నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు వస్తాయని కొత్త రిక్రూట్మెంట్ జరుగుతుందని ఎంతోమంది ఆశలతో ఎదురుచూస్తున్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల విరమణ వయసు పెంచుతామని ఆలోచనలు చేస్తున్నప్పటికీ నిరుద్యోగులు యువకులు నిరాశ చెందుతున్నారు.ప్రభుత్వం రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు వారికి రావలసిన బెనిఫిట్స్ ఇచ్చే పరిస్థితి లేనందున ఈ నిర్ణయం తీసుకోవడం చాలా శోచనీయమైనది.ప్రభుత్వం తక్షణమే ఉద్యోగుల వయసు పెంపుదల విరమించుకొని నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యూ )విజ్ఞప్తి చేస్తున్నాం.గత %దీ=హా% ప్రభుత్వం 58 సం" ఉన్న వయసుని 61 పెంచడం వల్ల ఈరోజు ప్రభుత్వమే మారిన పరిస్థితి నెలకొంది.కాబట్టి గత ప్రభుత్వానికి పట్టిన పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కి పట్టకుండా ఉండాలంటే ఉద్యోగుల వయసు పెంపు ఆపువేయాలని.నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల విద్యార్థి, నిరుద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి: జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



కడప, జనవరి 16 (భారత శక్తి ): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18న మైదుకూరు లో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉంది. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా... గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో ముందస్తు ఏర్పాట్లపై జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,.. లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ ఎస్ఈ రమణ ను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పి సీఈవో ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఇంచార్జి సీపీవో హజ్రతయ్య, డిఆర్డీఏ, డ్వామా, ఐసీడీఎస్ పీడిలు ఆనంద్ నాయక్, ఆది శేషా రెడ్డి, శ్రీలక్ష్మి, డిఎం అండ్ హెచ్ ఓ డా. కె. నాగరాజు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, స్టెప్ సీఈవో సాయి గ్రెస్, డిపివో రాజ్యలక్ష్మి, ఆర్ అండ్ బి ఎస్ ఈ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, ఆర్టీసీ ఆర్ ఎం ప్రసాద్ రెడ్డి, తదితర అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు:మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

### -100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు

### -మద్దులపల్లి మార్కెట్ నిర్మాణంతో ఖమ్మం మార్కెట్ పై ఒత్తిడి తగ్గుదల



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 16:మార్కెట్ లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని, దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు. ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని, 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్ల ప్రమాద విస్తృతి తగ్గిందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని, మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో వెయ్యి కోట్లు గాని, రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్ లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని, రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధంగా, ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు. నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలంలోపు మార్కెట్ కు స్వరూపం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ట్రేడర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి: జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



కడప, జనవరి 16(భారత శక్తి ) : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు ..లతో కలసి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 26న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కడప మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆహ్వాన పత్రికలు, ప్రోటోకాల్ అంశాలపై జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖ, వ్యవసాయము, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డియంహెచ్ఓ, ఆప్కో, చేనేత, తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ ఎస్ఈ రమణ ను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. 108 వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్ వో డా.నాగరాజు ను ఆదేశించారు.



ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీసుల మార్చి ఫాస్ట్ లో ఎన్ సిసి కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జడ్పి సీఈవో ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఇంచార్జి సీపీవో హజ్రతయ్య, డిఆర్డీఏ, డ్వామా, ఐసీడీఎస్ పీడిలు ఆనంద్ నాయక్, ఆది శేషా రెడ్డి, శ్రీలక్ష్మి, డిఎం అండ్ హెచ్ ఓ డా. కె. నాగరాజు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, స్టెప్ సీఈవో సాయి గ్రెస్, డిపివో రాజ్యలక్ష్మి, ఆర్ అండ్ బి ఎస్ ఈ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, ఆర్టీసీ ఆర్ ఎం ప్రసాద్ రెడ్డి, తదితర అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మినీ జాతర పనులను వెంటనే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 16 (భారత శక్తి) : ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల





అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. గురువారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి క్యూలైన్, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలు, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మినీ మేడారం జాతరను పురస్కరించుకొని ప్రతిరోజు వేలాది మంది భక్తులు అమ్మవాళ్లను దర్శించుకుంటున్నారని, ఈ సందర్భంలో పారిశుద్ధ్యం లోపించకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరచాలని సూచించారు. భక్తులు క్యూ లైన్ లో గద్దెల ప్రాంతానికి వెళ్తున్న సమయంలో తోపులాట జరగకుండా చూసుకోవాలని, అక్కడ త్రాగునీటి ఏర్పాటు చేయాలని, గద్దెల ప్రాంతం తో పాటు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంపన్న వాగు ప్రాంతంలో పుణ్య స్థానాలు ఆచరించిన అనంతరం మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ శుభ్రమైన మంచి నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపి డి ఓ సుమన వాణి, పంచాయితీ కార్యదర్శి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మీసేవ వెబ్ సైట్ పట్ల జాగ్రత్త : ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.

ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 16 (భారత శక్తి) : తెలంగాణ ప్రభుత్వం కొత్త మీసేవ సెంటర్లను ఏర్పాటు చేయబోతుందని, అందుకు మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దు వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళు నకిలీ మీసేవ పోర్టల్ ను కూడా రూపొందించారని తెలిపారు. ఆ పోర్టల్ లో నమోదు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతున్నారని, వాటిపై కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని, నకిలీ వెబ్ సైట్ ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ నకిలీ వెబ్ సైట్ కి ఎలాంటి వ్యక్తిగత సమాచారమూ ఇవ్వవద్దని, డబ్బులు చెల్లింపు చేసి మోసపోవద్దని ఆయన పేర్కొన్నారు.





# టీమ్‌ఇండియాలో 'క్రమశిక్షణారాహిత్యం'.. అందుకే రూల్స్‌పై గంభీర్ పట్టుదల?

: ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని భారత్ 1-3 తేడాతో కోల్పోయింది. బ్యాటింగ్ విభాగం విఫలం కావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. దీంతో భారత జట్టులో సమూల మార్పులకు బీసీసీఐ శ్రీకారం చుట్టనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇప్పటివరకు కుటుంబసభ్యుల విషయంలో చూసీచూడనట్లుగా వ్యవహరించిన బోర్డు.. ఇకపై కఠినంగా వ్యవహరించనుంది. విదేశీ పర్యటనల్లో కుటుంబసభ్యులతో ఆటగాళ్లు వెచ్చించే సమయం.. ప్రయాణాల విషయంలో కఠినమైన నిబంధనలు అమలుచేయాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ మార్పులకు భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పట్టుబట్టినట్లు తెలుస్తోంది. గత వారం బీసీసీఐ సమీక్ష సమావేశం జరిగిన సంగతి తెలిసిందే.

"గత రివ్యూ మీటింగ్‌లో గౌతమ్ గంభీర్ భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్ గురించి మాట్లాడాడు. క్రమశిక్షణ లేకపోవడం వంటి అంశాలను బోర్డు దృష్టికి తీసుకొచ్చాడు. అందుకే, బీసీసీఐ కొవిడ్ ముందున్న నిబంధనలను మళ్లీ అమలుచేయాలని భావిస్తోంది. కుటుంబసభ్యులను రెండు వారాల కంటే ఎక్కువ ఉండటానికి వీల్లేకుండా రూల్‌ను ప్రవేశపెట్టాలని చూస్తోంది. గంభీర్ ఈ విషయంలో పట్టుబట్టాడు. ఆటగాళ్లూ దీనికి అంగీకరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మరో భారత సీనియర్ ప్లేయర్ మ్యాచ్ ఫీజుల విషయంలో ఓ సూచన చేశాడు. సిరీస్ ముగిసిన వెంటనే ఆ మొత్తాన్ని ఇవ్వకుండా.. ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా చేయాలని చెప్పాడు. ఎవరైతే దేశవాళీ, జాతీయ క్రికెట్‌కు ప్రాధాన్యం ఇవ్వకుండా ఉంటారో వారిని పక్కన పెట్టాలని సూచించాడు"అని క్రికెట్ వర్గాలు తెలిపాయి.

## ఆ విషయంలోనూ..

ఆస్ట్రేలియా పర్యటనలో ఒకే ఒక్కసారి మాత్రమే భారత ఆటగాళ్లంతా కలిసి డిన్నర్‌లో పాల్గొన్నారు. ప్రతి మ్యాచ్‌కు ముందు ప్లేయర్లు గ్రూప్‌లుగా మారి బయటకు వెళ్లిన వీడియోలూ వైరల్‌గా మారాయి. అయితే, ఇలాంటి సంప్రదాయం కోచ్ గంభీర్‌కు నచ్చలేదని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. కేవలం ప్లేయర్లకు సంబంధించిన నిబంధనల్లోనే కాకుండా.. గంభీర్ వ్యక్తిగత మేనేజర్ విషయంలోనూ బీసీసీఐ కఠినంగానే వ్యవహరించనుంది.

# ప్రతీకా రావల్.. సైకాలజీ అమ్మాయి.. బ్యాటుతో రెచ్చిపోతోంది



ప్రతీక రావల్ .. నెల రోజుల ముందు వరకు భారత అభిమానులకు పరిచయం లేని పేరిది. కానీ ఇప్పుడా పేరు భారత క్రికెట్లో మార్మోగిపోతోంది. తొలిసారి భారత జట్టులో అవకాశం దక్కించుకొని.. వరుసగా ఆడిన రెండు వన్డే సిరీస్‌ల్లోనూ పరుగుల వరద పారించిన ఈ దిల్లీ అమ్మాయి అందరి దృష్టినీ తనవైపు తిప్పుకొంది. సైకాలజీ డిగ్రీ చదివి క్రికెట్ వైపు అడుగులు వేసిన ప్రతీక.. బౌలర్ల వ్యూహాల్ని చదివేస్తూ వారికి కొరకరాని కొయ్యలా మారుతోంది.

ఆరు మ్యాచ్‌లు.. 444 పరుగులు.. 74 సగటు.. ఒక శతకం.. 3 అర్ధ శతకాలు.. వన్డేల్లో ప్రతీక రావల్ గణాంకాలివి. మహిళల క్రికెట్లో తొలి 6 ఇన్నింగ్స్‌ల్లో ఏ బ్యాటరూ ఇన్ని పరుగులు నమోదు చేయలేదు. పురుషుల క్రికెట్‌నూ కలిపి చూస్తే ఆమెది రెండో స్థానం. ఆమె గత నెల 22నే అంతర్జాతీయ క్రికెట్లోకి అరంగేట్రం చేసింది. వెస్టిండీస్‌పై తన తొలి మ్యాచ్‌లోనే 40 పరుగులు చేసింది. రెండో మ్యాచ్‌లో 76 పరుగులు సాధించింది. ఆపై ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌లో వరుసగా 89, 67, 154 పరుగులు చేసింది. మహిళల వన్డేల్లో ఇన్నేళ్లలో భారత్ తరఫున 150కి పైగా స్కోర్లు చేసింది ఇద్దరే. వాళ్లే.. దీప్తి శర్మ (188), హర్మన్‌ప్రీత్ (177 నాటౌట్). ప్రతీక తన ఆరో మ్యాచ్‌లోనే ఈ ఘనత సాధించింది. ఐర్లాండ్‌తో (%×చీఱ ష ఎం ×=జు ష%) చివరి వన్డేలో 154 పరుగులు సాధించింది. కెరీర్ ఆరంభంలోనే ఇంత సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడడం అంటే చిన్న విషయం కాదు. ఈ కుడిచేతి వాటం ఓపెనింగ్ బ్యాటర్.. ఉపయుక్తమైన ఆఫ్‌స్పిన్నర్ కూడా. ఇప్పటివరకు ఆడిన రెండు సిరీస్‌ల్లోను బౌలింగ్‌లో కూడా ఆకట్టుకుంది.

కొన్నేళ్ల నుంచి స్మృతి మంధానతో కలిసి వివిధ ఫార్మాట్లలో షెఫాలివర్మనే ఓపెనింగ్ చేస్తోంది. కానీ ఇటీవల ఆమె నిలకడ తప్పింది. దీంతో దిల్లీ, రైల్వేస్ తరఫున దేశవాళీల్లో రాణించిన ప్రతీక రావల్ వైపు సెలక్టర్ల చూపు పడింది. ఆమెకు ఓ అవకాశం ఇచ్చి చూద్దామని వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో ఆడిస్తే.. నిలకడగా రాణించింది. తర్వాత ఐర్లాండ్‌పై ఇంకా రెచ్చిపోయింది. ప్రతీక నిలకడ చూస్తే.. షెఫాలికి ఆమె తలుపులు మూసేస్తుందా అనిపిస్తోంది. కానీ సొంతగడ్డపై వెస్టిండీస్, ఐర్లాండ్‌లపై చూపిన నిలకడను.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా లాంటి అగ్ర జట్లపై.. ముఖ్యంగా వారి దేశాల్లో చూపించడం కీలకం. అదే చేయగలిగితే భారత మహిళల జట్టుకు ఓ ఆణిముత్యం దొరికినట్లే.

## అంపైర్ కూతురు.. సైకాలజీలో డిగ్రీ

దిల్లీకి చెందిన 24 ఏళ్ల ప్రతీకకు క్రికెట్ నేపథ్యం ఉంది. ఆమె తండ్రి ప్రదీప్ రావల్ యుక్త వయసులో క్రికెట్ ఆడారు. ఆయన అంపైర్ కూడా. బీసీసీఐ సర్టిఫైడ్ లెవెల్-2 అంపైర్ అయిన ప్రదీప్.. దేశవాళీల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతీక సైకాలజీలో బ్యాచిలర్ డిగ్రీ చదివింది. పాఠశాల స్థాయిలో ఆమె బాస్కెట్ బాల్ ప్లేయర్ కావడం విశేషం. జాతీయ స్కూల్‌గేమ్స్‌లో ప్రతీక బంగారు పతకం కూడా సాధించింది. కానీ తర్వాత ఆమె అడుగులు క్రికెట్ వైపు పడ్డాయి. దిల్లీ తరఫున అన్ని వయసు విభాగాల్లో రాణించింది. గత ఏడాది వరకు దిల్లీతోనే ఉన్న ఆమె.. తర్వాత రైల్వేస్‌కు మారింది. దేశవాళీల్లో నిలకడగా రాణించి వెస్టిండీస్ సిరీస్‌కు ఎంపికైంది. బ్యాటింగ్‌లో తన మెరుపులకు సైకాలజీ చదువు బాగానే ఉపకరిస్తోందని ప్రతీక చెబుతోంది. "నేను మనుషుల మెదళ్లను చదవాలనుకున్నా. అందుకే డిగ్రీలో సైకాలజీ తీసుకున్నా. మైదానం లోపల, బయట ఎవరెలా ఆలోచిస్తారో తెలుసుకోవాలని ప్రయత్నిస్తుంటా. క్రికెట్లో నాకిది బాగా ఉపయోగపడుతోంది" అని బీసీసీఐ 'ఎక్స్'లో పోస్ట్ చేసిన వీడియోలో ప్రతీక చెప్పింది.



# టీమ్‌ఇండియాలో మళ్లీ యో యో టెస్టు..

భారత జట్టులో ఒకప్పుడు యో యో టెస్టుతో ఆటగాళ్ల ఫిట్‌నెస్ స్థాయిని నిర్ధరించేవారు. విరాట్ కోహ్లి కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఈ పద్ధతిని క్రమంతప్పకుండా పాటించారు. అయితే, కఠినమైన పరీక్షతో ప్లేయర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనే వ్యాఖ్యలు రావడంతో బీసీసీఐ దానిని పక్కన పెట్టేసింది. క్రికెటర్ల ఫిట్‌నెస్ ఇప్పుడు అత్యంత కీలకంగా మారడంతో ఆ రూల్‌ను మళ్లీ ప్రవేశపెట్టాలని బీసీసీఐ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో ఘోర పరాభవంతో ఇప్పటికే పలు మార్పులకు శ్రీకారం చుట్టిన బీసీసీఐ.. ఆటగాళ్ల ఫిట్‌నెస్ విషయంలోనూ కఠినంగా వ్యవహరించనుంది. స్క్వాడ్‌ను ప్రకటించే సమయంలో ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను కొలిచేందుకు 'యో యో' టెస్టు నిర్వహించాలని వైద్యబృందం నుంచి సూచనలు వచ్చాయని వార్తలు వస్తున్నాయి.

"ఇప్పటివరకు క్రికెటర్లు ఎక్కువ మ్యాచ్‌లు ఆడుతూ ఉండటం వల్ల బోర్డు ఉదాసీనంగా వ్యవహరించింది. ఇప్పుడు గాయాలు కావడం కూడా ఇబ్బందికి గురి చేసే అంశంగా మారింది. ఫిట్‌నెస్ విషయాన్ని కొందరు తేలిగ్గా తీసుకుంటున్నారు. అందుకే, ఫిట్‌నెస్ స్థాయిని నిర్దేశించేందుకు అవసరమైన టెస్టును మళ్లీ తీసుకురావాలని భావిస్తోంది" అని బీసీసీఐ క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఫామ్ విషయంలో ఇప్పటికే దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన సంగతి తెలిసిందే. సరైన కారణాలతో అనుమతి తీసుకున్న క్రికెటర్లు మినహా.. మిగిలిన ఆటగాళ్లు డొమెస్టిక్ క్రికెట్ ఆడాల్సిందే.

## అదనంగా బ్యాటింగ్ కోచ్‌ను కూడా..

ఆస్ట్రేలియాతో సిరీస్‌లో భారత సీనియర్ ప్లేయర్లు రోహిత్, విరాట్ కోహ్లి దారుణంగా విఫలమయ్యారు. ఈక్రమంలో కోచ్ గంభీర్ బృందంలో అదనంగా మరో బ్యాటింగ్ కోచ్‌ను తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోందని సమాచారం. అయితే, ఈ ఇది ప్రపోజల్ స్థాయిలోనే ఉందని.. ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్రీలంకతో వన్డే సిరీస్, కివీస్, ఆసీస్ జట్లతో టెస్టు సిరీస్‌లను భారత్ కోల్పోయింది. బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా రాణించినా.. మిగతా బౌలర్ల నుంచి పెద్దగా సహకారం దక్కలేదు. మరోవైపు బ్యాటింగ్ విభాగం తీవ్రంగా నిరాశ పరుస్తోంది. దీంతో పలు మార్పులు చేయాలని బోర్డు భావిస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి.

# అమ్మాయిల పరుగుల పండగ

రాజ్‌కోట్ సంక్రాంతి వేళ ఇళ్ల ముందు అతివలు చుక్కల ముగ్గులు పెడుతుంటే.. అటు మైదానంలో భారత అమ్మాయిలు ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించారు. ఇటు పిండి వంటలతో సందడి నెలకొనగా.. అటు స్టేడియంలో బంతిని పిండి చేసేలా షాట్లు కొట్టారు. ఇటు పతంగులు ఎగిరితే.. అటు బంతులు గాల్లోకి ఎగిరాయి. మొత్తానికి సంక్రాంతి సమయాన జనం సంబరాల్లో ఉండగా.. మన మహిళల క్రికెట్ జట్టు ఐర్లాండ్‌తో మూడో వన్డేలో పరుగుల పండగ చేసుకుంది. వన్డేల్లో వేగవంతమైన సెంచరీ చేసిన భారత బ్యాటర్‌గా మంధాన.. తొలి అంతర్జాతీయ శతకంతో ప్రతీక చెలరేగడంతో భారత్ 435 పరుగుల రికార్డు స్కోరు అందుకుంది. ఆ తర్వాత ప్రత్యర్థిని కుప్పకూల్చి 304 పరుగుల తేడాతో అత్యంత భారీ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అమ్మాయిలు అదరహో! ఐర్లాండ్‌పై ఆధిపత్యాన్ని కొనసాగించిన భారత మహిళల క్రికెట్ జట్టు ఈ సారి మరింతగా రెచ్చిపోయింది. బుధవారం మూడో వన్డేలో ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగిన టీమ్‌ఇండియా 304 పరుగుల తేడాతో ఐర్లాండ్‌ను చిత్తుచేసి, సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది.

# మూడో రౌండ్లో అల్కరాస్

టైటిల్ ఫేవరెట్లలో ఒకడైన అల్కరాస్.. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో దూసుకెళ్తున్నాడు. తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ మూడో రౌండ్లోకి ప్రవేశించాడు. పదిసార్ల ఛాంపియన్ జకోవిచ్.. రెండో సీడ్ జ్వెరెవ్ కూడా ముందంజ వేశారు. మహిళల సింగిల్స్‌లో సీడ్ టాప్ సబలెంక, మూడో సీడ్ గాఫ్ రెండో రౌండ్‌ను అధిగమించారు.




మెల్‌బోర్న్: కార్లోస్ అల్కరాస్ అదరగొట్టాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో మూడో రౌండ్లోకి ప్రవేశించాడు. రెండో రౌండ్లో అతడు 6-0, 6-1, 6-4తో నిషియోకా (జపాన్)పై విజయం సాధించాడు. అల్కరాస్ జోరు ముందు తొలి రెండు సెట్లలో తేలిపోయిన నిషియోకా.. మూడో సెట్లో కాస్త పోటీ ఇవ్వగలిగాడు. మ్యాచ్‌లో అల్కరాస్ 14 ఏస్‌లు, 36 విన్నర్లు కొట్టాడు. ఇక ఏడో సీడ్ జకోవిచ్ (సెర్బియా) వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓ సెట్‌ను కోల్పోయినా.. మూడో రౌండ్లో అడుగుపెట్టాడు. రెండో రౌండ్లో అతడు 6-1, 6-7 (4), 6-3, 6-2తో జైమీ ఫారియా (పోర్చుగల్)పై విజయం సాధించాడు. పదునైన సర్వీసులు చేసి జకోవిచ్.. ఈ మ్యాచ్‌లో 14 ఏస్‌లు సంధించాడు. 33 విన్నర్లు కొట్టాడు. ప్రత్యర్థి 6 డబుల్ ఫాల్ట్‌లు, 52 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు.

కెరీర్‌లో జకోవిచ్‌కు ఇది 430వ మ్యాచ్. దీంతో అత్యధిక గ్రాండ్‌స్లామ్ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా అతడు రికార్డు సృష్టించాడు. ఫెదరర్ (429)ను జకోవిచ్ అధిగమించాడు. మరో మ్యాచ్‌లో రెండో సీడ్ జ్వెరెవ్ (జర్మనీ) 6-1, 6-4, 6-1తో మార్టినెజ్ (స్పెయిన్)ను చిత్తు చేశాడు. ఆరో సీడ్ రూడ్ (నార్వే)కు షాక్ తగిలింది. చెక్ ఆటగాడు మెన్సిక్ 6-2, 3-6, 6-1, 6-4తో రూడ్‌పై సంచలన విజయం సాధించాడు. మెన్సిక్ 22 ఏస్‌లు కొట్టాడు. రూడ్ డబుల్ ఫాల్ట్‌లు, 36 అనవసర తప్పిదాలతో దెబ్బతిన్నాడు. 12వ సీడ్ టామీ పాల్ (అమెరికా), 14వ సీడ్ హంబర్ట్ (ఫ్రాన్స్) ముందంజ వేశారు. పాల్ 6-7 (3-7), 6-0, 6-3, 6-1తో నిషికోరి (జపాన్)పై నెగ్గగా.. హంబర్ట్ 6-3, 6-4, 6-4తో హబీబ్ (లెబనాన్)ను ఓడించాడు.


ఇతర మ్యాచ్‌ల్లో డ్రేపర్ (బ్రిటన్) 6-7 (3-7), 6-3, 3-6, 7-5, 6-3తో కొఖినాకిస్ (ఆస్ట్రేలియా)పై, బోర్గ్స్ (పోర్చుగల్) 6-3, 6-2, 6-4తో థాంప్సన్ (ఆస్ట్రేలియా)పై, వుకిచ్ (ఆస్ట్రేలియా) 6-4, 3-6, 2-6, 6-3, 7-5తో కొర్డా (అమెరికా)పై, మచాక్ (చెక్) 3-6, 7-6 (7-1), 6-7 (5-7), 7-6 (7-4), 6-4తో ఒపెల్కా (అమెరికా)పై విజయం సాధించారు. నాలుగో సీడ్ ఫ్రిట్జ్ (అమెరికా), అయిదో సీడ్ మెద్వెదెవ్ (రష్యా), ఎనిమిదో సీడ్ డిమినార్ (ఆస్ట్రేలియా), 13వ సీడ్ రూన్ (డెన్మార్క్) రెండో రౌండ్‌కు చేరుకున్నారు.

**గాఫ్ ముందుకు:** మహిళల సింగిల్స్‌లో మూడో సీడ్ గాఫ్, ఏడో సీడ్ పెగులా మూడో రౌండ్లో అడుగుపెట్టారు. గాఫ్ 6-3, 7-5తో బురాగె (బ్రిటన్)పై నెగ్గగా.. పెగులా (అమెరికా) 6-4, 6-2తో వెర్టెన్స్ (బెల్జియం)ను ఓడించింది. ప్రపంచ నంబర్‌వన్ సబలెంక (బెలారస్) రెండో రౌండ్‌ను అధిగమించింది. ఆమె 6-3, 7-5తో బౌజాస్ మనీరో (స్పెయిన్)పై విజయం సాధించింది. మ్యాచ్‌లో సబలెంక రెండు ఏస్‌లు, 26 విన్నర్లు కొట్టింది. బౌజాస్ మనీరో 5 డబుల్ ఫాల్ట్‌లు, 24వ అనవసర తప్పిదాలతో ఓటమిపాలైంది.

మరో మ్యాచ్‌లో 11వ సీడ్ బదోసా (స్పెయిన్) 6-1, 6-1తో తాలియా గిబ్సన్ (ఆస్ట్రేలియా)పై నెగ్గింది. ఇతర మ్యాచ్‌ల్లో 12వ సీడ్ ఒసాకా (జపాన్) 1-6, 6-1, 6-3తో ముచోవా (చెక్)పై, ష్నైదర్ (రష్యా) 6-4, 7-5తో తమ్లనోవిచ్ (ఆస్ట్రేలియా)పై, పవ్లిచెంకోవా (రష్యా) 7-6 (7-2), 6-2తో పొటపోవా (రష్యా)పై, ఆండ్రీవా (రష్యా) 6-4, 3-6, 7-6 (10-8)తో ఉచిజిమా (జపాన్)పై, బెన్సిచ్ (స్విట్జర్లాండ్) 6-1, 7-6 (7-3)తో లామెన్స్ (నెదర్లాండ్స్)పై నెగ్గారు. అయిదో సీడ్ జెంగ్ (చైనా) 6-7 (3-7), 3-6తో సీగ్మండ్ (జర్మనీ) చేతిలో పరాజయంపాలైంది.

**యుకి, బోపన్న జోడీలు ఔట్:** వేరు వేరు జోడీలతో బరిలోకి దిగిన భారత ఆటగాళ్లు యుకి బాంబ్రి, రోహన్ బోపన్న డబుల్స్‌లో తొలి రౌండ్ దాటలేకపోయారు. ఆరంభ రౌండ్లో బోపన్న, బరీంటోస్ (కొలంబియా) జంట 5-7, 6-7 (5-7)తో మునార్-మార్టినెజ్ (స్పెయిన్) జోడీ చేతిలో ఓడిపోయింది. యుకి, ఒలివెట్టి (ఫ్రాన్స్) ద్వయం 2-6, 6-7 (3-7)తో ఆస్ట్రేలియాకు చెందిన స్మూల్‌కేట్, వాల్టన్‌ల చేతిలో కంగుతింది.

# రిలయన్స్, ఇన్ఫీ ఫలితాలపై ఫోకస్.. లాభాల్లో ముగిసిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. ముఖ్యంగా పవర్, మెటల్ షేర్లలో కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. చివరకు సెన్సెక్స్ 319 పాయింట్ల లాభంతో, నిఫ్టీ 23,300 ఎగువన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 77,319.50 (క్రితం ముగింపు 76,724.08) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ప్రధాన షేర్లలో కొనుగోళ్లతో రోజంతా లాభాల్లోనే కదలాడింది. దీంతో ఇంట్రాడేలో 77,319.50 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 318 పాయింట్ల లాభంతో 77,042.82 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 23,391.65 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 98.60 పాయింట్ల లాభంతో 23,311.80 వద్ద ముగిసింది. రిలయన్స్, ఇన్ఫోసిస్ సంస్థల త్రైమాసిక ఫలితాలు నేడు వెలువడనున్నాయి. వీటి కోసం మదుపరులు ఎదురుచూస్తున్నారు. ఫలితాల నేపథ్యంలో మార్కెట్ ముగిసే సమయానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 1.82 శాతం లాభపడగా, ఇన్ఫోసిస్ షేర్లు 1.52 శాతం నష్టపోయాయి.

సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు లాభపడ్డాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్‌యూఎల్, ఐటీసీ, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 81.86 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,735.40 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.56 వద్ద స్థిరపడింది.



# మహా కుంభమేళా 2025.. గూగుల్ గులాబీల వర్షం

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ఘనంగా జరుగుతోంది. ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది తరలివస్తున్నారు. ఈక్రమంలోనే ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ కుంభమేళాను సృజనాత్మకంగా సెలబ్రేట్ చేసింది. తన సెర్చ్ ఇంజిన్ ప్లాట్‌ఫామ్‌లో గులాబీ రేకులతో కూడిన వర్చువల్ యానిమేషన్‌ను జోడించింది. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

గూగుల్‌లో 'కుంభమేళా', 'మహా కుంభమేళా'.. అని సెర్చ్ చేయగానే గులాబీ రేకులతో రూపొందించిన యానిమేషన్ కనిపిస్తుంది. గులాబీల వర్షం పడుతున్నట్లు కనిపించే ఈ యానిమేషన్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ ఇంటరాక్టివ్ ఫీచర్ మహా కుంభమేళా వైభవాన్ని గుర్తుచేస్తోంది. ఈ యానిమేషన్‌ను షేర్ చేసే సదుపాయం కూడా గూగుల్ అందిస్తోంది. కావాలనుకుంటే ఫేస్‌బుక్, వాట్సప్, 'ఎక్స్', ఇ-మెయిల్ ద్వారా ఈ యానిమేషన్‌ను మీకు నచ్చినవారికి షేర్ చేయొచ్చు. మీరు కూడా ఓసారి ట్రై చేయండి.

పన్నెండేళ్లకు ఒకసారి జరిగే ఈ కుంభమేళా సోమవారం ప్రారంభమై ఫిబ్రవరి 26 వరకు జరగనుంది. ఈ కుంభమేళా ముగింపు నాటికి 40 కోట్లకు పైగా భక్తులు తరలివస్తారని అంచనా. ఇలా 45 రోజుల పాటు సాగే ఈ మేళా ద్వారా రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు రూ.2 లక్షల కోట్ల మేర ఆదాయం సమకూరనుందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# హిండెన్‌బర్గ్ మూసివేత.. సంచలన నిర్ణయం ప్రకటించిన ఫౌండర్

అదానీ గ్రూప్‌పై సంచలన ఆరోపణలతో ఆ మధ్య భారత స్టాక్ మార్కెట్లను వణికించిన అమెరికా షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ( సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ కంపెనీ కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ లేఖ విడుదల చేశారు.

"ఈ విషయం గురించి గతేడాది చివరి నుంచి నా కుటుంబం, స్నేహితులు, మా బృందంతో చర్చించాను. అనంతరం హిండెన్‌బర్గ్ రీసెర్చ్‌ను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నా. దీనిపై వేం ఎంచుకున్న ప్రణాళికలు , ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. దీని వెనక ఎలాంటి బెదిరింపులు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలు లేవు. విజయవంతమైన కెరీర్ ఏదో ఒకరోజు స్వార్థపూరిత చర్యలకు దారితీస్తుందని ఒకరు నాకు చెప్పారు. గతంలో నన్ను నేను నిరూపించుకోవాలని అనుకునేవాడిని. ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. హిండెన్‌బర్గ్ నా జీవితంలో ఒక అధ్యాయం మాత్రమే. కానీ, జీవితానికి సరిపడా చేసిన సాహసం. ఎన్నో సవాళ్లు, ఒత్తిళ్లు ఎదురైనప్పటికీ చాలా ఉత్సాహంగా పనిచేశాం. ఇదంతా నాకో ప్రేమకథలా అనిపిస్తోంది" అని అండర్సన్ ఆ లేఖలో రాసుకొచ్చారు. ఇక తన భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతానని అన్నారు. తన బృందం మంచి స్థాయికి చేరుకునేందుకు సాయపడతానని అన్నారు.

ఏమిటీ హిండెన్‌బర్గ్ రీసెర్చ్..?

న్యూయార్క్ కేంద్రంగా ఉన్న ఈ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ )ను నాథన్ అండర్సన్ 2017లో స్థాపించారు. ఆర్థిక రంగంలో మానవ నిర్మిత కృత్రిమ విపత్తులను గుర్తిస్తామని తన వెబ్‌సైట్‌లో ఈ కంపెనీ వెల్లడించింది. పెట్టుబడులు, రుణాలు, డెరివేటివ్‌లను ఇది విశ్లేషిస్తుంది. ఫైనాన్షియల్ ఫోరెన్సిక్ రీసెర్చ్ సేవలు అందిస్తుంది. కంపెనీల్లో అవకతవకలు, దుర్వినియోగం, రహస్య కార్యకలాపాలను గుర్తిస్తుంది. ఈ కంపెనీ షార్ట్‌సెల్లింగ్‌లో కూడా పెట్టుబడులు పెడుతుంది.

మార్కెట్‌లోని ప్రతి లావాదేవీలో 'ముందు కొనడం- తర్వాత అమ్మడం' లేదా 'ముందు అమ్మడం - తర్వాత కొనడం' జరుగుతాయి. షేర్లను కొని.. విలువ పెరిగాక విక్రయించి లాభాలు ఆర్జించవచ్చు. ఇక రెండో విధానంలో షేర్లను అధిక ధర వద్ద విక్రయించి.. తక్కువ ధర వద్ద కొని లావాదేవీని ముగించి లాభాలు ఆర్జించవచ్చు. సంక్షిప్తంగా ఈ రెండో విధానాన్ని షార్ట్ సెల్లింగ్ అంటారు.

ఎవరీ నాథన్ అండర్సన్..?

నాథన్ అండర్సన్ గురించి పెద్దగా వివరాలు బయటకు తెలియవు. అమెరికాలోని కనెక్టికట్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ వాణిజ్యంపై డిగ్రీ పట్టా అందుకొన్నారు. ఆ తర్వాత కొన్నాళ్లు ఇజ్రాయెల్‌లోని జెరూసలెంలో స్వచ్ఛందంగా అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేశారు. పరిస్థితులు చేజారిపోతున్న సమయంలో కూడా ధైర్యంగా ఎలా పనిచేయాలో అక్కడే నేర్చుకొన్నట్లు అండర్సన్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అక్కడి నుంచి తిరిగి అమెరికా వచ్చాక ఫ్యాక్ట్ సెట్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేశారు. తర్వాత వాషింగ్టన్‌లో ఓ బ్రోకర్ డీలర్ వద్ద పని చేసినట్లు 2021లో ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.

అదానీపై ఆరోపణలతో..

హిండెన్‌బర్గ్ ఏదైనా కంపెనీపై గురిపెడితే తొలుత ఆరు నెలలకు పైగా పబ్లిక్ రికార్డులు, అంతర్గత కార్పొరేట్ పత్రాలను పరిశీలించి, కంపెనీ ఉద్యోగులతో మాట్లాడి సమాచారం సేకరిస్తుంది. ఆ తర్వాత హిండెన్‌బర్గ్‌తో కలిసి పనిచేసే భాగస్వాములకు వాటిని చేరవేస్తుంది. తర్వాత ఆ బృందం మొత్తం సదరు కంపెనీ షేర్లలో షార్ట్ పొజిషన్లు తీసుకొంటాయి. ఆ కంపెనీ విలువ పతనమైన సమయంలో హిండెన్‌బర్గ్‌కు ఆదాయం లభిస్తుంది.

ఈ క్రమంలోనే రెండేళ్ల క్రితం భారత్‌కు చెందిన అదానీ గ్రూప్‌పై సంచలన ఆరోపణలు చేయడంతో ఆ కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. అదానీ గ్రూప్ తమ నమోదిత కంపెనీల షేర్ల ధరల్ని కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన హిండెన్‌బర్గ్ నివేదిక విడుదల చేసిన సంగతి తెలిసిందే. అలా విలువ పెరిగిన షేర్లను తనఖా పెట్టి రుణాలను పొందిందని ఆరోపించింది. అకౌంటింగ్ మోసాలకు సైతం పాల్పడినట్లు పేర్కొంది. వన్నుల విషయంలో స్నేహపూరితంగా ఉండే కరేబియన్, మారిషస్‌ల నుంచి యూఏఈ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రిస్తోందని తెలిపింది. వీటిద్వారానే అవినీతి, అక్రమ నగదు బదలాయింపులకు పాల్పడుతోందని ఆరోపించింది. ఈ ఆరోపణల్ని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది.




# ఆదాయపు పన్ను భారం తగ్గాల్సిందే

వినియోగాన్ని పెంపొందించడం ద్వారా వృద్ధికి బాటలు వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్లో వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపులు పెంచాలని కన్సల్టింగ్ సేవల సంస్థ ఇక్రా లిమిటెడ్ అభిప్రాయపడింది. రూ.11 లక్షల కోట్ల మూలధన వ్యయాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలనీ సూచించింది. గత ఏడాది బడ్జెట్లో రూ.11.11 లక్షల కోట్ల మూలధన వ్యయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నా, రూ.1.4 లక్షల కోట్లు తక్కువగా ఈ ఆర్థిక సంవత్సరాన్ని ముగించే పరిస్థితి కనిపిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికీ రూ.11 లక్షల కోట్ల మూలధన వ్యయాన్ని నిర్దేశించుకోవాలని ఇక్రా ముఖ్య ఆర్థికవేత్త అదితి నయ్యర్ అభిప్రాయపడ్డారు. అప్పులకు ఒక పరిమితి నిర్దేశించుకోవాలని పేర్కొన్నారు.

2024 ఏప్రిల్- నవంబరు మధ్య కేంద్ర ప్రభుత్వం రూ.5.13 లక్షల కోట్ల మూలధన వ్యయాన్ని సాధించింది. ఇది బడ్జెట్ అంచనా (రూ.11.11 లక్షల కోట్ల)లో 46 శాతానికి సమానం.

వాస్తవిక అంచనాల ప్రకారం మూలధన వ్యయాన్ని నిర్దేశించుకోవాలని, మరీ అధిక లక్ష్యాన్ని పెట్టుకుంటే ఆర్థిక లోటు పెరిగి - వడ్డీ రేట్లు అధికమవుతాయని ఆమె విశ్లేషించారు.

కొవిడ్ పరిణామాల అనంతరమే

కొవిడ్-19 పరిణామాల తరవాత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే లక్ష్యంతో ప్రభుత్వం అధిక మూలధన వ్యయాన్ని బడ్జెట్లో ప్రతిపాదిస్తూ వస్తోంది. 2020-21లో రూ.4.39 లక్షల కోట్లు, 2021-22లో రూ.5.54 లక్షల కోట్లు, 2022-23లో 7.5 లక్షల కోట్లు, 2023-24లో 10 లక్షల కోట్లు చొప్పున మూలధన వ్యయం ఉండటం గమనార్హం.

ఆర్థిక లోటు 4.8%

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లోటు 4.8 శాతంగా ఉండొచ్చని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఇది 4.5 శాతానికి పరిమితం అవుతుందని ఇక్రా అంచనా వేస్తోంది. జీడీపీ వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో అంచనాల కంటే తక్కువగా నమోదైనా, మూడో త్రైమాసికం నుంచి మెరుగుపడే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.5 శాతంగా ఉంటుందన్నది ఇక్రా అంచనా.

వినియోగం అధికమవ్వాలి

ప్రస్తుతం గ్రామీణ ప్రాంత వినియోగం స్థిరంగా కనిపిస్తున్నా, పట్టణ ప్రాంత ప్రజల వినియోగం హెచ్చుతగ్గులకు లోనవుతోంది. అధిక ఆహార ద్రవ్యోల్బణం దీనికి ప్రధాన కారణమని అదితి వివరించారు. ఆహార ద్రవ్యోల్బణం తగ్గితే, పట్టణాల్లో వినియోగం పెరిగి వృద్ధి రేటు అధికమయ్యే అవకాశం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం వచ్చే బడ్జెట్లో ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించాలని సూచించారు. 'అధిక ద్రవ్యోల్బణం వల్ల ప్రజల వినియోగం తగ్గిపోయింది.

# ఆధునిక రైళ్లు, స్టేషన్ అప్‌గ్రేడ్‌లపై ఫోకస్.. 20% పెరగనున్న రైల్వే బడ్జెట్

2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఫిబ్రవరి 1న బడ్జెట్ పవేశపెట్టనున్నారు. ఇప్పటికే బడ్జెట్‌లో ఏయే రంగాల్లో కేటాయింపులు పెరగనున్నాయి, వేటికి ప్రోత్సాహకాలు లభించే అవకాశం ఉందనే విషయంపై మార్కెట్లో చర్చలు మొదలయ్యాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా రైల్వే అభివృద్ధికి సహకరించేలా బడ్జెట్ రూపకల్పన ఉండనుందని అంచనాలు ఉన్నాయి. భద్రత, రైళ్ల సామర్థ్యం పెంపుపై దృష్టిసారించాల్సిన అవసరాన్ని పరిగణలోకి తీసుకొని.. ఈసారి బడ్జెట్‌లో భారతీయ రైల్వే కేటాయింపులో పెంపు ఉండొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



భారతీయ రైల్వేకు సంబంధించి రానున్న బడ్జెట్‌లో ప్రత్యేక ప్రకటనలు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. మూలధన వ్యయం కేటాయింపులో 15-20 శాతం పెరగొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందించిన రూ.2.65 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్లకు పెరగొచ్చని తెలుస్తోంది. రైల్వేస్టేషన్లను ఆధునీకరించడం, ఆధునిక రైళ్లను ప్రవేశపెట్టడం.. వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవచ్చని తెలుస్తోంది. "ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వేకు కేటాయించిన రూ.2.65 లక్షల కోట్లలో రూ.2 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశాం. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా మిగిలిన మొత్తం ఖర్చు చేస్తాం" అని రైల్వే అధికారి తెలిపినట్లు సమాచారం.

కొత్త ట్రాక్‌ల నిర్మాణం, ఇప్పటికే ఉన్నవాటిని అప్‌గ్రేడ్ చేయడం కోసం అధిక కేటాయింపులు జరుగుతాయని తెలుస్తోంది. లోకోమోటివ్‌లు, వ్యాగన్‌లు, కోచ్‌లతో పాటు ముంబయి-అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ కారిడార్, బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేక కేటాయింపులు ఉంటాయని భావిస్తున్నారు.



# అజిత్ హీరో మాత్రమే కాదు.. అంతకుమించి

**అసలు అజిత్ హీరోయేనా? అదేంటి గురూ అంత మాట అనేశావ్.. మరి హీరో అంటే ఎలా ఉండాలి? అది కూడా నువ్వే చెప్పు..!**

నల్లగా ఒత్తుగా ఉండే జుట్టు.. స్టైలిష్ లుక్కు.. సోషల్‌మీడియాలో ఫాలోయింగ్.. 'జై' కొట్టే అభిమానులు ఎంత తతంగం.. ఈయనేమో జుట్టుకు కనీసం రంగు కూడా వేయడా? డబ్బు కోసం ప్రకటనలు చేయడా? అద్భుతమైన నటుడా? అంటే అదీ కాదు... స్టైలిష్ సూపర్‌స్టారా అదీ కాదు.. పోనీ మాస్ హీరోనా? అయ్యో అదీ కాదే.. మరి అజిత్ ఎవరు?

అజిత్ అంటే అంతకుమించి.. అది నెరిసిన జుట్టు కాదు.. మెరిసిన జుట్టు.. యాక్టింగ్.. స్టైలింగ్.. మాసింగ్ వీటన్నింటికీ మించిన సెపరేట్ 'ట్రాకింగ్' అతనిది.. చెబుతా విను..

ది రేసర్..

ఎవరైనా వాహనాన్ని గంటకు 100 కి.మీ, 150 కి.మీ. వేగంతో నడుపుతారు.. కానీ, అజిత్ కారు ఎక్కితే, గంటలకు 300 కి.మీ. వేగాన్ని దాటించగలడు. ఆ వేగాన్ని అదుపుచేయనూ గలడు. ఇక బైక్ రైడింగ్ అంటే అదొక ప్యాషన్. మనమేదో రైతు బజారుకు బండి వేసుకొని వెళ్లి కూరగాయలు తెచ్చినంత అలవోకగా, పుణె టు చెన్నై, హైదరాబాద్ టు చెన్నై షటిల్ సర్వీస్ చేసేస్తాడు. 18వ ఏట మొదలైన ఈ వ్యాపకం దేశ, విదేశాల్లో జరిగే రేసుల్లో పాల్గొనేలా చేసింది. ఈక్రమంలో ఒకటా, రెండా, 15 సర్జరీలు.. 5 వెన్నెముక గాయాలు. అయినా ఆగడు.. ఆపడు.. అజిత్ ఆలోచన భూమ్మీదే ఆగిపోలేదు. ఆకాశంలోనూ పయనించింది. విమానం నడపాలన్న కలను నెరవేర్చుకునేందుకు శిక్షణ కూడా తీసుకున్నారు. ఇటీవల దుబాయ్‌లో జరిగిన 24 హెచ్ కార్ రేసింగ్ పోటీల్లో అజిత్ జట్టు మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.

ది ఫొటోగ్రాఫర్

అజిత్‌కు ఉన్న మరొక రూపం ఫొటోగ్రాఫర్. ఆయన ఇంట్లోకి వెళ్తే, పలు రకాల కెమెరాలు.. లెన్స్‌లు దర్శనమిస్తాయి. కెమెరా ముందు నటుడు అయితే, కెమెరా వెనక్కి వెళ్తే ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ అయిపోతారు. ఏమాత్రం చిన్నబుచ్చుకోకుండా షూటింగ్‌కు వచ్చే స్టిల్ ఫొటోగ్రాఫర్లను అడిగి కొత్త కొత్త టెక్నిక్స్ తెలుసుకుంటారు. ఫొటోగ్రఫీ మ్యాగజైన్‌లు చదువుతారు. ప్రతి దాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. లైటింగ్ ఎఫెక్ట్ గురించి కూడా బాగా తెలుసు. ఒకట్రెండు ఫొటోలు తీస్తే చాలు, అవే ఫైనల్ అయిపోతాయి. సినిమాలకు సంబంధించి ఫొటోలు తీసుకోవడమే కాదు, లైట్ బాయ్ దగ్గరి నుంచి హీరోయిన్ వరకూ సెట్‌లో ప్రతిఒక్కరినీ తన కెమెరాలో బంధిస్తారు. వాటిల్లో చక్కగా ఉన్న ఫొటోలను సెలక్ట్ చేసి, ఆ వ్యక్తులకు ఒక కాపీ పంపమని తన టీమ్‌కు చెబుతారు. చెన్నైలో ఎప్పటికైనా పెద్ద స్టూడియో పెట్టాలన్నది ఆయన కల అట.

ది చెఫ్..

నటీనటులకు షూటింగ్ లేకపోతే విశ్రాంతి తీసుకుంటారు. కానీ, అజిత్ సెట్‌కు వెళ్తారు. ఉత్తినే వెళ్లరు. వెళ్లేటప్పుడు చికెన్ లేదా మటన్ స్వయంగా తీసుకొని వెళ్తారు. మిగిలిన టీమ్ షూటింగ్‌లో బిజీగా ఉంటే, ఈయన మాత్రం ప్రొడక్షన్ వాళ్లతో కలిసి వంట చేస్తారు. ఘుమఘుమలాడే బిర్యానీ, అండా బుర్జీ చేయడంలో ఆయన చేయి తిరిగిన నలభీముడు. ఒకసారి అజిత్ 'వేలాయుధం' షూటింగ్‌కు దగ్గర్లో విజయ్ సినిమా షూటింగ్ కూడా జరుగుతోంది. ఈ సంగతి తెలిసిన అజిత్ ఆ షూటింగ్ స్పాట్‌కు వెళ్లి వంట చేసి పెట్టారు. విజయ్ కూడా ఆ స్పెషల్ లంచ్ చేశారు. ఇక 'బిల్లా 2' షూటింగ్‌లో ఆయన వెంట తెచ్చుకున్న పోర్టబుల్ గ్రిల్‌పై చికెన్, కూరగాయలను స్వయంగా కాల్చి సెట్‌లో ఉన్న వారందరికీ పెట్టారట. కొన్నిరోజుల క్రితం మధ్యప్రదేశ్ వెళ్లిన ఆయన ఫ్రెండ్స్ కోసం ప్రత్యేకంగా బిర్యానీ వండిపెట్టారు. దీనికి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్ అయింది.

ది ఫ్లయర్

విమానం నడపాలన్నది కూడా అజిత్ కల అని చెప్పుకొన్నాం కదా! అందుకు శిక్షణ తీసుకుని సర్టిఫైడ్ పైలట్ అయ్యారు. బహుశా దేశంలో ఉన్న నటుల్లో పైలట్ లైసెన్స్ ఉన్న ఏకైక నటుడు అజితే కావచ్చు. అంతేకాదు, ఏరో మోడలింగ్ చేస్తున్నారు. ఇందులోభాగంగానే, మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అజిత్‌ను 'హెలికాప్టర్ టెస్ట్ పైలెట్ అండ్ యూవీఏ సిస్టమ్ అడ్వైజర్'గా నియమించింది. ఈ పని కోసం అజిత్ విజిట్ చేసిన ప్రతీసారి రూ1,000 ఇస్తారట. చిన్నప్పటినుంచి ఏరో టాపిక్ అంటే ఇష్టం ఉన్న అజిత్ ఈ అసైన్‌మెంట్‌ను తనంతట తాను అడిగి టేకప్ చేశారు. డ్రోన్ టెస్టింగ్ అండ్ డిజైనింగ్‌లో తన సేవలు అందిస్తున్నారు. నిజ జీవితంలో శిక్షకుడిగా మారి ఎంఐటీ విద్యార్థులకు పైలట్ పాఠాలు నేర్పుతున్నారు.

ది హ్యూమన్ బీయింగ్

అజిత్ నటుడు.. రేసర్.. ఫొటోగ్రాఫర్.. చెఫ్.. ఫ్లయర్.. అన్నీ కావచ్చు.. వీటన్నింటికీ మించి మంచి ఫిలాసఫర్. డబ్బుల కోసం పిచ్చి ప్రకటనలు చేయడు.. తన ఇంట్లో పనిచేసే వాళ్లకు సొంతంగా ఇల్లు కట్టించి ఇచ్చాడు. పార్టీలకు పబ్బులకు తిరగడు.. గాసిప్పులకు దొరకడు.. పేరు చివర స్టార్‌లు, బిరుదులు వద్దంటాడు.. ఇతరులకు సంబంధించిన విషయాల్లో జోక్యం వద్దంటాడు.. నీ హీరోకు జై కొడుతూ ఉంటే, నువ్వెప్పుడు పైకొస్తావు అంటూ సగటు అభిమానిని ప్రశ్నిస్తాడు.. మెకానిక్‌గా జీవితం ప్రారంభించి.. గార్మెంట్ ఎక్స్‌పోర్ట్‌లో చిరు ఉద్యోగం చేసి.. నటుడిగా అంచెలంచెలుగా ఎదిగాడు కాబట్టే, అజిత్‌కు జీవితం విలువ తెలుసు.. అందుకే ప్రతిక్షణం ఆనందించండి. ఆస్వాదించండి.. అంటాడు.

# ప్రభాస్ 'కల్కి2' రిలీజ్.. అశ్వనీదత్ ఏం చెప్పారంటే

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉన్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. తాజాగా ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ ఓ ఇంటర్వ్యూలో 'కల్కి 2' గురించి మాట్లాడారు. అలాగే తన అల్లుడు, డైరెక్టర్ నాగ్‌అశ్విన్‌పై ఆసక్తికర కామెంట్స్ చేశారు.

''కల్కి 2' వచ్చే ఏడాది విడుదలవుతుంది. రెండో పార్ట్ మొత్తం కమల్‌హాసనే ఉంటారు. ప్రభాస్ , కమల్ హాసన్‌ల మధ్య సన్నివేశాలు ఉంటాయి. అమితాబ్ బచ్చన్ పాత్రకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. ఈ మూడు పాత్రలే ఎక్కువగా కనిపిస్తాయి. వీళ్లే ఆ సినిమాకు మెయిన్. వీళ్లతో పాటు దీపికా పదుకొణె పాత్రకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. కొత్త వాళ్లు ఉంటారని నేను అనుకోవడం లేదు. ఒకవేళ కథకు అవసరమైతే రెండో పార్ట్‌లో కొత్త వాళ్లు ఉండే అవకాశం ఉంది'' అని అన్నారు.

ఇక నాగ్‌అశ్విన్ గురించి అశ్వనీదత్ మాట్లాడుతూ.. మంచి దర్శకుడని



కొనియాడారు. "మహానటి' సినిమా తీసే సమయంలో ఎక్కడా భయం లేకుండా షూటింగ్ పూర్తి చేశాడు. తర్వాత 'కల్కి' రూపొందించాడు. రెండూ సూపర్ హిట్‌గా నిలిచాయి. నాగ్ అశ్విన్‌కు జీవితంలో ఓటమనేది ఉండదని నేను నమ్ముతాను. అతడి ఆలోచనా విధానం, సినిమాలను తెరకెక్కించే తీరు చాలా గొప్పగా ఉంటాయి" అని చెప్పారు.

వైజయంతి మూవీస్ పతాకంపై అశ్వనీదత్ 'కల్కి 2898 ఏడీ' చిత్రాన్ని నిర్మించారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆడియన్స్‌ను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన ఈ చిత్రంలో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టుకున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు. బౌంటీ ఫైటర్ భైరవగా సందడి చేసిన ప్రభాస్ చివర్లో కర్ణుడిగా కనిపించి పార్ట్ 2పై మరిన్ని అంచనాలు పెంచేశారు.

# 'గేమ్ ఛేంజర్' నిడివి 5 గంటలు.. కానీ: డైరెక్టర్ శంకర్ వైరల్ కామెంట్స్

ఈ సంక్రాంతికి భారీ అంచనాల మధ్య విడుదలైన చిత్రం 'గేమ్ ఛేంజర్' రామ్ చరణ్ ( హీరోగా దర్శకుడు శంకర్ తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా ఈ సినిమాపై దర్శకుడు చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి.



"గేమ్ ఛేంజర్' అవుట్‌పుట్‌తో నేను సంతృప్తిగా లేను. నేను అనుకున్న దాని ప్రకారం ఈ సినిమా నిడివి 5 గంటల వరకు ఉండాలి. సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో కథ అనుకున్న విధంగా రాలేదు" అని శంకర్ అన్నారు. రామ్ చరణ్, ఎస్‌జే సూర్యల నటనపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాపై వచ్చిన ఆన్‌లైన్ రివ్యూలు చూడలేదన్నారు. ఈ చిత్రానికి మంచి రివ్యూలు వచ్చినట్లు తాను విన్నానన్నారు. ప్రస్తుతం శంకర్ చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. మరోవైపు కొందరు నెటిజన్లు మాత్రం ఆన్‌లైన్ రివ్యూలు చూడకపోతే నేటి జనరేషన్ ఆలోచనలు ఎలా తెలుస్తాయని అభిప్రాయపడుతున్నారు.

ఆరేళ్ల తర్వాత రామ్ చరణ్ ఈ సోలో చిత్రంతో ప్రేక్షకులను పలకరించారు. ఇందులో ఆయన చేసిన అప్పన్న పాత్రకు ప్రశంసలు వెల్లువెత్తాయి. తాజాగా ఈ సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు చరణ్ కృతజ్ఞతలు తెలిపారు. తన హృదయంలో 'గేమ్ ఛేంజర్'కు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. 'మీరు గర్వపడేలా.. అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇవ్వడం కొనసాగిస్తా' అని అభిమానులకు హామీ ఇచ్చారు. దాదాపు రూ.400 కోట్లతో తెరకెక్కించిన ఈ చిత్రం తొలిరోజు రూ.186 కోట్లు రాబట్టిన చేసిన విషయం తెలిసిందే.

మరోవైపు విడుదలైన నాటి నుంచి ఈ సినిమా వార్తల్లో నిలుస్తూనే ఉంది. తాము అడిగినంత డబ్బు ఇవ్వకపోతే 'గేమ్ ఛేంజర్' సినిమాని లీక్ చేస్తామంటూ బెదిరించిన వారిపై చిత్ర బృందం ఇటీవల సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసింది. అలాగే, సోషల్ మీడియా వేదికగా సినిమాపై నెగెటివిటీ సృష్టిస్తున్న కొన్ని ఖాతాలపైనా కంప్లైంట్ ఇచ్చింది.

# కంగనా రనౌత్ 'ఎమర్జెన్సీ'.. అక్కడ బ్యాన్

స్వీయ దర్శకత్వంలో కంగనా రనౌత్ ( నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ' ( మాజీ ప్రధాని ఇందిరా గాంధీ.. అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భం ఆధారంగా రూపొందిందీ చిత్రం. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ సినిమా ఈ నెల 17న బాక్సాఫీసు ముందుకు రానుంది. మరోవైపు, ఈ చిత్రాన్ని బ్యాన్ చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం యోచించినట్టు జాతీయ మీడియాలో వార్తలొచ్చాయి. కొంతకాలంగా భారత్– బంగ్లాదేశ్ మధ్య సత్సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సినిమా విడుదలను నిషేధిస్తున్నట్టు సమాచారం. కంటెంట్ పరంగా కంటే ప్రస్తుత పరిణామాల ప్రభావం కారణంగానే బ్యాన్ చేస్తున్నట్టు నేషనల్ మీడియా పేర్కొంది. ఇందిరా గాంధీగా కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయీగా శ్రేయాస్ తల్పడే నటించారు.




ప్రచార చిత్రాలు విడుదలైనప్పటి నుంచే ఈ సినిమాపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. తమ గురించి తప్పుగా చిత్రీకరించారంటూ ఓ వర్గం సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. దాంతో, సెన్సార్ బోర్డు ఈ సినిమాకి సంబంధించి పలు సన్నివేశాల్లో కొన్నాళ్ల క్రితం అభ్యంతరం వ్యక్తం చేసింది. సెన్సార్ బోర్డులోనూ చాలా సమస్యలున్నాయని, తమ చిత్రానికి సర్టిఫికెట్ ఇవ్వడంలేదంటూ కంగన అప్పుడు అసహనం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రం మరికొన్ని రోజుల్లో రానుంది.

# ఇలాంటి పోరాటాలు నీకు మాత్రమే సాధ్యం.. సమంతపై కీర్తి సురేశ్ ప్రశంసలు..

ఇండస్ట్రీలో ఉన్న నటీమణుల్లో సమంత, కీర్తిసురేశ్ మంచి దోస్తులన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సమంతపై తన ఇష్టాన్ని కీర్తి పలు సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా మరోసారి సామ్‌పై ప్రశంసలు కురిపించారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంతకు కీర్తి సర్‌ప్రైజ్ వాయిస్ మెసేజ్ పంపారు.

"సమంత.. నీతో ఉన్న అనుబంధాన్ని ఎలా వర్ణించాలి, ఎక్కడ నుంచి ప్రారంభించాలో తెలియడం లేదు. మనం కలిసింది కొన్నిసార్లే అయినా.. ఎన్నో ఏళ్ల క్రితం నుంచి కలిసివున్నట్టు అనిపిస్తోంది. ఏ విషయంలోనైనా సూటిగా వ్యవహరిస్తావు. మహిళల కోసం ముందుంటావు. నాకు ఎన్నో విషయాల్లో స్ఫూర్తినిస్తుంటావు. నిన్ను స్నేహితురాలు అనడం కంటే సోదరి అని పిలవడం నాకిష్టం. జీవితంలో ఎదురైన ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్నావు. ఇలాంటి పోరాటాలు చేయడం నీకు మాత్రమే సాధ్యం. జీవితం నీకు ఎన్ని సవాళ్లు విసిరినా రెట్టింపు బలంతో వాటిని ఎదుర్కొన్నావు. ఈ విషయంలో నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంటుంది" అని వాయిస్ మెసేజ్ పంపారు. దీనిపై స్పందించిన సమంత ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.



'బేబీ జాన్'తో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన కీర్తి సురేశ్.. తనకు ఆ అవకాశం రావడానికి కూడా సమంతనే కారణమని ఇటీవల చెప్పారు. 'తెరి' సినిమాకు రీమేక్‌గా ఈ చిత్రం రూపొందింది. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సమంత నటించారు. దీన్ని రీమేక్ చేయాలని మేకర్స్ భావించినప్పుడు కీర్తిని తీసుకోవాలని సమంత కోరారట. అలా తనకు 'బేబీ జాన్' అవకాశం వచ్చిందని కీర్తి తెలిపారు. తమిళంలో సామ్ పోషించిన పాత్రను హిందీలో చేయడం ఆనందంగా ఉందని.. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి అని కీర్తి సురేశ్ చెప్పారు. కాలీస్ దర్శకత్వం వహించిన 'బేబీ జాన్' డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.

# పుచ్చకాయ తిన్న తర్వాత పొరపాటున కూడా వీటిని వెంటనే తినొద్దు

పుచ్చకాయ ఓ సమ్మర్ ఫ్రూట్. వేసవిలో పుచ్చకాయ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎండాకాలంలో డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశాలు ఎక్కువ కాబట్టి. నీటి శాతం ఎక్కువ ఉండే పుచ్చకాయ తినడం వల్ల హైడ్రేటెడ్ గా ఉండొచ్చు. అలాగే ఇందులోని పోషకాలు వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను నివారిస్తాయి. పుచ్చకాయ ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిసిందే. ఇందులోని పోషకాలు, విటమిన్లు ఆరోగ్యాన్ని కాపాడతాయి. అయితే పుచ్చకాయ తిన్న తర్వాత కొన్ని ఆహార పదార్థాలను ఎట్టిపరిస్థితుల్లో తినొద్దని పోషకాహార నిపుణులు సూచిన్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.



పాలు: పుచ్చకాయ తిన్న తర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ పాలు తాగొద్దు. వాటర్‌మిలన్ తిన్నాక పాలు తాగితో ఆరోగ్య సమస్యలు వస్తాయి. పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అనంతరం పాలు తాగడం వల్ల ప్రతి చర్య జరుగుతుంది. దీని వల్ల జీర్ణక్రియ సమస్యలు తలెత్తుతాయి. అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత పాలు తాగొద్దని వైద్యులు సూచిస్తారు. ప్రోటీన్ ఆహారాలు: ప్రోటీన్ ఫుడ్స్ ఆరోగ్యానికి వేలు చేస్తాయి. అయితే పుచ్చకాయ తిన్న తర్వాత ఎప్పుడు కూడా ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినొద్దు. పుచ్చకాయలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అదనంగా ప్రోటీన్ ఫుడ్ తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. అధిక ప్రోటీన్లు జీర్ణ సమస్యలకు దారి తీస్తాయి. స్టమక్ అప్సెట్ అవుతుంది. గుడ్డు: పుచ్చకాయ తిన్న తర్వాత కోడి గుడ్లు తినొద్దని సూచిస్తారు వైద్యులు. ఇలా తినడం వల్ల జీర్ణక్రియ ప్రభావితం అవుతుంది. గుడ్లలో ప్రోటీన్లు మాత్రమే కాకుండా ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ప్రతిచర్య వల్ల జీర్ణక్రియ సమస్యలు వస్తాయి. ఇది మలబద్ధకానికి దారి తీస్తుంది. పుచ్చకాయ తిన్న 30 నిమిషాల వరకు గుడ్లు తినొద్దు. ఇలాంటి పనుల వల్లే నిద్ర పట్టదు, అవేంటో తెలుసుకుని, చేయడం ఆపండి


# ఈ ఫైబర్, ప్రొటీన్ రిచ్ పప్పు తింటే.. త్వరగా బరువు తగ్గుతారు..!

అధిక బరువు కారణంగా చాలా మంది ఇబ్బంది పడుతూ ఉంటారు. బరువు తగ్గాలనుకునేవారు వారి డైట్‌లో ఎర్ర పప్పు చేర్చుకుంటే మంచిదని ఫ్యాట్ టూ స్లిమ్ డైరెక్టర్, పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ అన్నారు.

అధిక బరువు ఎలా పెరుగుతారో తెలుసా

: కొంతమంది బరువు తగ్గడానికి రకరకాలుగా ప్రయత్నిస్తూ ఉంటారు. జిమ్‌లో చెమ చిందిస్తారు, డైటింగ్ ప్లాన్, యోగా, రన్నింగ్, స్విమ్మింగ్ లాంటివి ప్రయత్నిస్తూ బరువు తగ్గాలనుకుంటారు. వెయిట్ లాస్ అవ్వడానికి వ్యాయామం తప్పనిసరి అనడంలో సందేహం లేదు, దానితో పాటు ఆరోగ్యకరమైన ఆహారం కూడా ముఖ్యం. వైయిట్ లాస్ అవ్వాలనుకునే వారికి ఎర్ర పప్పు (మసూర్ దాల్) బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు చెబుతున్నారు. ఎర్ర పప్పులో ప్రొటీన్‌తో పాటు అవసరమైన విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయని ఫ్యాట్ టూ స్లిమ్ డైరెక్టర్, పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ అన్నారు. ఇవి బరువు తగ్గాలనుకునేవారికి మేలు చేస్తాయని అన్నారు. ఈ పప్పులో ఎక్కువ మొత్తంలో ఫైబర్, కొవ్వు, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయని అన్నారు.

బరువు తగ్గడానికి ఎర్ర పప్పు బెస్ట్ ఆప్షన్ అని శిఖా అగర్వాల్ సూచిస్తున్నారు. దీనిలో కొవ్వు, కార్బోహైడ్రేట్ల కంటెంట్ తక్కువగా ఉంటుంది. దీనిలోని అధిక ఫైబర్ కంటెంట్ కడుపును నిండుగా ఉంచుతుంది, జీర్ణక్రియను మెరుగుపరస్తుంది. ఫైబర్ రక్తంలోని చక్కెర స్థాయిలు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. ఇది బరువు తగ్గాలనుకునేవారికి మంచిది.



ప్రొటీన్ మెండుగా ఉంటుంది..

బరువు తగ్గాలనుకునే వారికి ప్రొటీన్ చాలా ముఖ్యం. మీరు శాఖాహారులైతే, మసూర్ దాల్ మీకు మంచి ఎంపిక. ఒక కప్పు పప్పులో 10 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఈ పప్పు మన ఆహారంలో తీసుకోవడం వల్ల ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఫలితంగా ఆహార కోరికలను అదుపు చేసుకొని బరువు తగ్గుతాం.

ఫైబర్ రిచ్..

ఎర్ర పప్పు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఊబకాయం తగ్గుతుంది. దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపును నిండుగా ఉంచి, అతిగా తినకుండా నిరోధిస్తుంది. దీంతో మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

ఈ లాభాలు ఉంటాయి..

ఈ పప్పులో శరీరానికి అవసరమైన పోషకాలతో పాటు.. యాంటీఆక్సిడెంట్, యాంటీకార్సినోజెనిక్, హైపోలిపిడెమిక్, యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉంటాయి. ఇది తరచుగా తీసుకుంటే డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది, క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చు, గుండె ఆరోగ్యంగా ఉంటుంది.


ఎలా తీసుకోవాలి..?

ఎర్ర పప్పుతో కూర, కబాబ్స్, దాల్ బిర్యానీ, పప్పు-బియ్యం క్యాస్రోల్ వంటి టేస్టీ టేస్టీ వెరైటీలు చేసుకుని హ్యాపీగా బరువు తగ్గొచ్చు. ఈ పప్పు వండే ముందు కనీసం 4-5 గంటలు నానబెట్టాలని శిఖా అగర్వాల్ అన్నారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# శరీరంలోని మురికిని బయటకు పంపి, పొట్టను తగ్గించే బొప్పాయి

ప్రస్తుత కాలంలో చాలా మంది సెడెంటరీ లైఫ్ స్టైల్ వల్ల బెల్లీ ఫ్యాట్ , ఒబేసిటీతో బాధపడుతున్నారు. ఈ అధిక బరువును తగ్గించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. అందులోనూ డైటింగ్ అనేది శరీర బరువును తగ్గించుకోవడానికి ప్రజల్లో అనుసరిస్తున్న చర్య. బరువు తగ్గడానికి ఇంటర్నెట్‌లో చాలా డైట్‌లు అందుబాటులో ఉన్నాయి. అన్నీ ఆశించిన ఫలితాలు ఇస్తాయని చెప్పలేం. అలాగే, ప్రతి ఒక్కరి శరీర రకం ఒక్కో విధంగా ఉంటుంది కాబట్టి, మనకు సరైన ఆహారం కోసం సరైన పోషకాహార నిపుణుడిని సంప్రదించాలి. బొప్పాయి డైట్ అనేది బరువు తగ్గడంలో సహాయపడే ఆహారం.



పుచ్చకాయ తిన్న తర్వాత పొరపాటున కూడా వీటిని వెంటనే తినొద్దు బొప్పాయి బొప్పాయి ఏడాది పొడవునా లభించే పండు. రోజూ బొప్పాయి తినడం చాలా మంచిదని మీరు చాలా కథనాల్లో చదివారు. ఎందుకంటే బొప్పాయిలో యాంటీఆక్సిడెంట్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి మరియు కేలరీలు తక్కువగా ఉంటాయి. మరియు ఈ పండులోని ఎంజైమ్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. అందుకే బరువు తగ్గడంలో బొప్పాయి ఎంతగానో సహకరిస్తుంది. ఇలాంటి పనుల వల్లే నిద్ర పట్టదు, అవేంటో తెలుసుకుని, చేయడం ఆపండి బొప్పాయిలో పోషకాలు బొప్పాయి, నారింజ పండు, 90% నీటి కంటెంట్ కలిగి ఉంటుంది. అదే సమయంలో, ఇందులో విటమిన్ సి మరియు బీటా కెరోటిన్ కూడా ఉంటాయి. బొప్పాయిలో ఫోలిక్ యాసిడ్ మరియు విటమిన్ ఇ, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్ఫరస్, ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్, కరిగే ఫైబర్, ఆల్కలాయిడ్ మొదలైనవి కూడా ఉన్నాయి. చాలా పోషకాలను కలిగి ఉన్న బొప్పాయి, వివిధ జీర్ణ సమస్యలను నయం చేస్తుంది, రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది, శరీరంపై దాడి చేసే అనేక వ్యాధులను నివారిస్తుంది, ఊబకాయం మరియు నీటి నిలుపుదలతో పోరాడటానికి సహాయపడుతుంది. బొప్పాయి డైట్ అంటే ఏమిటి? బొప్పాయి యొక్క బరువు తగ్గించే ప్రయోజనాలు దాని క్లెన్సింగ్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాల వల్ల జీర్ణ సమస్యలను నివారిస్తాయి. బొప్పాయి డైట్‌ని కొన్ని రోజులు పాటిస్తే, అది శరీరంలోని టాక్సిన్‌లను బయటకు పంపి, జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.


ఈ పండ్లు, కూరగాయలు మరియు మసాలాలు తినండి మరియు మీ దగ్గరికి ఏ వ్యాధి రాకుండా చూస్తారు! కానీ బొప్పాయి డైట్ ఎక్కువ కాలం అనుసరించాల్సిన పని కాదు. ఈ ఆహారాన్ని 5 రోజుల కంటే ఎక్కువ పాటించకూడదు. ఈ డైట్ 5 రోజులు పాటిస్తే త్వరగా 2 కేజీల బరువు తగ్గడంతోపాటు కాలేయం, కిడ్నీ వంటి ముఖ్యమైన అవయవాల్లోని టాక్సిన్స్ తొలగిపోయి పొత్తికడుపులో కొవ్వు తగ్గుతుంది. మొదటి రెండు రోజులు బొప్పాయి ఆహారంలో మొదటి రెండు రోజులు కష్టతరమైనవి మరియు ముఖ్యమైనవి. ఎందుకంటే మొదటి రెండు రోజులు శరీరాన్ని శుభ్రపరచుకోవడంపై దృష్టి పెడుతుంది. ఈ రోజుల్లో మీకు కావలసినంత బొప్పాయి తినడం మరియు చాలా నీరు లేదా స్మూతీస్ త్రాగడం మాత్రమే అనుమతించబడుతుంది.

# హైపోథైరాయిడ్ పేషెంట్స్ బరువు తగ్గాలంటే.. ఈ సూప్ తాగండి..!

థైరాయిడ్ మన శరీరంలో అనేక విధులకు సహాయపడే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. థైరాక్సిన్ తక్కువగా విడుదల అయితే హైపోథైరాయిడ్‌కు దారి తీస్తుంది. దీని కారణంగా బరువు పెరగడం, అలసట, నెలసరి క్రమం తప్పడం వంటి లక్షణాలు ఎదురవుతుయి. వీటిని నయం చేయండి, బరువును కంట్రోల్‌లో ఉంచే ఎఫెక్టివ్ సూప్‌ను ప్రముఖ డైటీషియన్ మన్‌ప్రీత్ మనతో పంచుకున్నారు.

: థైరాయిడ్ అనేది గొంతులో ఉండే ఒక గ్రంథి. ఇది శరీరంలో అనేక విధులకు అవసరమైన కొన్ని హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి టి3, టి4 అనే రెండు హార్మోన్లను విడుదల చేస్తుంది. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ.. ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మన్ ఎఫెక్ట్ ఉంటుంది. థైరాయిడ్ సమస్య.. హైపోథైరాయిడ్, హైపర్ థైరాయిడ్‌గా ఉంటుంది. థైరాక్సిన్ తక్కువగా విడుదల అయితే.. హైపో థైరాయిడ్‌గా, థైరాక్సిన్ అధికంగా ఉంటే హైపర్ థైరాయిడ్ అని పిలుస్తాం. ఈ మార్పుల కారణంగా.. జీవక్రియ పనితీరు నెమ్మదిగా ఉంటుంది.. దీని కారణంగా బరువు పెరుగుతారు. శరీర ఉష్ణోగ్రత, కేలరీలను బర్న్ చేసే రేటును ప్రభావితం అవుతుంది. దీంతో హైపోథైరాయిడిజం పేషెంట్స్ త్వరగా అలసిపోతూ ఉంటారు, సులభంగా బరువు పెరుగుతారు. వీటితో పాటు.. మలబద్ధకం, పొడి చర్మం, విపరీతమైన ఒళ్లు నొప్పులు, నెలసరి క్రమం తప్పడం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. హైపోథారాయిడిజంను కంట్రోల్‌లో ఉంచడానికి, ఈ లక్షణాలు తగ్గించే మ్యాజికల్ సూప్ రెసిపీని ప్రముఖ డైటీషియన్ మన్‌ప్రీత్ మనతో పంచుకున్నారు. ఈ సూప్‌లో ఉండే.. 5 సూక్ష్మపోషకాలు.. థైరాయిడ్ లక్షణాలను తగ్గిస్తాయని అన్నారు.

ప్రకారం, విటమిన్లు, మినరల్స్ మన





శరీరానికి తక్కువ మొత్తంలో అవసరమైన సూక్ష్మపోషకాలు. ఈ పోషకాలు థైరాయిడ్ హార్మోన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఈ సూప్‌లో విటమిన్ ఎ, అయోడిన్, ఐరన్, జింక్, సెలీనియం వెంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని డైటీషియన్ మన్‌ప్రీత్ అన్నారు. ఇవి హైపోథైరాయిడిజమ్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి.


విటమిన్ ఎ, అయోడిన్, ఐరన్ లోపం కారణంగా.. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తి తగ్గుతుంది. హైపోథైరాయిడిజంలో ఈ సూక్ష్మపోషకాల అధికంగా తీసుకోవడం వల్ల.. థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తి మెరుగుపడుతుందని అనేక పరిశోధనలు స్పష్టం చేశాయి.

జింక్, సెలీనియం..

గుమ్మడి గింజలలో జింక్, పొద్దుతిరుగుడు విత్తనాలలో సెలీనియం మెండుగా ఉంటాయి. ఈ రెండు మినరల్స్.. థైరాయిడ్ గ్రంధిని యాక్టివ్ చేస్తాయి. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిని మెరుగుపరచి.. బరువు తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటాయి.

# దొండకాయ తింటే.. ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?

దొండకాయ పేరు వినగానే చాలా మంది ముఖం చిట్లించుకుంటారు. దీన్ని తినడానికి అంతగా ఇష్టపడరు. అయితే.. దొండకాయ వేపుడు, పచ్చడిని కొంతమంది చాలా ఇష్టంగా తింటూ ఉంటారు.



దొండకాయ ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే.. అసలు వదలిపెట్టరని నిపుణులు అంటున్నారు. దొండకాయలో ఫైబర్, విటమిన్--బి1, బి2, బి3, బి6, బి9, విటమిన్--సి , క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మన ఆహారంలో దొండకాయ తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఈ స్టోరీలో చూద్దాం.

బ్లడ్ షుగర్ తగ్గిస్తుంది..

దొండకాయను ఆయుర్వేదంలో మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. దీనిలో యాంటీ-అడిపోజెనిక్ ఏజెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. దొండకాయ, దొండ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయని నిపుణులు చెబుతున్నారు. షుగర్ పేషెంట్స్ వారంలో ఒక రోజు దొండ కాయ తిన్నా, దొండ ఆకుల రసం తాగినా రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.?

జీవక్రియ మెరుగుపరుస్తుంది..

దొండకాయలో థయామిన్ ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్‌లను గ్లూకోజ్‌గా మార్చే పోషకం. ఇది శరీరంలో శక్తి స్థాయిలను ఎక్కువగా ఉంచుతుంది, జీవక్రియను నియంత్రిస్తుంది. దొండకాయలోని థయామిన్ రక్త ప్లాస్మాలోకి ప్రవేశిస్తుంది, ఇది మరింత శక్తిని ఉత్పత్తి చేస్తుంది. థయామిన్ ఎర్ర రక్త కణాల తయారీకి కూడా సహాయపడుతుంది. దొండకాయ కొన్ని జన్యుపరమైన వ్యాధులను కూడా నయం చేస్తుంది. దొండకాయలు తినడం వల్ల రక్తహీనత తగ్గుతుంది.

# డయాబెటిక్ పేషెంట్స్ రాత్రి పూట మిగిలిన చపాతీ.. బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..!

చాలా మంది రాత్రిపూట మిగిలిన చపాతీ, రోటీలను బయట పారేస్తూ ఉంటారు, లేకపోతే జుంతువులకు వేస్తూ ఉంటారు. రాత్రంతా నిల్వ ఉన్న చపాతీ, రీటీలను ఉదయం పూట తింటే ఆరోగ్యం పాడవుతుందని అనుకుంటూ ఉంటారు. కానీ రాత్రి పూట మిగిలిన రోటీ, చపాతీలను ఉదయం పూట తింటే ఆరోగ్యనికి ఎంతో మేలు జరుగుతుందని మీకు తెలుసా. రాత్రి మిగిలిన చపాతీలు ఉదయం పూట తింటే.. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

షుగర్ పేషెంట్స్ రాత్రి పూట మిగిలిన చపాతీలు ఉదయం పూట తింటే మంచిదని ఆయుర్వేద డాక్టర్ కపిల్ త్యాగి అన్నారు. ఇవి మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికీ మేలు చేస్తాయన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy